ఆంధ్రసచిత్రవార

పత్రిక

10-5-63



25 నయాపైసలు


హార్లిక్స్ చేసే మంచికి ఒక ఉదాహరణ:
"ఎన్.సి.సి.లో మేము అర్భకులను తీసుకోము!"
నా గురించే అనుకొంటున్నారా?
నాకు చేరాలనే కోరికగా ఉంది...
...కాని నన్ను
హార్లిక్స్ అదనపు శక్తిని కలిగించును!


తప్పక చూడండి
వాల్టా ప్రొడక్షన్సు
పరువు ప్రతిష్ఠ
కథ స్క్రీన్‌ప్లే • డైరెక్షన్
మానాపురం అప్పారావు
నిర్మాత
జూపూడి వెంకటేశ్వరరావు
STUDIO
Roopkala
ఆంధ్ర సీడెడ్ నైజాం
వాణీ రిలీజ్

వదంతులను వినకండి
వదంతులను ప్రచారం చేయకండి

ఉత్తరాలు

ముఖచిత్రం

ఈ వారపు పత్రిక, పచ్చని వర్ణముగల కాగితముపైన హైందవ స్త్రీ ఆచారము, భారత స్త్రీకి చిహ్నమువగు బొట్టును నుదుట దిద్దుకొని, చంద్రబింబమువంటి మోముతోను, చేప కన్నులవంటి నేత్రములతోను, దొండపండువంటి అధరములతోను, నల్లని కేశములలో పుష్పములను ధరించుట వలన కలిగిన శోభతోను, సినీనటి సావిత్రి పత్రిక ముఖచిత్రముపై ప్రత్యక్షమగుట పాఠకులను పత్రిక పూర్వముకన్న బాగా ఆకర్షించి వది నీలి మేఘములలో (నీలాకాశములో) దేవతలు వంచరించునప్పుడు ఆ దృశ్య మెట్లుండునో! అదే విధముగ పచ్చని వర్ణము కాగితములో పచ్చటి వస్త్రములు ధరించిన సావిత్రి సహితము అట్లే ఉండెను

సూర్యదేవర గిరిజా ప్రసాద్ (తుమ్మపూడి)

* * *

26—4—63 వార పత్రిక ముఖ చిత్రం నా అభిమాన, అందాల అభినేత్రి సావిత్రి చిత్రం ఏమి బాగా లేదు చెవుల జూకాలు క్రింద గులాబి రంగు మఖ్దలుగా చూడటానికి అసహ్యముగా కనుపిస్తూ ఉన్నవి

డి కోటేశ్వరరావు (హైదరాబాద్)

* * *

ఆంధ్ర సచిత్ర వార పత్రిక ముఖచిత్రం అభినేత్రి సావిత్రి ఎంతో ఆకర్షణీయమైన రంగుతో వేశారు ఆమె చీరె, జాకెట్టు, బ్యాక్‌గ్రౌండ్ రంగు ఒకటే ఉండటము వలన అందముగా ఉన్నది ఆ మీనములవంటి కనుల యొక్క రెప్పలను, దిద్దకుండా వేయటమువలననే బాగుంది మెడలోని హారము మధ్య వజ్రము నిజంగా తళతళ మెరసినట్లు చిత్రించటము బాగుంది ఆమె సౌందర్యము చూడగా చూడగా తనివి తీరటములేదు ఈ భూలోకమునందు ఇటువంటి అందాల ఖని కలదా అని సందేహము రాగలదు ఎవరికైనా. ఇటువంటి అట్టమీద బొమ్మ మీ పత్రిక ఎప్పుడు వేయలేదు ఇకముందు కూడ ఇటువంటి లేత రంగులే వేసి, ఎక్కువగా దిద్దకుండా సహజ సౌందర్యముతో ముద్రించవలెనని నా ఆశ మీరు కూడ తప్పక నా అభిరుచి అభినందించి నా కోరిక నెరవేర్చవలెను

'రేఖ' (కోయంబత్తూరు)

* * *

26—4—63 తేదీ ముఖచిత్రం నా అభిమాన తార "సావిత్రి గణేశ్" (శతచిత్ర సుందరి) ముచ్చట గొలిపేట్లుంది

ఉసిరకల వెంకటరావు (శ్రీకాకుళం)

* * *

వర్ధమాన తార కుమారి కృష్ణకుమారిని గురించి సంక్షిప్తంగా ప్రకటించినందులకు మిమ్ము ...ను ఆమె యొక్క కొన్ని విషయములు సేకరిం... శ్రీ వీరాజీగార్ని అభి... ఉండలేము. అయినా ఇంత వ్రాసినా, ఇంక ఎదొ కొంత వెలితి ఉన్నట్లుగానే కన్పిస్తూ ఉంది

కె ని రావు (వరసన్నపేట)

కథలు

"బ్రతుకలేని వాడు" కథ చదివాను రచయితగారు బాగుగానే వ్రాసినారు అయితే చిన్న పొరపాటు ఒకటున్నదని వెంకట రామారావు (శ్రీకాకుళం) గారు వ్రాసిన దానిని 26—4—63 పత్రికలో చదివాను సాధారణముగా గొప్ప అంతస్థులందు పుట్టి పెరిగి, చివరికి తక్కువ అంతస్థులకు వచ్చుచున్నారు అటువంటప్పుడు తక్కువ అంతస్థువాడు పైకి పోయి, తిరిగి యథాస్థానములోనికి తిరిగి వచ్చుటకు ఎందుకు అంగీకరించడు అతడు ఒక పంచాయతీ మెంబరు మాత్రమే గాని, అంత పెద్ద అంతస్థునకు ఏమియు పోలేదు కాబట్టి రచయితగారు అలా వ్యక్తపరచడములో ఏమియు పొరపాటు చేయలేదు

రామచంద్రన్ (కలకత్తా)

* * *

26—4—63 తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురితమైన "ప్రవాహంలో తృణకణాలు" కథ చదివాను రచయితగారు చాలా రసవత్తరముగా వ్రాశారు విజయగారు శారద పాత్రని చాల ఆసక్తితో వ్రాసి, పాఠకులకి ఆ పాత్రపైని ఒక విధమైన అభిమానము కలిగి హృదయానికి హత్తుకొనేటట్టు చేశారు ఆ కథ చదువుతున్నంతసేపు ఇది నిజంగా జరిగిందా అన్నంత బాగా ఉన్నది రచయిత విజయగార్కి నా హృదయ పూర్వకాభినందనలు

పప్పు సుదర్శనరావు (విశాఖపట్టణము)

* * *

26—4—63 తేది వార పత్రికలో ప్రచురింపబడిన 'ప్రవాహంలో తృణకణాలు' అనే కథ మా అందరిని బాగా ఆకర్షించింది జీవితాన్ని జీవితంగా చూడక, దాన్ని అనేక సమస్యలుగా, సంపుటిగా చూసి, పరిష్కరించబూనితే, ఈ మానవ జన్మ అనే మహత్తర భగవత్ వర ప్రసాదము ఎలా వ్యర్థమై పోతుందో, వయస్సువల్ల, విద్యవల్ల, మనో పరిపక్వతను పొందలేక, అజ్ఞానంతో, తమకే అర్థంకాని, అహంభావంతో, మొండితనంతో ప్రవర్తించేవారు తమకూ, తమవారికి ఎటువంటి అనర్థాలకు కారకులవుతారో, దానికి పరిణామం ఎటువంటి బలిని కోరుతుందో ఈ కథలో చాలా చక్కగా చెప్పబడింది

వివాహ మనేది ఇద్దరు ప్రేమైక జీవుల ఆత్మ సమర్పణ ఈ జన్మ అనుబంధానికి అంక్షలు, షరతులు పెట్టి, ఈ పవిత్ర బంధం ద్వారా ఏదో వేరే లక్ష్యాలను సాధించబోదామని, అది మానసిక రుగ్మతలకి, వ్యాధులకి, ఔషధమని భ్రమసితే వాటిల్లే దుర్దశ, సౌఖ్య దుర్భిక్షం ఈ కథలో అతి శక్తివంతంగా చిత్రింపబడ్డాయి

మల్లాది సూరిబాబు (బందరు)

సీరియల్ కథ

తామరకొలను సీరియల్ 26—4—63 సంచికలో రమేశ్ తన వదినగార్ని "ఎక్కడున్నా ఏడవండి" అని అంటాడు ఇది చాలా అసందర్భము, అను... వదిన అనగా తల్లితో సమానురాలైనది కాబట్టి, ఎవరది వదినగార్ని అలా అనుట ఉచితంకాదు

బాల సుబ్రహ్మణ్యము (విజయనగరం) ★

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం 10—5—63

శోభకృన్నామ సం॥ వైశాఖమాసం॥ బహుళ॥ విదియ

సంపుటము 55 సంచిక 36

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా రూ 13 00 ఇతర దేశాలం ఓడమీద Sea Mail రు. 20 00 (విమానం ద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ 114 00 అమెరికా రూ 176 50. ఆస్ట్రేలియా 135 00)

*

విడిప్రతి : 25 న పై.

సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7 తంబుచెట్టి వీధి, మద్రాసు-1



అభినేత్రి కృష్ణకుమారి (ఫోటో: ప్రభాకర్)

మనలోమాట

ఈ వారంతో 'దొంగబంగారం వ్యాపారిని' వ్యాసాలు అయిపోయాయి. వచ్చేవారంనుంచి 'నా అనుభవంలోకెల్లా పెద్ద పరిశోధన' శీర్షికను తిరిగి ప్రారంభిస్తాము.

*　　*　　*

శ్రీమతి సావిత్రి గణేశన్ చదువుతున్న 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' 1-3-1963 సంచిక. దానిని బట్టి 'తెరమీద—తెర వెనుక' శీర్షిక తయారుచేసే ప్రయత్నాలు ఎంత ముందుగా జరుగుతాయో పాఠకులు ఊహించవచ్చు!

పోయిన సంవత్సరం 1962 లో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' నిర్వహించిన బాలట్‌లో శ్రీమతి సావిత్రి గణేశన్ ఉత్తమ నటిగా ఎన్నిక అయిన సంగతి పాఠకులకు జ్ఞాపకం ఉండే ఉంటుంది... 1963 ఉగాదికి బాలట్ నిర్వహించలేక పోయాము కాని త్వరలో ఈ సంవత్సరానికి కూడా ఒక బాలట్ నడపగలమని ఆశిస్తున్నాము.

*　　*　　*

ఈ వారం 'తెరమీద-తెర వెనుక' శీర్షికలో వేసిన ప్రత్యేక చిత్రాలు తీసినవారు శ్రీ ఎస్. ఎస్. రాధాకృష్ణన్. కుమారి జమున వ్యాసాల బొమ్మలు కూడా వీరే తీశారు.

*　　*　　*

వనితాలోకం వ్యాసాలలో ఉద్బోధ మరీ ఎక్కువగా ఉంటున్నదని పాఠకులు అప్పుడప్పుడూ వ్రాస్తూ ఉంటారు. ఈ రకం ఉత్తరాలు కొన్ని ప్రచురించటంకూడా జరిగింది! రచయిత్రులు ఈ విషయం గమనించ ప్రార్థన! ★


లోకంపోకడ




దొంగ బంగారం వ్యాపారం, బ్లాక్ మార్కెట్ చేయటం లాంటి వాటివల్ల ఏర్పడే బాదర బందీ తప్పుకోవాలనుంటే నే చెప్పినట్టుచెయ్యి!"

"సామ్యవాది నని ప్రకటించేసెయ్ లేదా సామ్యవాద పత్రిక నొదాన్ని చూసి తృణమో పణమో పెట్టుబడి పెట్టు!"

విషయానుక్రమణిక


శ్రీ సంజీవయ్య
పొగాకి తు రాయి!
ఈ పద్ధతి నాకు నచ్చలేదు! మనందర్నీ కూడా పొమ్మంటే?
వయసు 69 కాబట్టి రిటైరు కావచ్చునని క్రుశ్చేవ్
అదోక ఎండ మావి
భారత్ అంటే చైనాకు ప్రేమ
ప్రణాళికలు
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయోత్పత్తి
ఆయన సహాయంకోసం ఎదురు చూసి లాభం లేదు! మనపాట్లు మనం పడదాం!
ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ
అధికార వర్గాల
ఆలసవ నిర్బంధం



1963 ఏప్రెల్ 1964 మార్చి మధ్యకాలంలో జెకొస్లవేకియాకు 8 లక్షల టన్నుల ఇనుపఖనిజం ఎగుమతిచేసేందుకు వీలుగా భారతప్రభుత్వ వాణిజ్యసంస్థ—జెక్ విదేశవాణిజ్యసంస్థ 'మెటలిమెక్స్' ఒప్పందం చేసుకున్నాయి. భారత్ తరఫున సంస్థ మెంబర్ షిప్ శ్రీ పూణావా, మెటలిమెక్స్ తరఫున శ్రీ యల్. హుసేన్ సంతకాలు చేశారు.

ప్రభుత్వ పథకాలపై దెబ్బతీసే లైసెన్సు విధానం: సహకారంలేని, సహకార, వ్యవసాయ శాఖలు

శ్రీ కృష్ణ

వాణిజ్య, పారిశ్రామిక శాఖమంత్రిమీద అంతర్జాతీయ వ్యాపార మంత్రి చేసిన ఆరోపణ విషయమై ప్రధానమంత్రి పార్లమెంటులో ఒక ప్రకటన చేశారు. ఈ వారం, అంతర్జాతీయ వ్యాపార మంత్రి, ఇంతకుముందు వాణిజ్య పారిశ్రామిక శాఖలో పని చేసేవారు. తాను ఆ శాఖ వదిలిన తర్వాత ఇచ్చిన లైసెన్సులు నిష్పరిష్ప విధానానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఈయన అన్నారు.

ఈ విధంగా ఒక 'జూనియర్' మంత్రి, తన పై మంత్రిమీద చేసే నేరారోపణలవల్ల పొరపొచ్చాలు బయట పడతాయని ప్రధానమంత్రి సూచించారు. అదే విధంగా తన విదేశ విధానాన్ని తన సహోద్యోగి ఎవరయినా విమర్శిస్తే ఊరుకుంటారా అనేది మనకు తెలియదు. నాగపూరు కాంగ్రెసు తీర్మానాన్ని ఎదిరించేవారందరూ కాంగ్రెసు పార్టీని వదిలి వెళ్ళవచ్చునని ఈయన చెప్పిన సంగతి గుర్తుకు రావచ్చు.

1960, 1961 సం. లలో ప్రభుత్వంవారు ఇచ్చిన లైసెన్సుల వివరాలు ప్రకటించారు. క్రింది జాబితాలో ఒక్కొక్క వ్యాపార సంస్థ, ఆ సంస్థకి ఇచ్చిన లైసెన్సుల సంఖ్య ఇవ్వబడ్డాయి:

బిర్లా	57
టాటా	30
శ్రీరాం	15
సూరజ్‌మల్ నాగర్‌మల్	14
కస్తూర్‌భాయ్ లాల్‌భాయ్	13
వాల్‌చంద్	12
జె. కె.	10
బంగూర్	8

56 వ పేజీ చూడండి



వ్యవసాయమంత్రి శ్రీ రాంసుభాగ్ సింగ్ హైదరాబాద్‌లో జూన్ 22—న వ్యవసాయ టెక్నిషియన్ల మహాసభను ప్రారంభించేశారు. శ్రీ వై.కె.డ్‌గె — శ్రీ పి. తిమ్మారెడ్డి (ఆంధ్ర వ్యవసాయమంత్రి) శ్రీ శేషాద్రి (యు ఎన్. ఎఫ్. ఎ. ఓ అధిపతి) లను ఫోటోలో చూడవచ్చు.

తెలియని లోపం గల సినిమారంగం!

ఈ మధ్య, రవీంద్ర భారతిలో జరిగిన, 'గురుపూజ' కళ్లకు కట్టినట్లు కనిపించింది. గురువులకు గురువులు, ఆచార్య ప్రముఖులు శ్రీయుతులు మామిడిపూడి వెంకటరంగయ్యగారికి గురుపూజ జరిగింది. రాష్ట్ర, రాష్ట్రేతర విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకులుగా ఉంటూ, శిష్యుల్నికూడా, ఆత్మీయంగా తీసుకుంటూవాళ్ళనే వాళ్ళల్లోంచి విద్యాబోధన చేసిన వారు, ఆయన పేరు చెప్పుకుని, వలయాలుగా ఎంతో మంది, ఎన్నో రకాలుగా రాణిస్తున్నారు. అందులో కొంతమంది శిష్య ప్రముఖులు వారికి కృతజ్ఞత చెప్పుకోవటం ఎంతో ముదావహం. దేవులపల్లి కృష్ణశాస్త్రిగా రంతటివారే గురుపూజ చేయటంతో, మామిడిపూడివారి గురుత్వం ఇంకా సార్థక మయింది. పెద్దవాళ్ళను గౌరవించటంలో ఎంతో ఆసక్తి వహించిన ప్రముఖులందరూ అభినంద నీయులే! విద్యా విధానంలో ఎన్నో మార్పులు రావ లసి ఉంది. ఎన్నో రంగాల్లో, విచిత్రవిచిత్రమైన మార్పులు వస్తున్నాయి. విద్యా విధానంలో మాత్రం వస్తున్న మార్పుల్ని, కేవలం ప్రయోగాలుగానే కనిపిస్తున్నాయి. ఇదమిత్థంగా, సునిశ్చితంగా, ఒకే విధానాన్ని అనుసరించలేక తికమక—పడి పోతున్నారు. ఏడాది కొకవిధానం రావటం, దీనికి తార్కాణం. ఏయే భాషలు, ఏయే క్లాసుల్నుంచి నేర్పాలి అనే విషయంలో కూడా నిశ్చితాభిప్రాయం ఏర్పడటంలేదు. ఇంగ్లీషులోనే వద్దని కొంతమంది, కావాలని కొంతమంది ఆందోళన సాగించటం వరకూ వచ్చింది. నిర్దుష్టంగా, విద్యావిధానాన్ని రూపొందించలేకపోతే 'రేపటి పౌరులు' అయోమయంగా వస్తలో పడటం తప్పదు. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు, వెంకటరంగయ్యగారివంటి ప్రముఖ విద్యావేత్తల సలహాలు తీసుకుంటూ, ప్రభుత్వం వారు స్వయంపాలించటం అవసరమనిపిస్తుంది. గురువులంటే, మరి మీరు ఏమనుకున్నారు.

రవీంద్రభారతిలో అక్కినేని నాగేశ్వరరావు, ముళ్ళపూడి వెంకటరమణ, బాపు, ఇంకా యెవ రెవరో కళ్లల్లో మెరిశారు. ఇంచుమించు, ఇదే భావంగా, అక్కినేనివారుకూడా అన్నారు. స్వచ్ఛమైన తెలుగు బట్టలతో, మాలిన్యంలేని మనస్సుతో ఆంధ్రత్వం ఉట్టిపడుతూ, నిటారుగా నిలబడుతూ బాహాటంగా ప్రకటించారు: మద్రాసునుంచి హైదరాబాదుకు తరలివస్తున్నానని; మద్రాసు నగరం నారిని ఎంతో ఆదరించిందని, అభిమానించిందని చెప్పుకున్నారు. అయితే మనం విడిపోయి, వేరే రాష్ట్రం ఏర్పరచుకున్నాం. ఇక మన రాష్ట్ర భవిష్యత్తు గురించి ఆలోచించుకుంటూ ఏదో ఒక పట్టినని చేసిచూపాలని దృఢ సంకల్పం చేసుకున్నారు. మనదేశంలో ఎన్నో పరిశ్రమలున్నాయి. అయితే పారిశ్రామికంగా, ఆంధ్రప్రదేశ్ చాలా వెనకబడిఉన్న సంగతవుతే అందరికీ తెలిసిందే!

అందుతో సినిమా పరిశ్రమలో కూడా వెనకబడి ఉండాల్సిందేనా? నటీనట వర్గానికి లోటులేదు. ఆదరించే జనం—చిత్రాభిమానులకు తక్కువలేదు. పాలుగు డబ్బులు పెట్టుబడి పెట్టాలంటే, ముందుకు వచ్చే ఉత్సాహవంతులు లేకపోలేదు. ప్రభుత్వం వారుకూడా, ఈ పరిశ్రమను ప్రోత్సహించటానికి, తయారుగా ఉన్నట్లే కనిపిస్తోంది. ఇక లోపం ఎక్కడో అర్థంకావటంలేదు. హైదరాబాదులో ఉన్న ఒక్క స్టూడియో కూడా ఎత్తి వెయ్యాల్సిన పరిస్థితి కలగబోతోందంటే ఆశ్చర్యంగానే ఉంది. అన్ని విషయాలు అందరికీ తెలుసు. అందరూ కూడా తనకుమాత్రం 'సంబంధం, బాధ్యతా లేనట్లుగానే, మెదలకుండా ఊరుకుండి పోతారు. అయితే ఈ పరిస్థితుల్లో అక్కినేని నాగేశ్వరరావుగారు ఎంతో సాహసంగా, ముందుకు వచ్చి, ఆత్మవిశ్వాసంతో, ఈ పరిశ్రమే కాదు; ఇంకా ఇతర పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందేటట్లు చూడాలి. అందువల్లనే తాను హైదరాబాదుకు మకాం మార్చేస్తున్నానన్నారు. దీంట్లో కనబడిన త్యాగం ఎంతో ఇమిడిఉంది. ఈ ప్రకటన, వినగానే ఆనంద బాష్పాలతో కళ్ళు చెమ్మగిల్లాయి. ఆంధ్రాభిమానం మూర్తీభవించిన ఏ 'నాయకుడి' కూడా, ఆంధ్రులు బాధపడేదు. మరి ఈ 'కథానాయకుని' కూడా గౌరవాభివాదాలతో ఆంధ్రలోకం ఆహ్వానిస్తుంది.

* * *


శ్రీనివాస్‌కు టెలిఫోన్ చేద్దామని ప్రయత్నం: నెంబరు కలిపిన తరువాత అదో తమాషా ధ్వని వినిపిస్తోంది క్షణంలో యిట్టే నిశ్శబ్దం పది నిముషాలదాకా అంతుపట్టనేలేదు ప్రతి క్షణంలో కూడా, శ్రీనివాస్‌తో మాట్లాడబోతున్నాననే అభిప్రాయంతోనే ఉంచేసింది విసుగుపుట్టి కుర్చీలోంచి లేవబోతుండగా, ప్రక్క కిటికీలోంచి కళ్ళు రెండూ దూసుకుని పోయాయి, వీధిలో టెలిగ్రాఫ్ స్తంభంమీద తాపీగా కూర్చున్న యిద్దరి వ్యక్తుల మీద పడ్డాయి ఓహో, ఏదో రిపేర్ చేస్తున్నట్టున్నా రనుకున్నా వాళ్ళు మెల్లిగా దిగి వెళ్ళేదాకా ఓ కంట పెట్టుకుని చూస్తున్నా వాళ్ళు కనుచూపుమేర కనిపించనంతవరకు దీక్షగానే ఉండిపోయాను తీరా నేను టెలిఫోన్‌మీద చెయ్యి పెట్టగానే, వాళ్ళు వెనక్కు తిరిగి వస్తే ! ఇంతకు ముందు రెండుసార్లు, నా సహనాన్ని పరీక్షచేసి వదిలిపెట్టే ! అప్పుడు ఎక్కడ రిపేర్ చేస్తున్నారో మరి ! నేను శ్రీనివాస్—నంబరు కలుపుతుంటే, 'సైగల్ స్పీకింగ్' అని సమాధానం వస్తోంది 'సారీ రాంగ్ నెంబర్' అని, రిసీవర్ పెట్టేసి, మళ్ళీ రెండు క్షణాలాగి, అదే ప్రయత్నంలో ఉండిపోయినా, రాంగ్ నెంబరు వచ్చింది అది కాన్సెల్ చేయమని 198 (కంప్లయింట్స్) కలుపుతే, అది కాస్తా, 'ఎంగేజ్'లో ఉండిపోయింది మళ్ళీ శ్రీనివాస్ — నెంబరుమీదికి చెయ్యి వెళ్ళింది మళ్ళీ కిర్రుమని తమాషా శబ్దం కిటికీలోంచి తొంగిచూశా టెలిఫోన్ స్తంభం మీద ఎవ్వరూలేరు విసుగుపుట్టి, 199 (అసిస్టెన్స్) ఫోన్‌చేశా, శ్రీనివాస్—నెంబరు కలపమని పాపం! 'ఆమె'గారు ప్రయత్నంచేసి, జవాబిచ్చింది 'చెడిపోయిందండి, 198 కలిపి, చెప్పండి, బాగు చేస్తా'రని సరే అనుకున్నా 198 కలిపితే, ధ్వని వస్తోంది గాని, జవాబివ్వటంలేదు ఓ నిముషం వర్రీచేసి, మళ్ళీ రిసీవర్ పెట్టేశా 199 కు ఫోన్ చేసి, 198 కలపమని అడిగాను మళ్ళీ అదే మోత కోపానికి హద్దులు దాటిపోతున్నాయి, ఫోన్‌మీద చూపిస్తే ఏం లాభం ! నిదానంగానే, రిసీవర్ పెట్టేసి, ఆఖరిగా 197 (ఎంక్వైరీ) కలిపాను '198 ఫోన్‌చేస్తే, ఎవ్వరూ పలకటంలేదండీ' అంటూ, గట్టిగా చెప్ప 'కంప్లైంట్లో కను క్కోండి' అంటూ పరధ్యానంగా సమాధానం వచ్చేసింది 'ఆ నెంబరులోనేనండీ డెఫెక్ట్' అంటూ ధ్వని పెద్దది చేశా సారీ అంటూ, ఒక్కక్షణమాగి, 'ఇప్పుడు కలిపి చూడండీ' అంటూ సలహా వచ్చింది బరబరా 198 రింగ్ చేశా 'కంప్లైంట్స్ ప్లీజ్' అంటూ సన్నటి స్వరం, శ్రావ్యంగా వినిపించింది తమాయించుకుని, తప్పుడు నెంబరు కాన్సెల్ చెయ్యమని, శ్రీనివాస్ — నెంబరు సరిగ్గా ఉందో లేదో చెప్పమని అడిగాను 'ఇటీజ్ ఆల్‌రైట్' అని సమాధానం వచ్చింది అమ్మయ్య! బ్రతికి బైటపడ్డాం అనుకొని, 'శ్రీనివాస్ ఉన్నాడా' అని చనువుగానే అడిగేశా 'యస్, శ్రీనివాస్ హియర్' అంటూ వెనకాలే ప్రత్యక్షమయ్యాడు రిసీవర్ పెట్టేసి, ఎప్పుడొచ్చావ్ అంటూ వెనక్కు తిరిగా ఆశ్చర్యంగా 'నువ్వు పిలిచావు; నేను వచ్చేశా' అన్నాడు పెద్దపెట్టున నవ్వుతూ 'ఎప్పుడనగా వస్తానన్నావ్, ఇప్పుడా రావటం' అంటూ నా కోపాన్నంతా అతని మీద చూపించా 'నిదానించు, ఆలస్యానికి కారణం లేకపోలేదు' అంటూ కుర్చీలో కూలబడ్డాడు ఆయాసపడుతూ, శ్రమతీర్చుకుని, మొదలు పెట్టాడు

'జనాభా యెక్కువవుతున్నకొద్దీ, అన్నీ సమస్యలే ! ఓ పట్టాన వీళ్లను కంట్రోల్ చెయ్యటం మహా కష్టమయిపోయింది ఎంత ఉత్పత్తి చేసినా, మన అవసరాలకే సరిపోవటంలేదు ఆ సమస్య అట్లా ఉండనే ఉంది ఒకచోట కూర్చోరు కదా! అటూ ఇటూ ఎప్పుడూ తిరుగుతూ ఉండాల్సిందే! పనున్నా, పని లేకపోయినా సరే? దీంతోనే యెన్ని బస్సులు వేసినా, తక్కువగానే కనిపిస్తాయి రిక్షాలు సరే సరి, మన నగరంలో ఉన్న రిక్షాలు ఇంకెక్కడా లేవేమో కూడా? రిక్షా పద్ధతి చాలా పొరపాటు అని, అదీ గాక, మానవత్వానికి విరుద్ధమని, చాలాచోట్ల రిక్షాలను మాయం చేసేస్తుంటే, మన పట్నంలో రోజురోజుకు రిక్షాలు పెరిగిపోతున్నాయి లైసెన్స్ ఉన్నవెన్నో, లైసెన్స్ లేని కూడా అన్నే షుమారుగా తిరుగుతూ ఉంటాయిట ! ఇక వాళ్ళను అడిగేదే లేదు ఇష్టమొచ్చినట్లు తొక్కేసెయ్యటమే ! 'ఉతార్' వచ్చిందంటే, ప్రమాదకరమైన స్పీడులో తీసుకువెడతారు కద ! ప్రాణాలు బిగపెట్టుకుని రామనామ స్మరణ చేసుకుంటూ లోపల కూర్చోవాల్సిందే ! అందులో రోడ్లు కూడా అట్లాగే ఉన్నాయి రాష్ట్రపతి — రోడ్డు చూడు కవాడిగూడా నుంచి ఎంతెత్తుగా ఉందో! ఆ పైనుంచి, రిక్షా వదలి పెట్టాడంటే, ఇంకా తిరుగుందా ! ఈ మధ్యలో అడ్డంగా యేదైన వస్తే, ఇంకా చెప్ప నక్కర్లేదనుకుంటా! పోనీ, లోపల కూర్చుని కళ్ళు మూసుకుందామంటే, ఒక్కడికవుతే విశ్రాంతిగానే వుంటుంది గాని, యిద్దరవుతే, ఉక్కిరిబిక్కిరయిపోవాల్సిందే ! పైగా డబ్బు కక్కుర్తి కోసం, ముగ్గుర్నీ కూడా కూర్చోపెట్టి, పైన పరదా కట్టేస్తారు కూడా లోపల ఘోషా స్త్రీలు ఉన్నారని అనుకోవాలి పైగా ఈ రిక్షావాళ్లతో మాట్లాడి గెలవలేంకూడా! ఇన్ని అవస్థలు పడుతున్నా కూడా, రిక్షా శరణ్యంలేందే, అడుగు ముందు వెయ్యలేము! పోనీ, వీటిని తీసెయ్యమని, వీటిస్థా ఏ బేబీ టాక్సీలనో ఏర్పాటు చెయ్యమని, ఏ మందీ గట్టిగా అంటే, వెంటనే, రిక్షా వాళ్ళందర అమాంతం, యిట్టే విరుచుకుపడ్డారు 'మేమం ఏం కావాలని ?' సికింద్రాబాదులో రిక్షా నడిపించవచ్చు అని 'ఆర్డర్' యిచ్చిననాడ టాంగాల వాళ్లంతా సమ్మెచేశారు అందో మొదలుపెట్టారు ఏమీలేదు, ఉన్న పద్ధతినవె పోవాల్సిందే ! ఏదైనా మార్పు చేశామంటే అం గందరగోళమే ! రిక్షాల వాళ్ళందరికీ ఉద్యోగా ముందరే చూసి ఉంచి, తర్వాత రిక్షాలను యే యాలి అని కనక అనుకుంటే, ఈ జన్మలో ఆ సాధ్యంకాదు

'ఏమంటావ్? అట్లా మౌనంగా ఉండిపోయా అన్నాడు శ్రీనివాస్ మన స్వప్నాలోకి వచ్చి, ఏ లేదు, చెప్పుకుంటూ పోతున్నావ్, వింటున ఇదంతా యెందుకు చెబుతున్నావో నా కర్థ కావటంలేదు' అన్నా నేను ఆలస్యంగా రావటా కారణంకాదు అడిగావు అదే చెబుతున్నా' అంట మళ్ళీ మొదలుపెట్టాడు:

'రిక్షాలో మొకరంజా మార్కెట్ ము ఆబిడ్స్ మీదుగా, నారాయణగూడా వద్దామ ప్రయత్నం తీరా ఆబిడ్ సర్కిల్ దగ్గరకు వ వచ్చేటప్పటికి, నాలుగు వైపుల్నుంచి కార్లు, టాక్సీలు సైకిళ్ళు, రిక్షాలు, గిర్రున తిరిగిపోతున్నాం మా రిక్షావాడు మొండికేశాడు, కదలడు ఏమిటీ అని చూస్తే, 'గాలుసు' ఊడిపోయిందట మధ్యలో నిలబెట్టేసి గొలుసు తిప్పుతున్నాడు అదేమె ఎదురు —తిరుగుతోంది ఇక లాభంలేదనుకు అట్లాగే లాక్కుపోతున్నాడు, పోలీస్ స్టేషన్‌వై బిత్తరు చూపులు చూస్తూ కొంచెం ముందుకె ఆగాడు పోలీసుని చూస్తే చాలు, యిట్టే ఉలిక్కిపడుతున్నాడు ఏమిటీ తమాషాలని అడి లైసెన్సు లేదుట అయినా యిప్పుడు పట్టు కోలేదండి అని సమాధానం చెప్పాడు సరేలే తొందర పోనీ, అంటూ యెక్కువ సంభాషణ పెంచనేలే పెడలుమీద కాలు పెట్టాడో లేదో, అమాంత వెనుకనుంచి కారు వచ్చి, తగిలింది నేను దిగటానికి పెద్ద ప్రయత్నం చెయ్యకుండ పేవ్‌మెంట్‌మీదికెళ్లి నిలబడా ! అయితే అక్క నిలబడటానికే స్థలంలేదు నా కాలి క్రింద రెం రబ్బరు బొమ్మలు పడి కెవ్వుమన్నాయి ఆ వాడు కాస్తా 'లడాయి' వేసుకున్నాడు, నా బొ నెందుకు తొక్కుతావని 'నా అంతట నేను

— 56 వ పేజీ చూడ



సరాగమాల

వి ఎ కె రంగారావు

కొన్ని వారాలుగా పాఠకుల నుంచి ఉత్తరాలు వస్తున్నాయి. ఏమని? సంగీతంగురించి, పాటల గురించి తెలుసుకోవాలని ఉంది; అంతా శాస్త్రమే కాక, కొంత శాస్త్రంతో అందరికీ అర్థమయ్యే ధోరణిలో వివరించే పుస్తక మేదైనా ఉంటే సరాగమాల ద్వారా పరిచయం చేయమని.

సంగీతశాస్త్రం గురించి చాలా పుస్తకాలు ఉన్నవి. అందులో కొన్ని పుస్తకాలు దొరుకుతున్నవి, మరికొన్ని అచ్చులో లేవు. ఈ దొరికే కొద్ది పుస్తకాల్లో కూడ సామాన్య పాఠకుని ఆకర్షించే దృష్టితో వ్రాయబడినవి అసలు లేవు. అందు కోసమే పాఠకుల ప్రశ్నకు జవాబివ్వకుండ యింత వరకు జాప్యం చేశాను. ఈమధ్య ముగ్గురు వరసగా వ్రాశారు. సంగీత శాస్త్రం గురించి కాక పోయినా, సంగీత చరిత్ర గురించి చెప్పే పుస్తక మేదైనా ఉన్నదా అని.

ఉన్నది; దానినే యిప్పుడు మీకు పరిచయం చేయ బోతున్నాను. ఆ పుస్తకం "ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర"; విశాలాంధ్ర ప్రచురణ. వెల ఆరు రూపాయలు. మేలు ప్రతి ఎనిమిది రూపాయలు. రచయిత: శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు.

పుస్తకం గురించి వ్రాసేముందు రచయిత గురించి నాలుగు వాక్యాలు: సినిమా ప్రేక్షకులకు వీరు చిరపరిచితులే. ఎప్పుడో వచ్చిన "ప్రియురాలు" చిత్రంలో బాలసరస్వతి పాడిన "ఉందువా మధురా నగరి", "కృష్ణా" పాటలు, కనకం పాడిన సరదా జావళి "సరసుడా" వీరి రచనలే. "స్వర్గసీమ" చిత్రంలో అంతకుముందే రెండు రచనలు ఉన్నాయి. "హాయి సఖి", "ఓహో పావురమా" వీరి రచనలే. ఆ తరువాత వచ్చిన "మానవతి" లో కూడా వీరి చక్కని కృతు లున్నవి. మానవతి రాగంలోనే చేయబడిన "ఆన పంతమే" అనే మధురమైన వీణ—పాట, విస్సా ప్రసాదరావు, బాలసరస్వతి పాడిన యుగళగీతం "ఓ మలయ పవనమా" ఇప్పుడు విన్నా, ఎంతో నూతనంగా ఉంటాయి. రేడియోలో పనిచేస్తూ వారు వినిపించిన రచనల సంఖ్య కొద్ది వేలలోనే ఉంటుంది. విశ్వవీణా, మధురా నగరి, చండీదాసు: వారి గేయ నాటికలు. శతపత్ర సుందరి: వారి గేయసంపుటి. "పసిడి మెరుంగుల తళతళలు" వీరూ, భానుమతి కలిసి పాడిన అందమైన యుగళగీతం. సూర్యకుమారి మొదలగు లలితస్వరాలు పాడిన వీరి రచనలు కొల్లలు. పాటను వ్రాయటమే కాక, కావ్య సంప్రదాయాన్ని అనుసరించి, కవి—హృదయాన్ని అనుకరించి వరసలు



"ఉయ్యాలా—జంపాలా" లో ఒక దృశ్యం

[illegible] వారి గురించి అసమగ్ర చరిత్ర.

ఇక వారి బృహద్రచన "ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర" గురించి: ఆమూలాగ్రంగా ఈ చరిత్రను పరిచయం చేయటానికి మరొక చిన్న చరిత్ర వ్రాయవలసి ఉంటుంది. ఈ శీర్షికలో సాధ్యమయే విషయం కాదది. కాబట్టి క్లుప్తంగానే వ్రాస్తాను.

వాగ్గేయకారుడంటే అర్థం రాగాన్ని, భావాన్ని ఒకే కృతిలో పొందుపరచేవాడని. ఆంధ్రదేశంలో పుట్టి పెరిగిన వాగ్గేయకారుల గురించి వ్రాసిన చరిత్రే ఆంధ్రదేశపు సంగీత చరిత్ర అవుతుంది. రజని రచనలో ప్రత్యేకత ప్రతి పేజీలోనూ కొత్త కొత్త విషయాలు సామాన్య పాఠకునికి విసుగెత్త కుండా చెప్పటం. ఇరవై యొక్క ప్రకరణాలలో ఆంధ్రదేశపు సంగీత పరిణామం గురించి తెలుసుకో వలసినదంతా పొందుపరచబడింది.

ఈ గ్రంథం ఒకసారి ఆస్వాదించటం వలనే తెలిసిన విషయాలు కొత్తవి, వింతైనవి (బాలాంత్రపు వారి మాటలే కొన్నిచోట్ల ఉపయోగిస్తున్నాను) "కృతి, కీర్తన" అని నేడు పిలవబడుతున్న సంగీత రచనకు అన్నమాచార్యులవారు పదమని, సంకీర్తనమని వాడుక. పదము భరతాచార్యుని నుండి అనేక సంగీత లక్షణ కర్తలు నిర్వచిస్తూ వచ్చిన గేయ ప్రబంధాలలో ఒకటి. అన్నమాచార్యుల నాటికి పదమనే పేరు సంకీర్తనముతో సమానార్థకమే. అయినా, క్షేత్రయ్య నాటికి శృంగార పదాలు, పదాలుగా వేరుపడ్డాయి. త్యాగయ్య నాటికీ, నేటికీ వైరాగ్య పదాలు, సంకీర్తనలు, కీర్తనలూ, కృతులూ అనిపించుకో బోతాయి. నవ్య కవిత్వపు ఛందోబంధాలలో అస్వాభావిక మార్గాలు తొక్కిన భాషావేవి పద కవితలో స్వేచ్ఛగా సహజ సుందర స్వరూపంలో దర్శన మిచ్చింది." కాని యిప్పటి పదానికి ఆది నిర్వచనం అన్నమాచార్యుల వారిదే అనవచ్చు.

ఇప్పుడు కొంచెం రామాయణంలో పిడకల వేట. వత్తి వత్తి మాటలు సినిమా పాటల్లో హాస్య రసోత్పత్తికి ఉపయోగించడం కద్దు. ఈ ఉపయోగం హిందీ — పాటల్లో జరిగినంత విస్తృతంగా తెలుగు—పాటల్లో జరుగలేదు. ఇటువంటి పాటలకు హిందీలో ఉపమలుగా చెప్పవలసినవి కొన్ని ఉన్నవి. "మనహో కాబతారా" లో సి. రామచంద్ర కృతి ఒకటి. లత, చంద్రకాంత పాడినది "దోహాక్ లోంకా." ఇందులో తాళానికి తగినట్లుగా వత్తి మాటలు పెట్టడం ఆ రామచంద్రునికే తగినది. సుమారు దీని ప్రమాణంలోనే "హాస్పెటల్" అనే చిత్రంలో ఎస్.డి.బర్మన్ గీతా దత్తుల కృషి "రహాన్ కభితో ఫరమాన్ మావ్ మాన్ మేరీ జైలా" ఉంది. "కాలా ఆద్మి" లో రఫీ లతా పాడిన యుగళగీతం దత్తారాం చేసినది. "మేరీ జాన్ బలీ బాయిరో" ఉంది. ఈ మూడిటికి ఈడైన పాటలు యిటువంటివి మరి లేవనుకుంటాను. తెలుగు, తమిళ భాషల్లో నాకు తెలిసినంతవరకు వత్తిని యింత చక్కగా పాటల్లో ఎవరూ ఉపయోగించుకో లేదు.

ఆ హిందీ—పాటలు విన్నప్పుడు నే ననుకున్నాను: ఎంత నూతన ప్రయోగమో అని. కాని, కాదు; ఎన్ని వందల యేళ్ల క్రిందట తాళ్లపాక పెదతిరుమలయ్య వ్రాసిన కీర్తనలో, రామునితో పోరి ఓడిన రావణ సేనల ఆర్తరవాలను ఈవిధంగా వర్ణించారు:

"అనుచు రావణ సేన లటు భ్రమయుచు పోగ
భువనచంద్ర వే డిదిగో నీ మహిమ
దదదద దదదద దశరథతనయా
కదిశితి కకకక కావలె
అదె నచ్చె బాణాలు హా నాథ హా నాథ
పదుర పదపద పారరో నవుంజులు
తెతతెత్తె తెతెతెత్తె తెరువేది లంకకు
తతతత్త తలవని దాగుదురు."

పారుచున్న ఆ సేనల భయం ఎంత రమ్యంగా, ఎంత హాస్యరస పోషకంగా వర్ణించారో చూశారా?

బాలాంత్రపువారు తెలిపిన గుప్తరహస్య మొకటి: శ్రీత్యాగరాజేంద్రుని మొదటి రచన "ఏల నీ దయ రాదు"; పురందరదాసు తొలి రచన "మోసహోదె నల్లో"—రెండూ అఠాణ రాగంలోనివే.


జావళీ పదకర్తల గురించి వ్రాయబడిన ప్రకరణములు అత్యంత మనోహరంగా ఉన్నవి. అక్కడక్కడ ఉదహరించిన పల్లవులు చదువుతుంటే వెన్నుపై పన్నీరు చిలకరించినట్లు ఒడలు జల్లుమని పులకరిస్తుంది. మచ్చుకు అందులో కొన్ని "అలిగి కూడితేను చవి గదా", "మగవాడు నలచి తేను సుఖము మగువలే మగవారి మాయలు మరిగి తిరిగిన ఏమి ఫలము", "ఇచ్చిన మంచిదే ఇవ్వకున్న మంచిదే ఇంటికి రమ్మనవే, వచ్చితే ఏమనవలదే, మెచ్చుకోనీ నీ మెచ్చరాని చుట్టమే వేణుగోపాలుడు", "వట్టి చూపులతోనే వలపు పుట్టించ నీవలె జగతి నెవ్వరు లేరే", "మగవారికి ధర్మ మేదదే మగువ వారల నమ్మకూడదే" (దేవత లోని "మగవారి నిలా నమ్మరాదే చెలి" గుర్తుకు వస్తున్నదా ?) మరొక్క పదం ఉన్నది. పూర్తిగా ఉదహరించకుండా ఉండలేక పోతున్నాను.

"రమ్మనే, ఈ మేను వాని నెమ్మనే కౌగిట జేర్చు
కొమ్మనే మోవి తేనె లిమ్మనే
బాలనే తమకము నోపజాలనే పతిని జూడని సొగ
సేలనే ఈ జవ్వన మేలనే
మించెనే మరుడు వ న్నెదిరించెనే శుకశారి కలు రవ
ళించెనే నెలరాజు గర్వించెనే
వాదటే ఈ మేను నీది గాదటే వాని విందు తే
రాదటే వెనరింత్రైన లేదటే"

శృంగారానికి, అందానికి ఛందోరూపు మిదిదూకా?

బాలాంత్రపువారు వెలిబుచ్చిన ఉద్దేశాలతో కొంత మంది ఉద్ధండులు, ఏకీభవించకపోవచ్చు. అందువలన ఈ గ్రంథానికి తగ్గిన వన్నేమీ లేదు. ఆ మాటలన్న వారికి సంగీతంతో కన్నా సాహిత్యంతోనే ఉన్న పరిచయం మిన్న. సంగీత సాహిత్యాలను సమన్వయపరచే పరిశక్తి వారితో నున్న, ఆ తప్పులెన్నే విద్వాంసులు మార్గ ముండేకన్నా ఇటువంటి రచన సేయ సమర్థుడు ఒకడు చాలును. ఈ సందర్భములో పరిచయం వ్రాసిన శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ గారి వాక్యాలు పునరుద్ఘాటించడం ఉచితం: 'పద్ధతి పెద్దది. రచన స్వతంత్రము. ప్రామాణికము. ఆంధ్రదేశమందే గాక, తెలుగు తెలిసిన సహృదయు లాయకు - అందరూ కృతజ్ఞతతో శ్రీ రజనీకాంత రావుగారి ఈ మహా గ్రంథానికి స్వాగత మిస్తారు."

నా ప్రార్థన: శ్రీ శారదాదేవి కటాక్ష వీక్షణం



"పెంచిన ప్రేమ" లో భానుమతి, రంగారావు.

బాలాంత్రపువారిని క్షణమైన వీడకుండుగాక.

దాదాపు ఈ కోవకు చెందినదే మరొకటి 'సభా రంజని.' పై పుస్తక మంతటి విస్తృత గ్రంథము కాదు. మూరు పుటల చిన్ని పొత్తము. ప్రచురణ కర్తలు వావిళ్లవారు. రచయిత శ్రీ సర్వజ్ఞ కుమార యాచేంద్ర బహదరు; కీర్తిశేషులు. వేంకటగిరి రాజ వంశీయులు. రాజవంశీయులకు రివాజైన వేట, జూదము, వెలది పానము వీరికి సోకక, సంగీత సాహిత్యాది లలితకళలందు వీరి అభిరుచి యుండి యుండుట ఇప్పటి పాఠకుల అదృష్టము.

ఉపోద్ఘాతములో రచయిత చెప్పుకున్నట్లు ఈ గ్రంథములో స్వతంత్రమైన దేమియు లేదు. "అనేక పండిత జనసహాయంబు చేతను, ఆ యా దేశాటనము చేసి ఆ యా విద్యల పరీక్షించుట చేతను, యోగ్య విద్యా విషయానుభవము బట్టియు" వారు తెలుసుకున్న విషయములు సామాన్యులకు అర్థమయ్యే విధాన విశదీకరింపబడినవి.

ఇందు సంగీతము గురించియే కాక, సభారంజనమున కుపకరించు తక్కుంగల శాస్త్ర ప్రసక్తియు ఉన్నది. నాయికా నాయకుల వివరణము సులభముగా అర్థమయ్యేటట్లు విపులముగా తెల్పబడినది. రస ప్రకరణములో నవరసాలను, వాటి వివిధాంగములను, సంగీత ప్రకరణములో సంగీత శాస్త్రమునకు సంబంధించిన ముఖ్యాంశములను, తాళ ప్రకరణములో వివిధ మార్గ దేశి తాళ విధానముల గూర్చియు, నాట్య ప్రకరణములో ఆ శాస్త్రము గురించియు వ్రాయబడినది. ఈ పుస్తక పఠన వలన ఏ శాస్త్రంలోనూ ప్రావీణ్యత రాకపోయినా కొంతలో కొంత పరిచయమైనా కలుగుతుంది.

ఈ రెండు పుస్తకాలు చదివి పాఠకులు వారి వారి అభిప్రాయాలను తెల్పితే సంతోషిస్తాను.

పి:ట్టి స్వ రా లు

"చదువుకున్న అమ్మాయిలు" చిత్రంలో లక్ష్మీ స్నానాల — గది సీనులో దాశరథి కనపడుతాడు. కనపడటమే గాదు; అమకు పాటలు రాసిని ఒక డైలాగు కూడా చెప్పుతాడు.

సంవత్సరం క్రిందట ఒక పియానో పాట గురించి వ్రాశాను.ఆ చిత్రం ఇప్పటికి విడుదలైనది. వాద్యగోష్ఠి అంత వికారంగా ఉన్న చిత్రంలో ఆ పాట అంత రాణించుటానికి మూడే కారణాలు: మల్లాదివారి రచన; బాలయ్య చేసిన శృంగార హావభావ ప్రకటన; శ్రీనివాస్ గళ మధురిమ.

"తల్లీ బిడ్డలు" చిత్రంలో సారనాథ్ కంఠం ఒక పాటలో వినిపిస్తుంది: "ఉండాలి యువకులకు జోడీ" అనే దానిలో.

"తల్లీ బిడ్డలు" దర్శకులు పి. శ్రీనివాసరావు రెండు దశాబ్దాలనాడు చిత్రాలలో హీరో వేషం వేసేవారు. వారు నటించిన తమిళ, హిందీ, మరాఠీ చిత్రాలు దాదాపు ముప్పై ఉంటాయి. తామే స్వంతంగా పాడేవారు కూడాను. వారికి హిందుస్థానీ సంగీతం బాగా తెలుసు.


"తల్లీ బిడ్డలు" కథాగమనానికి నాయకుడైన ముదిగొండ లింగమూర్తి "భక్తపోతన" లో ఇంటి ముంగల చిక్కుడు చెట్టు" పాట పాడారు. గుర్తుందా ?

రచయిత కొసరాజు యెప్పుడో వచ్చిన "రైతు బిడ్డ" లో రెండు పాటలు వ్రాయడమే కాకుండా కథానాయకుని పాత్ర ధరించి "పై పై చెన్నారెడ్డీ", "రైతుకే ఓ టిటు" పాటలు పాడారు.

విషాదాంత రాగం

సంగీత దర్శకులు శ్రీ ఎం. వెంకట్రాజుగారు క్రిందటివారం మద్రాసులో కీర్తిశేషులైనారని తెల్పటానికి విచారిస్తున్నాను. రెండు నెలలబట్టి అస్వస్థతగానే ఉన్నారు. ఏప్రిల్ 17 వ తేదీని

51 — వ పేజీ చూడండి



తామరకొలను

కన్నడ మూలం త్రివేణి

అనువాదం శర్వాణి

జరిగిన కథ

ఆఫీస్ ఉద్యోగి కృష్ణమూర్తి, అతని తమ్ముడు రమేష్ వైద్యవిద్యార్థి. భార్యపేరు శాంత. బాగా పెరిగిన చనువువల్ల రమేష్ వదిన శాంతను వేళాకోళం చేయటం, కపటంలేని దురుసుతనంతో కూడిన అతని మాటలకు శాంత ఒక్కొక్కప్పుడు నొచ్చుకోవటం అలవాటు శాంతకు తలనొప్పి బాధకలుగుతుంది. ఎన్నిమందు లిచ్చినా తగ్గదు చివరికి ఆమె ఆస్పత్రిలో మరణిస్తుంది

5

శాంత లేని ఇంటికి తిరిగి వచ్చాడు కృష్ణమూర్తి

ఆరాత్రి అతడి శోకం వర్ణనాతీతం.

గదినిండా శాంత గుడ్డలు పడిఉన్నాయి

ఆ పిచ్చిపిల్లకు చీరల మోజు చాలా ఎక్కువ తన కంటికి నచ్చిన చీరలన్నీ కొని, పెట్టెలో భద్రపరిచేది

కాని, కట్టుకునేది కాదు కొనటంతోనే తృప్తి పడేది

శాంతకున్న ఇంకో విచిత్రమైన కాంక్ష — బొమ్మలు అద్దాల బీరువాలో అందంగా అమర్చటం. బొమ్మలకొట్టు ముందునుండి వెళ్లేటప్పుడల్లా—శాంత కనీసం ఒక బొమ్మైనా కొనకుండా వచ్చేదికాదు

కోడలు అనవసరంగా బొమ్మలకోసం డబ్బు తగలెయ్యటం చూసి, ఓమారు సుశీలమ్మగారు

"ఎందుకమ్మా శాంతా! ఇన్ని బొమ్మలు కొంటావు; దండగ" అన్నారు

"పిల్లా పాపా లేని ఇంట్లో బొమ్మ లెందుకు" అని కోడలి మనసు నొప్పించదలచుకోలేదామె.

తను అంతకుముందురోజే తెచ్చిన బొమ్మకు గుడ్డలు కుడుతూ శాంత

"బొమ్మలు కావలసి ఒస్తాయ్" అంది

"ఎందుకు ?"

"మరి మీరు రమేశుడికి పెళ్లి చెయ్యరూ ? అతడి పిల్లలకు ఆడుకోవటానికి బొమ్మలు అక్కర్లేదూ ?"

"రమేశుడి పెళ్లయి, పిల్లలు పుట్టి ఓ ఎప్పటి మాటో నువ్వు చెప్పేది అంతవరకూ మనం బ్రతికిఉన్నప్పటి మాట" నిరుత్సాహంగా అన్నారు సుశీలమ్మగారు.

"ఎందుకమ్మా అలా అంటారు ? రమేశుడి పెళ్లి మనం చూడకపోవట మేమిటి ? ఈ సంవత్సరం అయిపోగానే పెళ్లి చేసెయ్యమూ!"

[illegible] విశ్వాస ముండేది శాంతకు.

"ఎంత బాగున్న పిల్లయినా వప్పదుకదా నీ మరిదికి ? కన్ను అలా ఉండాలి; ముక్కు ఇలా ఉండాలి అని నీ ముందు గంటలకొద్దీ వర్ణిస్తాడు. వాడు వర్ణించినలాంటి పిల్ల భూమ్మీద ఉండా అసలు."

"అమ్మా! మొన్న మార్కెట్టుకు వెళ్ళినప్పుడు ఓ పిల్లను చూశాను. ఎంత బావుందంటారు. అందంగా ఉన్న అమ్మాయిలు కనబడినప్పుడల్లా, రమేశ్ గుర్తొస్తాడు నాకు. మీ పెద్దకోడలు ఎలాగూ అందంగా లేదు; చిన్నకోడలయినా అందంగా ఉండాలి."

"ఏం, నీ కేమయిందేమిటి ఇప్పుడు ?"

"చెప్పనా ?"

"చెప్పు చూద్దాం."

"నలుపు, పొట్టి, పెద్ద ముక్కు, చిన్న కళ్ళు ...."

"చాల్చాలు; ఊరుకో. లేనిపోని మాటలు చెప్పి నాకు కోపం తెప్పించకు" అని అక్కడినుండి వెళ్ళిపోయేవారు సుశీలమ్మగారు.

రమేశుడి పెళ్ళి సుశీలమ్మగారు చూస్తారేమో గాని, శాంత ఏదిపుడు ?

కృష్ణమూర్తి అద్దాల బీరువాముందు నిల్చుని ఒక్కొక్క బొమ్మే తీసుకుని చూడసాగాడు.

భార్య మరణానంతరం మొదటి సారిగా అతడి కళ్ళలో నీళ్ళు ప్రవహించసాగాయి.

రమేశ్ నామమాత్రానికి చేతిలో పుస్తకం పట్టుకుని కూర్చున్నాడు. అతడి కళ్ళు మాటి మాటికి గడియారంవైపే చూస్తున్నాయి.

ఎగిన మాటా, పలుకూ, నవ్వూ అతడి మన సును, కెలికి అల్లకల్లోలం చేస్తున్నాయి.

ఆమె తన్ను పన్నెండేళ్ళుగా ఎరుగును. అయినా ఆమె తన దుడుకు మాటలకు బాధపడుతూనే ఉండేది. అంత మస్సిత హృదయ మామెది. వదినతో మాటల మల్లయుద్ధం చెయ్యాలంటే వెయ్యి ఏనుగుల బలం వచ్చేది తనకు. కాని, ఆమె మౌన కలహం సాగించినపుడు మాత్రం ఓటమి తనదే.

తన చదువు గురించి, పెళ్ళి గురించి వదినె కెంత ఆసక్తి ! ఎవరితోను చెప్పుకోలేని ఎన్నో విష యాలను వదినతో చెప్పుకునేవాడు తను. తన కష్ట సుఖాలను ఆమెతో చెప్పుకున్నప్పుడే రమే శుడి హృదయం తేలికపడేది.

ఆమెతో ఆనందాన్ని పంచుకున్నప్పుడు అతడి హృదయం సంతోషంతో పొంగిపోయేది.

రమేశ్ లేచి నిల్చుని కిటికీనుండి బయటకు చూశాడు. ఆకాశంలో తెల్లటి మబ్బు తునకలు తేలి పోతున్నాయి. వెన్నెల నేలంతా పరచుకుంది.

ఒంటరిగా ఒక్క నక్షత్రమే నీలాకాశంలో వెలుగుతోంది.

రమేశుడి హృదయంలో అగ్ని రగుల్కొంది.

ఏ తప్పూ చెయ్యని, ఏ పాపమూ ఎరుగని వదిన తమందరినీ వదలి ఇంత త్వరగా వెళ్ళిపోయిం దెందుకు ?

దేవుడు తనకు ప్రియమైనవాళ్ళను తొందరగా తన దగ్గరకు రప్పించుకుంటాడట.

ఆ మాటల్లో ఎంత నిజం దాగిఉందో !

[illegible]

[illegible] కూర్చుంది.

రమేశుడికి మంచంమీద పడుకుని వెక్కివెక్కి ఏడవాలనిపించింది. హృదయంలోని శోకాన్నంతా బయటకు కక్కివేసి, హృదయాన్ని తేలిక పర్చుకోవా లనిపించింది.

కాని, ఏడుపు రాందే !

ఊహుఁ. అతడి కళ్ళనుండి ఒక కన్నీటి చుక్క కూడా రాలలేదు. ఆఖరికి శాంత చితిలో కాలిపో తున్నపుడు కూడా అతడి కంట్లో నీరు రాలేదు.

తన తల్లిదండ్రులు, శాంత—తల్లిదండ్రులూ అందరూ శాంతను తల్చుకుని పెద్దగా శోకాలు పెడుతుంటే, రమేశుడు మౌనంగా, దిక్కుమొహం వేసుకుని ఏడవలేక తల్లిని పోగొట్టుకున్న పసి వాడిలా అందరివైపు చూస్తూ నిల్చున్నాడు. ఆఖరికి ఏడుపు రాక అవమానం పొందినట్లయి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

రాజారావుగారి జేబుల్లో డబ్బులన్నీ శ్రీమతి రాజారావు గారు (ఆయన్ని అడక్కుండానే) తీసేసుకున్నారు. ఆయనకో కోపం వచ్చి, ఒకరోజున రెండు జేబుల్లోనూ రెండు తేలుపిల్లల్ని ఉంచారు.

మర్నాడు భార్యతో "జేబుల్లో డబ్బు లేమయినా దొరికాయా!" అని అడిగారు.

"జేబులన్నీ వెతికినా, తేళ్ళు తప్ప మరేమీ కనిపించ లేదండీ!" అన్నారు శ్రీమతి రాజారావు గారు.

ఎం. వి. ఎ.

వదిన చనిపోతే ఒక్క బాష్పాంజలి కూడా సమర్పించలేడా తను !

రమేశుడి కళ్ళు అగ్నిగుండాల్లా ప్రజ్వలిస్తున్నాయి.

చల్లటి నీళ్ళతో మొహం కడుక్కుందామని బయటకు వచ్చాడు రమేశ్.

వసారాలో కూర్చుని అందరూ కళ్ళు తుడుచు కుంటున్నారు.

అయితే వదినమీద తనకు లేని ప్రేమ వీళ్ళ కందరికీ ఉందా ? తన కెందుకు ఏడుపు రావటం లేదు ? నిప్పు సెగలు తన హృదయంలో దాక్కు న్నాయి. వాటి కల్లోలాన్ని భరించలేకుండా ఉన్నాడు రమేశ్.

ఇంతైనా కూడా అతనికి ఏడుపు రావటంలా.

ఏడుస్తున్నవాళ్ళందర్నీ చూసి కూడా అతడి కంట్లో నీరు రాలా. దానికి బదులు మహా క్రోధం ఉధృతంగా పొంగింది.

కాని, ఎవరిమీద ?

అందర్నీ పట్టుకుని తిట్టాలన్నట్టు, తనూ [illegible]

[illegible]

[illegible] కుని కూర్చున్న శాంత—తండ్రి మొహం రమేశుడి కంట బడింది.

గబగబా ఆయన ఎదుటకు వెళ్ళి నిల్చుని గర్జించాడు:

"మీవల్లే అసలు వదిన చనిపోయింది. మీ రెందుకు వదిన్ని ఆ పల్లెటూరికు తీసుకొని వెళ్ళారు ? అక్కడ ఓ మంచి డాక్టరు కూడా లేడే ! అక్కడికి వెళ్ళినందువల్లే జబ్బు ముదిరి పోయింది. మీరే చంపారు వదిన్ని ....."

మొదట అతనేమంటున్నాడో ఎవ్వరికీ అర్థం కాలేదు. అర్థంకాగానే అందరూ చకితులయ్యారు.

రమేశుడికి పిచ్చెత్తలేదుకదా !

"రమేశ్ ...." అంటూ గద్దించాడు తండ్రి.

రమేశుడి ఉద్రేకం చల్లారలేదు.

"మీరే చంపారు. ఇక్కడే ఉంటే, వదిన్ని మేము చావనిచ్చేవాళ్ళం కాదు. జబ్బు కొంచెం ఎక్కు వయినప్పుడన్నా, ఇక్కడికి తీసుకునిరాలే దెందుకు ? నాకు తెలును వదిన మమ్మల్ని చాలా ప్రేమించేది. మీ రది చూసి సహించలేకపోయారు. ఆ కడుపు మంటతోనే వదిన్ని చంపేశారు మీరు.

రమేశుడి కంఠస్వరం తారస్థాయి నందుకుంది.

కృష్ణమూర్తి గది—తలుపులు నెమ్మదిగా తెరుచుకున్నాయి. ఆవేశంలో రమేశు డది గమ నించలేదు. మిగిలినవాళ్ళు ఏం చేయటానికీ తోచక శిలాప్రతిమల్లా ఉండిపోయారు.

"మీరే చంపింది ..... మీరే చంపింది" అని అరుస్తూనే ఉన్నాడు రమేశ్.

కృష్ణమూర్తి రమేశుడి దగ్గరగా వచ్చి, అతడి భుజాన్ని గట్టిగా పట్టుకున్నాడు. అప్పుడే అన్న వైపుకు తిరిగి చూశాడు.

"వదులన్నయ్యా .... ఇతడికి బాగా బుద్ధి చెప్తాను. వదులు ...." అన్నాడు రమేశ్.

కృష్ణమూర్తి జవాబు చెప్పకుండా తమ్ముడిని తన గదిలోకి లాక్కుని పోయాడు.

వాళ్ళిద్దరూ వెళ్ళిపోగానే శేషగిరిరావుగారు:

"శాంత వాడికి తల్లిలా ఉండేది. ఆ దుఃఖంతో పిచ్చివాడయిపోయాడు. వాడి మాటలు పట్టించు కోకండి" అని శాంత—తండ్రిని వేడుకున్నారు.

స్థాణువులా కూర్చున్న ఆయన కళ్ళనుండి బల బలా అశ్రుబిందువులు రాలాయి.

అన్ని గాయాలకూ తిరుగులేని మందు కాలమే.

శాంత వెళ్ళిపోయింది. ఆమె వెనుకనే ఆమె జ్ఞాపకాలూ మసకబారుతున్నాయి. ఇప్పుడు క్షణ క్షణానికి ఆమె జ్ఞాపకాలు ఇంట్లో వాళ్ళను బాధ పెట్టినా, మునుపటిలా శాంత పేరెత్తగానే ఏడుపు రావటంలేదు.

శాంత ప్రతినిధిగా ఆమె ఫొటో ఒకటి గోడ నలంకరించింది. మల్లెపూల దండతో ఫొటో నలంక రించాడు కృష్ణమూర్తి.

సాయంకాలం రమేశ్ ఇంటికి రాగానే, గాబరాగా అక్కడే నిల్చుండిపోయాడు. గోడమీద ఫొటో అతని దృష్టిని ఆకర్షించింది. కృష్ణమూర్తి అప్పుడే ఫొటోకు దండవేసి క్రిందకు దిగు తున్నాడు.

రమేశ్ ఒక్క నిముషం ఉదేకంగా ఫొటోవైపు

—44 వ పేజీ చూడండి

టి. ప్రభాకృష్ణమూర్తి

అప్పడాలూ - వడియాలూ

వేసవికాలం రావటంతోనే అందరి దృష్టి లోనూ అప్పడాలు, వడియాలు, ఆవకాయలు, ఊరగాయలు ఉంటాయి. వెంటనే వచ్చేది వర్షాకాలం కూడానేను, అప్పటికి పనికివస్తాయని, ఇప్పటి ఎండలు ఇవి పెట్టుకోటానికి, పట్టుకోటానికి అనువుగా ఉంటాయని ఉద్దేశ్యం.

మైదాపిండి అప్పడాలు

ఓ పావు కిలో మైదాపిండి జల్లించి, పాత్రలో వేసి, కొద్దిగా జీలకర్ర, సరిపడే ఉప్పు వేసి జారుగా కలుపుకోవాలి. అరటి ఆకులు తెచ్చి మనకి కావలసిన అప్పడాల సైజుకంటె కొంచెం పెద్దగా ఉండేట్లు ముక్కలుగా కోసి ఉంచుకోవాలి. డేకిషాలో నీళ్ళు పోసి, ఇడ్లీ ఉడికించటానికి కట్టినట్లు గుడ్డ కట్టి పొయ్యిమీద నీళ్ళు మరగబెట్టాలి.

ఆకులకి కొద్దిగా నూనె రాసి, పిండిలో చెయ్యి ముంచి, ఆ ఆకుమీద పల్చగా రాయాలి. డేకిషా పైజానిబట్టి 5, 6 ఆకుల చొప్పున గుడ్డమీద వేసి, పైన మూతపెట్టి 5 నిముషాలు ఉడకనివ్వాలి. తర్వాత తీసేసి కొద్దిగా ఆరనిచ్చి ఆకుమీద నుంచి తీసి వెడల్పాటి గుడ్డమీద తడి ఆరనివ్వాలి; ఎండి, పల్చగా పూతరేకుల్లా వస్తాయి.

ఒక వాయి బయటకు తీసేసి ఆరనిచ్చే లోపల, పొయ్యిమీద డేకిషామీద ఇంకో వాయి వెంటనే వేసెయ్యవచ్చు. అందుకు రెండు, మూడు సెట్ల అరటి ఆకు ముక్కలు మాత్రం సిద్ధం చేసుకోవాలి.

నూనెలో వేయిస్తే బాగా తెల్లగా, అందంగా, రుచిగా బాగుంటాయి.

సగ్గుబియ్యపు వడియాలు

ఒక కిలో సగ్గుబియ్యం తెచ్చి చెరిగి శుభ్రం చేసుకోవాలి. పెద్ద కళాయిలో నీళ్ళు బాగా తెర్లేటట్లు మరిగించాలి. ఈ నీళ్ళు మరిగే లోపున సగ్గుబియ్యం శుభ్రంగా కడిగి ఉంచుకోవాలి. 5, 6 పచ్చిమిరపకాయలు, తగిన ఉప్పు నూరుకోవాలి. ఒక నిమ్మకాయ రసం తీసి వేరే ఉంచుకోవాలి.

నీళ్ళు బాగా మరిగిన తర్వాత పచ్చిమిరపకాయల ముద్ద, కడిగిఉంచిన సగ్గుబియ్యం కొద్ది సేటిలో మరుగు నీళ్ళలో పొయ్యాలి. బాగా కలుపుతూ ఉడకనివ్వాలి. 10, 15 నిముషాలు ఉడికేటప్పటికి గట్టి పడుతుంది. బాగా ముద్దలా గట్టిపడిపో నివ్వకూడదు. జారుజారుగా ఉండేటట్లు చూచుకోవాలి. ఒకవేళ మనం ముందు పోసిన నీళ్ళు చాలక పోతే, ఇంకొంచెం నీళ్ళు మధ్య మధ్య పోసి, ఆఖరుకి సగ్గుబియ్యం బాగా ఉడికే టప్పటికి గరిట జారుగా ఉండేటట్లు చూచుకోవాలి. బయటకు దించేసి 10 నిముషాలు ఆరనిచ్చి, నిమ్మరసం బాగా కలిసేలా కలపాలి. ఎండలో పెద్దబట్ట పరిచి, దానిమీద గరిటతో చిన్న చిన్న వడియాలుగా పొయ్యాలి (బట్ట తడప నక్కరలేదు) [illegible] అవుతుంటే, మధ్యమధ్య కొంచెం నీళ్ళు కలుపుతుండవచ్చు. రెండురోజులు బాగా ఎండ కాచిందంటే, శుభ్రంగా ఆరిపోతాయి.

ఈ వడియాల బట్టని వెనుకవైపు బాగా తడిపి నాననిచ్చి ఒక్కొక్కటి తీసేయటం చాలా తేలిక. గిన్నెతో నీళ్ళు దగ్గరపెట్టుకు కూర్చుని బట్ట మధ్య మధ్య తడుపుతుండాలి. ఎండిపోయిన వడియాలు తేలికగా ఊడి రావటానికి బట్ట తడుపుతారు కదా! వడియాలు మళ్ళీ కొంచెం తడిగా, మెత్తగా అవుతాయి. వెంటనే ఏ చేటలోనో పోసి ఎండలో బాగా ఎండనిచ్చి డబ్బాల్లో జాగ్రత్త చేసుకోవటమే.

అవసరమైనప్పుడల్లా మరిగే నూనెలో 4, 5 చొప్పున వేయించుకుని మూతపెట్టి డబ్బాలో ఉంచుకోవచ్చు. ఇవి పిల్లలకి చాలా ఆరోగ్యకరం. ఏడ్చినప్పుడు రెండు, చేతిలో పెట్టొచ్చు. పెద్దలకు కూరలు లేనిటైములో ఆధరువు. మధ్యాహ్నం పూట టిఫిన్‌కు కూడా ఎవరైనా వచ్చినా ఉపయోగించొచ్చు.

మొత్తం వడియాలు పెట్టే పని పూర్తవటానికి గంటలోపే టైము పడుతుంది. ఓ కిలో ఉడికించి అది ఆరేలోపున, కావాలనుకున్నవారు ఇంకో కిలో ఉడికించేసుకోవచ్చు. రెండవసారిది ఆరేలోపున మొదటిసారిది వడియాలు పోసెయ్యవచ్చు ఎండలో. ★

వనితావాణి

అందానికి చిట్కాలు

అందానికి అన్నిటికన్న ముఖ్యమైన చిట్కా 'పరిశుభ్రత'. ప్రతిరోజూ ఉదయం సీకాయతో గాని, సున్నిపిండితో గాని, మంచి సబ్బుతో గాని శుభ్రముగా ఒళ్ళు రుద్దుకుని స్నానం చేసేవాళ్ళ చర్మంయొక్క అందం, సరిగ్గా స్నానం చేయని వాళ్ళ చర్మానికి ఉండదు. నిగనిగలాడే మన్నని చర్మం స్త్రీలకైనా, పురుషులకైనా సహజమైన అలంకరణ. సబ్బుకంటే సున్నిపిండితో రుద్దుకుంటే, ఈ చర్మాన్ని ఇంకా బాగా కాపాడుకోవచ్చు. మెత్తగా మర—ఆడించిన పెసర పిండినే సున్నిపిండి అంటారు. ఒళ్ళు రుద్దుకునేందుకు, తలంటు ముందు నలుగుకు మన ఆంధ్రదేశంలో చాలామంది దానినే వాడుతారు. అయితే ఇందులో సెనగలు, కొంచెం బావంచాలు, కస్తూరి పసుపు కొమ్ములు కూడా కలిపి మర—ఆడించవచ్చును. నారింజ, కమలాఫలాల—పిది — తోలుముక్కలు ఎండపెట్టి, వానిని దంచి పొడిచేసి దానిలో కలిపితే [illegible] కస్తూరి పసుపు ముఖా నికి వచ్చని కాంతిని ఇస్తుంది కాని, ఇది [illegible]
వన్నాళ్ళ సబ్బు వాడకూడదు. సబ్బు కూడా దాని
పాటు వాడితే, చర్మానికి ఒకవిధమైన మొద్దురం
వస్తుంది. ఈ విషయంలో జాగ్రత్త—వ
కస్తూరి పసుపు చర్మాన్ని చాలా అందంగా చేస్తుం

సబ్బులో కాస్టిక్‌సోడా ఉండడము మూల
అది చర్మాన్ని బిరుసుగా చేస్తుంది. సాధ్యమైన
వరకు దానిని వాడకుండా ఉండడము ఉత్తమమ
బిరుసు—చర్మమువాళ్ళు స్నానము అయిన వెంట
ముఖానికి, చేతులకు, పాదాలకు పల్చగా (అం
చాలా కొంచెము) వేసలిన్ రాసుకుంటే అది
నిముషాలలో ఆరిపోతుంది. తరువాత బయ
పోదల్చుకునేవాళ్ళు పొడి తువ్వాలుతో బాగా తుడు
కొని స్నో, పౌడరు రాసుకొనవచ్చును. ఇలా బిరు
చర్మం ఉన్నవాళ్ళు స్నానానికి కొంచెం ముం
కూడా కొంచెం మంచినూనె కాని, వేసలిన్
(కొబ్బరి నూనె వద్దు) రాసుకొని తరువాత స్నా
చేస్తే మంచిది. ఎవరైనా సరే, చలికాలంలో రా
పడుకోపోయేముందు ముఖానికి వేసలిన్ రా
కుని పడుకుంటే (నెయ్యి, కొబ్బరినూనె వద
ఉదయము లేవగానే చిరచిర లాడకుండా ముఖ
మన్నగా చూడడానికి అందంగా ఉంటుంది. మంద
దుకాణాలలో ఉత్త వాసలిన్ (వాసన వేసలిన్ కా
చవకగా అమ్ముతారు. జిడ్డు—చర్మము ఉన్నవా
పౌడరు రాసుకునేందుకు ముందు, పొడి తు
లుతో బాగా తుడుచుకొని పౌడరు రాసుకుం
బాగుంటుంది.

సుభద్రా సుంద

* * *

వంటచేయటంలో జాగ్రత్తలు

వనితాలోకంలో ప్రభాకృష్ణమూర్తిగారు వ్రా
"వంట చేయటంలో కొన్ని మెళుకువలు" చ
నాకు తెలిసిన జాగ్రత్తలు వ్రాస్తున్నాను.

"ఒక స్త్రీని చదివిస్తే ఒక కుటుంబా
చదివించినట్టే" అని పెద్దలు అన్నట్లు ఒక
శుచి, శుభ్రమూ కలదైతే, ఆ కుటుంబము
ఆరోగ్యానందాలతో తులతూగుతుంది. ముఖ్య
పిల్లలూ, మనం ఆరోగ్యంగా ఉండాలంటే,
గదుల్లాగే వంటిల్లు కూడా అందంగా పర్చి, చూ
వాళ్ళను ఆకర్షించేట్లు ఉంచుకోవాలి.

ఈనాడు సులువని, తొందరగా అవుతుం
స్టౌలమీదా, హీటర్లమీదా వండుతున్నారే క
వండేటప్పుడు తగిన శ్రద్ధ తీసుకోవటంలే
స్టౌలమీదా, హీటర్లమీదా వండేటప్పుడు ఏద
పొంగి పడితే అశ్రద్ధ—చేయక ఆరోజే తడిగుడ్డ
శుభ్రంగా తుడుచుకోవాలి. వారాని కోసారి స్టౌ

కిరసనాయిల్ తీసివేసి, 'హీటర్' కి 'ప్లగ్' తీసివేసి లోపల, పైనా తుడుచుకుంటే ఎన్నాళ్లైనా కొత్తవాటిల్లా ఉండటమే కాక, చాలాకాలం మన్ను తాయి.

పాలు పొంగకుండా గిన్నెలోపల పై అంచుకి చుట్టూ కాస్త "గ్లిసరిన్" రాస్తే, ఎంతసేపైనా లోపలే మరుగుతాయి. అన్నం మొదట పొంగు వచ్చినప్పుడు దింపి కలిపి మళ్లీ "స్టౌ" మీద పెడితే, పొంగు వచ్చినా పైకి రాదు. పప్పు ఉడుకు తోంటే నెయ్యి, పులుసులు; చారు ఉడుకు తోంటే నూనె కనుక వేస్తే పొంగు రావు. ఒకవేళ పొరపాటున పొంగి స్టౌలో పడి మంట లేస్తే హడావిడిగా కంగారుపడుతూ గిన్నె దింపక, "స్టౌ" ఆరిపోయాక దించుకోవాలి. "హీటర్" ఎప్పుడూ ప్లగ్ కి కాక, "ప్లగ్ స్విచ్" కి పెట్టుకొంటే, పొరపాటున పొంగినా "స్విచ్" ఆఫ్ చేయవచ్చు. అలా కాక, ప్లగ్ కే పెట్టితే మనం కంగారుగా ప్లగ్ తియ్యటంలో షాక్ కొట్టి మెయిన్ ఫ్యూజ్—కాక, ఒక్కొక్కసారి లైనే పోయే ప్రమాదాలు సంభవించవచ్చు.

అన్నంగిన్నె మీద కాని, పప్పు గిన్నె మీద కాని, కూర ముక్కలు, పులుసు ముక్కలు గిన్నెలో వేసి నీళ్లు పోసి పెడితే అన్నం, పప్పూ ఉడికేసరికి ముక్కలు కూడా ఉడుకుతాయి. కూరలు కడిగి తరుక్కోవాలి కాని, తరిగి కడిగితే విటమిన్లు నశిస్తాయి. కాకరకాయ—చేదు యిష్టంలేనివారు ముక్కలు తరిగి, ఉప్పు రాచిఉంచి పిడిస్తే పసరు పోయి చేదు తగ్గుతుంది. కాయల వలంగా వండుకోవాలంటే కొంచెం ఉప్పు, పుల్ల—మజ్జిగ వేసి ఉడకబెట్టి వార్చి కాయల్ని పిండితే చేదు తగ్గుతుంది. ఈవిధంగా పొట్లకాయ, బీరకాయ, ఉప్పు రాచి పిడిస్తే నీరు తగ్గుతుంది. దొండకాయల్ని కూడా ఉప్పు రాసి పిడిస్తే శ్లేష్మం చెయ్యవు.

వంకాయకి నూనె రాచి, చిల్లులు పొడవకుండా మంట తగ్గించి స్టౌ మీద పెడితే సన్న సెగని చక్కగా కాలుతుంది. ఇల్లాగే అరటికాయ, పెండలం కాల్చి పచ్చడి చేసుపోకోవచ్చు. అప్పడాలు, మినప రొట్టెలు మొదలైనవి కూడా సన్న సెగని మాడకుండా కాలుతాయి.

ఇది వేసంకాలం కనుక రాత్రి పాలల్లో చిటికెడు సోడా వేసి ఉంచితే ప్రొద్దుటికి విరగవు.

దంపుడు బియ్యం, రోజూ పప్పూ, వారానికి రెండుసార్లేనా ఆకుకూరలు, నెయ్యి, చిక్కటి మజ్జిగా పోసుకు—తింటే ఆరోగ్యం మహాభాగ్యమేం కాదు.

ఎంగల హేమలత కైలాసమ్ (తణుకు)

దాంపత్యజీవితంలో రాజీ

దాంపత్య జీవితములో రాజీ—పడాల్సిన బాధ్యత యే ఒక్కరిమీద ఉండదు. అది యిద్దరిమీద ఆధారపడి యుంటుంది. భర్త చీటికి మాటికి భార్యతో పోట్లాడి ఆమెను పుట్టింటికి పంపడం సత్యదూరము కాదు. ఆ దంపతులు రాజీ పడ్డపుడే వారి దాంపత్య జీవితము సాఫీగా ఏ ఒడుదుడుకులూ లేకుండా సాగిపోతుంది. ఈ వ్యాసం కనీసము కొందరి దాంపత్య జీవితాలలోనైనా మార్పు తెస్తుందని ఆశిద్దాం.

ఎస్. ఎల్. కృష్ణ (హైద్రాబాద్)

వనితా వాణి

దాంపత్య జీవితంలో భార్యాభర్తలు ఊహించుకున్న కలలు జీవితంలో పొందలేకపోవుట వాస్తవముగా వ్రాసినారు. ఈ వ్యాసము వివాహము కాని వారు వివాహము అయిన తరువాత వారి వారి లక్షణాలు చూచుకొని 'రాజీ' చేసుకొనుటకు చాల ఉపయోగం. వివాహమయి, 'రాజీ' అమలులో లేని జీవితాలు సరిచేసుకొనుట కష్టము. కలతలు ఇరువురిలోను ఏర్పడిన తరువాత మార్చుకొనుట అనేది దుర్లభము. అయినప్పటికి కళ్యాణిగారు 'కుమారి'గా ఉండి, భావి—జీవితాల గురించి ఊహించి వ్రాసినందుకు చాల సంతోషము.

కొప్పాక నూకరత్నం (మాడుగుల)

* * *

దంపతులమధ్య కలతలు రాకుండ ఉండవలెనే గాని, వచ్చినటులయిన, వారు తిరిగి ఏకమవుట కష్టము. దారినపోయేవారు తన భార్యవంక చూస్తున్నా రనుకొనే భర్త, ఆఫీసునుండి ఎందుకు ఆలస్యముగా వస్తున్నా రనుకునే భార్య ఆ పద్ధతి మానిననాడే వారి మధ్య కలతలు ఉండవు.

కె. వి. ఎస్. ఎన్. మూర్తి (చోడవరం)

* * *

'కుమారి' గొర్నేని కళ్యాణిగారు దాంపత్య జీవితపు' రాజీని గురించి వ్యాసం రాయడం ఎబ్బెట్టుగా ఉన్నది.

సి. ఎల్. ఎన్. శాస్త్రి (హైద్రాబాద్)

అందమూ—ఆకర్షణా

"అందమూ—ఆకర్షణా" వ్యాసం సి ఛాయ గారు బాగానే వ్రాశారు.

"కాని, జుట్టు పొడిపొడిగా ఉండాలంటే, నిమ్మరసంలో దువ్వెనను ముంచి దువ్వుకుంటే కాంతివంతముగా ఉంటుంది అన్నారు. కాని ఆవిధంగా చేస్తే, మా క్లాసుమేటు ఒకమ్మాయికి జుట్టు అంతా ఊడిపోతోంది. ఇట్లు ఊడిపోకుండా ఉండడానికి ఏమి చేయాలి ?

కుమారి సత్యవతి (రాజమండ్రి)

పెద్దల జోక్యము

రచయిత్రి వ్రాసినట్లు భార్య తరఫు తల్లిదండ్రులు లేవరూ కూడా ఆమె వ్రాసినంతగా ప్రతి చిన్న విషయాలలోనూ కలుగజేసుకోరు. సాధారణంగా ఆడపిల్లల తల్లిదండ్రులు అందరూ తమ కుమార్తెల శ్రేయస్సు కోరేవారే అవుతారు కాని వారి సంసారంలో కలతలు కల్గిస్తే వచ్చే నష్టం ఎవరికో వారికి తెలియదా ? అంతేకాదు; ఏ స్త్రీ అయినా తమ తల్లిదండ్రులపై అభిమానంతో తమ కష్టాలు ఏమైనా ఉంటే చెప్పుకుని ఉపశమనం పొందుతారు కాని, తల్లిదండ్రులే తమ సంసారంలో అనవసరంగా చిన్న విషయములలో కూడా కలుగజేసుకుంటే చూస్తూ ఉంటుందా?

ముఖ్యంగా ఆమె—భర్త ఎంత మంచి వ్యక్తి అయినా, అతని తల్లిదండ్రులయొక్క జోక్యమైనా సహిస్తాడు కాని, భార్యవైపువారు జోక్యం చేసుకుంటే సహించడు. ఒకవేళ అతడు కొంత ఓర్పుగా ఉన్నా, అతనివైపు వారు ఆ భార్య—తల్లిదండ్రులను బ్రతుకనిస్తారా ? ఆ జోక్యం చేసుకోవడం పురుషుని తల్లిదండ్రులకే చెల్లింది కాని, స్త్రీ—తల్లిదండ్రులకు కాదు.

ఇల్లరికం (అల్లుని) ఉంచుకునేవారెవరైనా విశాఖగారు వ్రాసినట్లు ప్రవర్తించేవారుండవచ్చును. అంతే కాని, యే ఒక్కరినో దృష్టిలో పెట్టుకుని అందరిని అటువంటివారే అని అంటే అది అసహజంగాను, విచారించతగినదిగాను అనిపిస్తుంది. శాంతి సూర్యకుమారి (ఖమ్మం)★



'వీడు పెళ్లిచేసుకుంటే మనకింత అప్పులిచ్చినా వేమిటి!'



రెండు చక్రాలు

వాకాటి పాండురంగరావు

మూర్తిగారి 'మెమో' అంటే, అందరికీ హడలే.

మూర్తిగారి మెమో అంటే ఇడ్లీల్లాకావు మరి.

అయితే.... ఆ మూర్తిగారెవరు ? ఏమా మెమోల కథ ?

మూర్తిగారంటే ఆరడుగుల ఆజానుబాహువు. అధికారమూ, గాంభీర్యమూ పోతపోసిన మూర్తి. గయ్యాళి పెళ్ళాంలా, రుసరుసలాడే గంజి(స్త్రీ బుష్ కోటుతో, మెరిసే పోత న్న బూట్లతో ఆరనిముషం ఊరికే కూచోకుండా పనిచేసే ఆఫీసు పెద్ద. నాలుగేళ్ళు మిలిటరీలో తిరిగినవాడు. తనకు నచ్చిన కన్నెను పెళ్ళాడిన ధీరుడు. ఆయన కనుబొమల ముడిస్తే, నుదుటి కుంకుమబొట్టు మూడవ కన్నవుతుంది. ఆయన నవ్వితే వెన్నెల కురుస్తుంది.

ఇక మరి మెమో అంటే ఏమిటి ? అది ఒక విధమయిన ఉత్తరం. నెలకు ఏ వందరూపాయల అద్దెకో సహనమూ, స్వాతంత్ర్యమూ, అభిమానమూ వంటి అరిషడ్వర్గాలన్నీ అమ్మేసుకున్న గుమాస్తా జాతికి దానిని గురించి చెప్పవలసిన దేమీ ఉండదు. కనుక మిగతవాళ్ళ నిమిత్తం చెప్పాలి. కానీ, ఎంత చెప్పినా, వాళ్ళకుమాత్రం దాని శక్తి (ఏది ?.... ఆ 'పవర్' ఉంది చూశారూ, అది !) అర్థంకాదు— అజ్ఞానులకు ఆత్మ, పరమాత్మల సంబంధంలాగున, అమ్మమ్మలకు అయిన్‌స్టీన్ 'రిలెటివిటీ'వలె.... కాని, 'నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు' కనక చెప్పాలి మరి.... 'మెమో' అంటే, కాస్త పెద్దజీతం— వాడెవడయినా తక్కువ జీతం వాడికి— ఇది ఇలా ఎందుకు చేశావ్, లేకపోతే అది అలా ఎందుకు చెయ్యలేదు? ఆదివారం కూడా అయిదింటికే ఆఫీసు విడిచిపెట్టడంలో నీ ఉద్దేశమేమిటి? దీపావళినాడు డ్యూటీలోకి రమ్మంటే రావేం— అని అడిగి, అలాచే సి (యు) వందుకు ఇప్పుడు ఏం చేద్దామంటావు, ఆఁ ?, ఏం చేస్తే సరిపోతుందంటావు? నీ జీతం కోసేద్దామా? ఇంక్రిమెంటు ఆపేద్దామా? అదీ ఇదీ కాకపోతే పి. సి. ఆర్‌లో (రాజాజీ కాదని మనవి) కి ఎక్కిద్దామా— అంటూ బేరాలాడే ఉత్తరం.

పై చెత్తనంతా రెండు పంక్తులలో చెప్పాము అంటే— 'మెమో' అనగా గుమాస్తాయొక్క ముసళ్ళ పండగముందు వచ్చు కాగితము— అని చెప్పొచ్చు.

నవ్వితే వెన్నెల కురిసే మూర్తి, ఇలాటి దయలేని (క్రౌర్యము నిండిన, భగవంతుని దృష్టిలో చాల చెడ్డవి అయిన— 'మెమో' లనబడే వాటిని ఇస్తాడా? ఉద్యోగధర్మము కనుక ఇవ్వక తప్పునా ? (త—ప్పదు !)

కాని,మూర్తిగారి మెమోలు, అల్లం—కషాయంలా అమ్మ తిట్లలా ఉంటాయి. వాటిలో అధికారం ఉంటుంది; క్రోధం ఉండదు. పై ఆఫీసరెవరో పిలిచి— "ఇదిగో చూడండి ! వాడు, ఆ ప్యూన్ నల్లయ్య మరీ సెంట్లూ అవీ పూసుకుని ఆ లేడి క్లర్కులవైపు తిరుగుతున్నాట్ట— కాస్త కనుక్కోండి—"అని అనేసరికి, ఏ రామారావో అయితే "ప్లీజ్ ఎక్స్‌ప్లెయిన్ విదిన్ ఫిఫ్‌టీన్ డేస్—" అని మెమో టైపు కొట్టించేసును. కాని, మూర్తి అలా చెయ్యడు. ఆ ప్యూన్‌ని పిలిపించి "ఏమోయ్ నల్లయ్యా! ఏమిటా పైలు కట్టడం.... హాంయ్!.... మూడు సార్లు పిలిస్తేనా రావడం ? ఇది ఏమిటనుకుంటున్నావ్, ఆఫీసా? అత్తారిల్లా?....జాగ్రత్త"అని హుంకరిస్తాడు. నల్లయ్య నిలువెల్ల చలి — బుట్ట నిల్చుని ఉంటాడు. వెంటనే మూర్తి కాస్త స్వరం తగ్గించి "అది కాదోయ్; ఏమిటి ఆ మాసెలూ నువ్వూను...మరీ అంత కంపుకొడితే ఎట్లా....ఆఫీసరేమనుకుంటాడనీ...." అని వాడి వీపు తట్టేవాడు.

నిజంగానే ఒకడు తప్పు చేసి, రెండుసార్లు నయంగా చెప్పినా వినకపోయాడూ — అంటే, మూడవసారి— 'మెమో' వచ్చేసిందన్నమాటే. ఇంకేముంది, ఎంతటివాడికయినా అది నారాయణాస్త్రమాయె. అది కాస్తా జరిగింతర్వాత ఆ మెమో హతుడు కళ్ళతో, నోటితో చెప్పిందంతా చలనం లేకుండా వింటాడు మూర్తిగారు. కాని, తొణకడు. అప్పుడు ఆయన— దుర్నిరీక్ష్యుడు అంటారే— అలా వుంటాడు. "నువ్వు చెప్పదలచుకున్నదేదో కాగితంమీద రాసియ్యవోయ్—" అంటాడు. మరో మాట అనడు..... కాగితంమీద సంజాయిషీ వస్తుంది. నాలుగు రోజుల తర్వాత మూర్తి హెచ్చరిస్తాడు. "ఇదిగో....ఆఫీసరుతో మాట్లాడాను. ఇది మొదటిసారి గనుక క్షమాపణ. ఇకముందు తోక కదిలెనా, కత్తెర ప్రయోగమే ! తెలిసిందా ? ఒళ్ళు దూరంగా పెట్టుకోకు—" అమ్మయ్య అని అవతలివాడు తేలికపడుతాడు. ఆ సాయంకాలం అందరూ ఇంటికి వెళ్ళిపోయాక— ఆ మెమోనూ, సంజాయిషీని కలిపి చించేసి బుట్టలో పడేస్తాడు మూర్తి. అసలు ఆఫీసరు చెవికి ఏ విషయమూ అంది ఉండదు !

మూర్తిగారంటే—నలిగి పోయిన పైలు—కవర్లు కూడా టెంచన్‌గా నిలుచుంటాయి. అంతటి 'డిసిప్లిన్' ఉంది మూర్తిలో. ఈయనే 'సిపాలో' ఉంటేనా, అన్పించేట్టు ఉంటారు.

ఇల్లాంటి మూర్తి ఇంట్లోకూడా ఇట్లాగే ఉంటారని ఆఫీసులో చాలామంది నమ్మకం. ఆ నమ్మకం—పందిరి కింద ఉన్నవాళ్ళలో క్లర్కు సుశీల ఒకావిడ. నొక్కుజుత్తుల సుశీల ఘట్టి నమ్మకం ఏమిటంటే, మూర్తిని చూసి వాళ్ళావిడ జడుసుకుంటూ ఉంటుందనిన్నీ— తత్ఫలితంగా ఆమెకు జ్వరాలూ అవీ వస్తుంటాయనిన్నీ.... కాని, సుశీల నమ్మకం నిజంకాదు. ఎందుకంటే—

* * *

"త్వరగా కానివ్వవే.... అయిదింటి ల్లా అయ్య వస్తానన్నారు" అని హెచ్చరించింది రాధమ్మ.

పనిమనిషి—పని త్వరితమయింది. రాధమ్మ మల్లిగాడికి తల దువ్వి, మొహం కడిగి, బట్టలు తొడిగింది. సీతకు జడవెయ్యడం మొదలుపెట్టింది.

సీత—జడ చాలా ఒత్తుగా పొడుగ్గా ఉంటుంది. దానికి జడవెయ్యడమంటే రాధమ్మకు చాలా ఇష్టం. తనకు పొడుగాటి జుత్తు లేదని చిన్నప్పుడు ఎంత వొచ్చుకునేదో— ! కొత్తరోజుల్లో ఆయన ఉత్తరాల్లో ఏడిపించేవారు కూడాను—" తోక పెట్టుకుంటున్నావా ?"అని. తను అప్పుడు సవరం పెట్టుకునేది. దాని కది ఎత్తిపొడువన్నమాట. ఇప్పుడు గనుక అలా అంటేనా.... అమ్మయ్యో ఆయనకు జవాబు చెప్పడమే అనిపిస్తుంది ఒక్కోసారి. ఆ గుమాస్తాలు, ప్యూన్లూ ఇంటికి వస్తారా... ఆయన పేరంటే అదేదో దేవుడిలా ఊహిస్తారు. మరి ఆయన దేవుడే కద ! ఒక్క దేవుడేమిటి— అన్నీనూ.... తలచుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది.

అనాడు తన జీవితంలోకి ఆయనంతట [illegible] వేగా అడుగిడకపోతే, తాను అనవసరంగా ఆ బి. అదీ చదివి ఏ టీచరో అయి నానా గొడవ పడు[illegible] ఉండేది. తాను టీచరవ్వాలని నాన్న కెంత ప[illegible] దలో ! ? "అది కాదమ్మాయ్ రాధా ! ఇప్పు నువ్వు చదువుతున్నది ఆరో ఫారమే కదా—" నాన్న ఏదో చెప్పబోయేసరికి అక్కయ్య చెప్పి తన తరఫున "కాదు నాన్నా ! దానికి ఆ వేలూ సంబంధమే చేసుకోవాలని ఉందిట—"అని. ఆ కూడా ఆ మాటే అన్నది.... ఇవాళ నాన్న ఇక్క వస్తే— "నువ్వు ఆ నాడు ఆ విధంగా పట్టు[illegible] డమే మంచిదయిందమ్మా—" అంటారు.

ఇంతకూ ఆ వేల్పూరు సంబంధం ఎలా [illegible] రిందో ఆలోచిస్తే, అసలు అలా జరిగిందా [illegible] స్తుంది.

ఆరోజు రైలుమీద తనూ, అక్కయ్యా, ఐ పెడన నుండి గుంటూరు వెడుతున్నారు. విజ వాడలో ఒక అబ్బాయి ఎక్కాడు. [illegible] ఎదుటివైపు కిటికీ ప్రక్కగా కూర్చున్నాడు; పే చదువుకుంటూ, సిగరెట్టు తాగుతూ, తన మిగతావాళ్ళకూ ఏమీ సంబంధంలేనట్లు, తా[illegible] దైవాంశ సంభూతుడయినట్లు కూచున్నా అయినా ఆ సిగరెట్లు ఒక్కటా రెండా, సి మెంటుల్లా చప్పరించేస్తుంటే ! రైలు పెట్టె తాము కూర్చున్న భాగం అంతా ఆ పొగే.... తాన[illegible] రెండుసార్లు దగ్గింది. అక్కయ్య, బావమా[illegible] ఏవో అంతులేని కచబుర్లలో పడ్డారు. ఆ పడక తనకు డోకొచ్చినంత పనయితే గట్టిగా, ఇ[illegible] గట్టిగా దగ్గింది. అంత గొడవ చేస్తే ఆ దై[illegible] అమ్మయ్య, కదిలింది. ఎవరో, ఎక్కడో, ద[illegible] తున్నట్లు వినిపించింది కాబోలు మహానుభావు[illegible] ఇటు చూశాడు. ఎండలో మెరుస్తున్న న[illegible] ఆ చూపు !.... ఆ ప్రవాహంలో పశ్చాత్తాపం, బ[illegible] ఇంకా ఎన్నో—

ఆ సగం కూడా కాలని సిగరెట్టుని బయ పారేశాడు అతడు— తనకోసం. 'ఛీ.... ఏం త[illegible] అది' అన్పించింది. వెంటనే, అవును, తనకోసమే అనిపించింది కూడాను.

పట్టుమని పదిహేను నిముషాలుకూడా కాకు[illegible] పేపరు చదువుతూ, చదువుతూ సిగరెట్టుపె[illegible] తీసి, ఓ సిగరెట్టు నోట్లో పెట్టుకోబోయా పుణ్యపురుషుడు. తనకు కోపమూ వచ్చింది; నవ్వు వచ్చింది. మళ్ళీ దగ్గింది. చటుక్కున నోట్[illegible] సిగరెట్టుని జేబులో పడేసుకుని తనవైపు చూసి. నవ్వాడు! ఆఁ...నవ్వారు... తనవైపు చూసి ఆయ నవ్వారు— ఎంత ధైర్యం.....

మంగళగిరిలో బండి చాలాసేపు ఆగిపో ఆయన్నడిగి పేపరు తీసుకున్నారు బావ. గుంట రులో తాము దిగేసరికి వాళ్ళిద్దరి పరిచయాల అడ్రసులు పుచ్చుకోవడందాక వచ్చాయి. ఆయ కర్నూలు వెళుతున్నారట.

పెలరోజులు తిరక్కముందే, ఆయన రా[illegible] ఉత్తరం పట్టుకుని బావ నాన్నదగ్గరకు వచ్చా[illegible] ఆయన ఇంకెవరినీ పెళ్ళిచేసుకోదలచుకోలే[illegible] స్పష్టంగా రాసేశారు.... ఎంత ఇదో ! తప్ప పె[illegible]

—41వ పేజీ చూడం[illegible]



జరిగిన కథ

బెలూన్‌లో ప్రయాణ విధానం కనిపెట్టిన ఫాన్ఎగ్‌బర్గ్, ఆయన మిత్రుడు పాల్‌టేర్ షెల్డ్, ఇతని బావమరిది మారిన్ స్వీడార్, పని మనిషి ఫిలిప్పిన్‌లు బెలూన్‌లో ధ్రువయాత్రకు బయల్దేరుతారు. గ్రీన్‌లాండ్‌కు తూర్పుగా ఉన్న ద్వీపం చేరాక ఒకరోజుపాటు నీటిమీద ప్రయాణం చేస్తారు. వారిని నీటి సింహాలు ఎదుర్కొంటాయి. వాటిని జయించారు. ఫిలిప్పిన్ ఆకాశాన్నంటే ఒక రేఖను దూర దర్శినిలో చూశాడు.

3

"ఇదే ధ్రువం! అదే భూమి ఇరుసు!" అని అరిచాడు ఫిలిప్పిన్ సంతోషంగా! "మనతడాఖా అటువంటిది! ఆహా ఎంత అందంగా ఉంది!–ఎంత పొడుగు! మన పెద్దమనుషు లేమను కుంటారు? వారంతా అక్కడ నిద్ర పోతూ ఉంటే నేనే, మొదట, దాన్ని కనిపెట్టేశా!-ఇరుసుని!–ఇంక నన్ను వేళాకోళం చెయ్యమని చూద్దాం!–"

తను సాధించిన విజయాన్ని తలుచుకుని ఫిలిప్పిన్ దూరదర్శినిలో నుంచి చూడటం ఆపలేకపోయాడు. ఎలాగయితేనేమి తన శిఖరాగ్రం మీదనుంచి దిగి బెలూన్ వద్దకి తిరిగి వెళ్ళిపోయాడు.

అందరూ నిద్రపోతూనే ఉన్నారు. వీరు లేవగానే అవసరం ఉండేవి కొన్ని అమర్చి ఫిలిప్పిన్ నేలమీదనే బెలూన్ నీడ క్రింద పడుకున్నాడు. ప్రపంచంలోకెల్లా భూమి ఇరుసు మొదట చూసిన వాడిననే గర్వంతో ఉబ్బిపోయాడు. అయినప్పటికీ, నిద్ర ఆగింది కాదు. ఫాన్ ఎగ్‌బర్గ్ మొదలయిన వారిని నిద్ర పోతున్నందుకు ఎక్కిరించిన అతనే వారికంటే గాఢనిద్రలో మునిగి పోయాడు.

* * *

ఫిలిప్పిన్ ఎంత సేపటికి కళ్లు తెరిచాడో చెప్పలేము కాని, లేచిన వెంటనే బెలూన్ పెట్టెలోపలికి వెళ్లాడు.

చాలా చురుకుగా పనిచేసుకునే

వాడిలాగ హడావిడి చెయ్యడం మొదలుపెట్టాడు. మిగతా ముగ్గురు మిత్రులు లేచి ప్రహ్లాశనాలలో మునిగి ఉన్నారు.

"ఏమిటబ్బాయ్, కాలా బాగా కాశా హా?"

"ఆహా! నేనొక అద్భుతమయిన దాన్ని ...ఎంత అద్భుతమంటే, నాకు వెయ్యి దూకాట్‌లా (నాణెములు) ఇచ్చినా దాన్ని కనిపెట్టిన గౌరవం వదులుకోను!"

"ఏమిటి! ఏమిటి పాట పాడేస్తున్నావ్?" అని అడిగాడు ఫ్రెడరిక్ ఆశ్చర్యంగా, "అంత అద్భుతమయిందేమిటి?"

"అమ్మో! మన ప్రక్కనే ఉన్న ధ్రువాన్ని చూశాడీ మొనగాడు ఫిలిప్పిక్!" అన్నాడు మారిస్ నవ్వుతూ.

మారిస్ పరిహాసంగా మాట్లాడుతాని ఫిలిప్పిన్ గంభీరమయిన స్వరంతో సమాధాన మిచ్చాడు:

"అయ్యా స్వీడార్ఫగారూ! మీరు చెప్పింది నిజమే కాని నేను కనిపెట్టిన విషయం మన యాత్ర చరిత్రలోనే అతి ముఖ్యమయినదంటే నమ్మండి!"

అతను చెప్పేది అర్థంకాక చూశారు ముగ్గురు మిత్రులూ.

"ఇంతకీ నువ్వనేదేమిటి?" అని అడిగాడు ఫ్రెడరిక్.

"నిజంగా నే ఏదో అద్భుతమయిన దాన్నే చూసివచ్చినట్లున్నాడు" అని అరిచాడు పాల్.

"ఓహో! అలాగా..." అన్నాడు మారిస్, "అర్థమయింది. నివ్వు చూసిందేమిటి? ఎలా ఉంది?"

"ఆకాశాన్నంటే బ్రహ్మాండమయిన గీత ఒకటి చూశాను అప్పుడప్పుడు ఇంద్రధనుస్సులాగ రంగులతో మెరిసిపోయిందనుకోండి! ...నా కళ్లింకా చెదిరిపోయి ఉన్నాయంటే నమ్మండి!"

మారిస్ దూరదర్శిని పట్టుకుని అవసరవసరంగా దానిలోనుంచి ధ్రువం వైపుగా చూశాడు.

కుతూహలంగా అన్ని దిక్కులూ పరిశీలించాడు. విశేషమేమీ కనిపించలేదు.

"సరిగా ఫోకస్ చెయ్యండి!" అని అరిచాడు ఫిలిప్పిన్.

మారిస్ దూరదర్శినిని ఆకాశం వైపుకి తిప్పాడు కాని వెంటనే దింపేసి దాని అద్దాలను పరీక్ష చేశాడు. అమాంతంగా విరగబడి నవ్వడం ప్రారంభించాడు. ఆపుకోకుండా అలా నవ్వే అతన్నిచూసి ఏమనుకోవాలో ఎవరికీ అర్థం కాలేదు.

"నేను చూశా!–నేనూ చూశా!" అన్నాడు నవ్వు ఆపకుండనే.

"ఏమిటోయ్! పిచ్చేమయినా ఎక్కిందా?" అన్నాడు మారిస్ విసుగుగా.

"ఆ! ధ్రువం...భూమి ఇరుసు... ఉషస్సు...ఇంద్ర ధనుస్సు, ఇంకా ఏమిటో! ఫిలిప్పిన్ పేరు చరిత్రలో శాశ్వతంగా ఉండిపోతుంది. ‹ విగ్రహాలు ప్రతిష్ఠాపిస్తారు...ఫిలి‹ చిరాయువు కాగాక!"

"అర్థమయ్యేట్లు చెప్పు..."

"అయితే, ఈ దూరద‹ లోనించి నువ్వే చూడు, నే ‹ దేమిటో అర్థమాతుంది..."

అంటూ దానిని తన బావ‹ దికి ఇచ్చాడు. అతడు దా‹ నుంచి కనిపించే గీత ఏమిటో వెం‹ అర్థం చేసుకున్నాడు.

ఫిలిప్పిన్ రాతిమీద జారి‹ నప్పుడు దూరదర్శిని క్రింద పడి‹ భూతద్దాలలో సన్నని పగులు ‹ డింది. అదే ఫిలిప్పిన్ చూసిన‹

పాల్‌కి కూడా నవ్వాగ‹ ఫాన్ఎగ్‌బర్గ్ తన మామ‹ గాంభీర్యం వదలి అతనితో కలిసి ‹ డం ప్రారంభించాడు. పాపం ‹ ప్పిన్‌కి అంతా అర్థమయిపోయి‹ సిగ్గుతో ముఖం ఎర్రబడి‹ దించేశాడు.

"సరే లెండి, యిక ఆప‹

—39 వ పేజీ చు‹



"...మా కుక్కపిల్లకింత హిందీ తప్పితే అలవాటు చెయ్యను..."

ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్‌లో ప్రకృతి విభాగాన్ని చూస్తున్న రామారావుకు హఠాత్తుగా కిలకిలా రవం విన్పించింది. సదరు కిలకిలారవం సెలయేటి గలగలలా ధ్వనించింది. కాని ఆ విభాగంలో సెలయేటిని ఎక్కడా ఎగ్జిబిట్ చేసి లేనందున ఏదో చిలుక 'కిలకిలా' మన్నదేమో అనుకున్నాడు. అలా అనుకుందామన్నా, అక్కడ రంగు రంగుల పూలను ప్రదర్శిస్తూ రకరకాల పూలమొక్కలు ఉన్నవేగాని చిలుక ఉన్నట్లు అతనికి జ్ఞప్తి లేదు. లేకపోతే రాకూడదా యేంటి ? అని సమాధాన పరుచుకున్నాడు. అప్పుడు మరి, రకరకాల పూలమొక్కల్ని పూర్తిగా చూడలేదు. అందమైన పూలమొక్కలను, ముఖ్యంగా గులాబి మొక్కల్ని చూస్తూ ఆ అమ్మాయి తిర్గ్రరగా—అనే సీతాకోకచిలుకలు — ఆనందంలో లీనమై పోయారు. రామారావు ఆ పూల ఎగ్జిబిట్ చూడటం పూర్తి అయింది. కాని, యిప్పుడు మరలా చూడాలనిపిస్తోంది. ప్రకృతిలోని అందం మానవుల్ని ఎలా బందీని చేస్తుందో యిప్పుడర్థమైంది రామారావుకు.

ఎర్ర గులాబి, తెల్ల గులాబి, ఇంకా రకరకాల గులాబులు వింత పరిమళాల్ని వెదజల్లుతున్నాయి. ఏ గులాబి ఏ జాతికి చెందినది, ఏ ప్రాంతానికి చెంది అన్నది. ఆ స్వరాన్నిబట్టి చూస్తే, పైన కిలకిలామని నవ్వింది ఈ అమ్మాయే ననిపించింది రామారావుకు.

ఆ అమ్మాయి అంత ఎత్తుగా కాకుండా, అంత లావూ కాకుండా, 14 పేర్లు బంగారు రంగులో (ఎక్కువైతే ప్రతిభాష్యం ఒప్పుకోదు గనుక) గాలిమీద ఆడుతూ (రామారావు పరిభాషలో), పల్చని శిరోజాలతో, నిడుపాటి జడతో (ఆమె తన శిరోజాలకు ఏ కంపెనీ హెయిరాయిల్ వాడుతుందో) హీరోయిన్‌లాగా ఉంది రామారావు కళ్లకు.

"ఏమిటో నీ కవిత్వం ?" వినగా ప్రశ్నించింది

రోజ్ ఈజ్ మై లైఫ్

విహారి, శాలివాహన



ప్రదర్శిస్తున్న ఆ ప్రదేశం ఏదో ఉద్యానవనములా భ్రమించి, చిలుకలు విహారార్థం వచ్చి ఉంటవనుకున్నాడు.

అలా అనుకొని తన ఊహ నిజమో కాదో తెలుసుకుందామని ప్రక్కకు తిరిగి చూశాడు. 'ఔరా ! ఎంత పొరబడ్డాను ! సీతాకోకచిలుకల్ని చిలుక అనుకొని అపచారం చేశాను. ఈ నా అపచారానికి తగిన శిక్షను ప్రసాదించమని ఆ సీతాకోకచిలుకల్ని ప్రార్థించవలసిందే' అనుకున్నాడు రామారావు.

ఆ సీతాకోకచిలుకలు, అపచారం చేసిన [illegible] ఏది, అది ఏవిధమైన పరిమళాన్నిస్తుంది మొదలగు వివరాల్ని వివరిస్తున్న టిక్కెట్లు, కార్డులు కట్టి ఉన్నాయి ప్రతి మొక్కకు. ఏ మొక్కనూ విడువకుండా, అన్నిటిని శ్రద్ధగా చూశారు ఆ అమ్మాయిలు. రామారావు డిటో.

కొంతసేపటికి ఆ అమ్మాయిలలో ఒకమ్మాయి రెండో అమ్మాయితో 'ఇక వాటిల రావే' అంది. ఆ రెండో కాస్త తన చూపుల్ని గులాబీలపై నుండి మరల్చకుండానే 'అబ్బ ఉండవే ఈ గులాబీలను [illegible] ఉండ [illegible] కళ్ళలంగా ఉండిపోతే బావుండు ననిపిస్తోంది' రెండో అమ్మాయి.

"కవిత్వం కాదే; గులాబీలంటే నాకు ప్రాణం. రోజ్ ఈజ్ మై లైఫ్" తన్మయత్వంతో అంటోంది ఆ చిలుక.

"డోంట్ బి సిల్లీ. దటీజ్ ఎట్లీస్ట్ సెన్సిటివ్‌నెస్" అంటూ, ఆ సీత రెండో చిలుక కోక కొంగును పట్టి లాక్కు వెళ్లింది. రామారావు ప్రేమారాధన లోకానికి వెళ్లిపోతున్నదే అనే విచారంతో వారు వెళ్లినవైపే చూస్తూ నిల్చుండిపోయాడు.

* * *

ఉదయం అమ్మాయిలు అనేమ ముగించుకున్న

ఇంటికి వెళ్ళి పబ్లిక్ గార్డెన్‌లో తిరిగాయాడు. పోవటం, అతని మనసు అదోలా ఉంది. 'రోజ్ ఈజ్ ఏ రోజ్' అని రెండు తూర్పుండా రాశాడు ఆఫీసు [illegible]. 'ఏమిట్రా, అంత పొడుగున డ్రాఫ్టు చేస్తున్నావ్' అన్నాడు ఓ కుశాలుడు. 'లవ్ లెటరా ?' మరో మఫ్ ప్రశ్నించాడు. రామారావు దేనికీ సమాధానం చెప్పలేదు. జవాబు చెప్పకపోగా అతను ఆ తెల్ల కాగితాన్ని మడిచి జేబులో పెట్టుకునేసరికి గుమాస్తాలకు అనుమానం ఎక్కువై రామారావు చుట్టూ మూగి 'ఏమిట్రా సంగతి' అని ప్రోత్సాహపూర్వకంగా అడిగారు; ఆ విషయమేదో తెలుసుకోంది తమ ప్రాణాలు నిలవ వన్నట్లు.

"రోజ్" అన్నాడు రామారావు పెద్ద పోజు పెట్టి.

"రోజ్ ? అంటే?" అన్నారు వారంతా ఒక్కసారి మాటో ఎంత ఐకమత్యమో చూడమన్నట్లు. 'అదంతేలెండోయ్. మీకు తెలియదు. మీ లౌకిక బాజమ్మలు' అని అనుకుని ఐదు కావటంతో బయట పడ్డాడు హీరో ......

రామారావుకి ఒకటే దిగులు పట్టుకుంది. ఆ అమ్మాయిలను—ముఖ్యంగా ఆ పొడుగు జడమ్మాయిని ఎలాగైనా కలుసుకుని ఒక 'రోజ్' ని ఆమె నిడుపాటి జడపైని శిగలో తురమాలి. అప్పుడా గులాబి నాగు పాము పడగపైని నాగమణిలా ప్రకాశిస్తుంటే, ఆ యువతి ముఖం సంతోషంతో మెరుస్తుంటే.....

రామారావు ముఖంలో గర్వం తొంగిచూసింది. కాని, ఆ అవకాశం ఎలా కలుగుతుంది అని దిగులు పట్టుకుంది. చల్లని గాలి వీస్తున్నా, అతనికి ఉక్క పోస్తున్న ట్లనిపించింది. సూర్యుడు కొండచాటున అస్తమిస్తున్నా, ప్రపంచమంతా చల్లదనా న్ననుభవిస్తున్నా, అతనికి 'వేడిమి' (!) భరించరానిదిగా ఉంది. అందుకే కాబోలు, చైనీస్ పార్కు (పబ్లిక్ గార్డెన్‌లో ఒక భాగం) లోని ఫౌంటెన్‌లు ఒక్కసారిగా జావ్వమంటూ లేగి నీటితుంపర్లని వెద జల్లుతున్నాయ్. ఒక ఫౌంటెన్‌కి ప్రక్కగా కూర్చొని కొంత ఉపశమనాన్ని పొందుతూ ఆలోచిస్తున్నాడు రామారావు.

ఇంతలో ఒక మెరుపు మెరిసింది; లేక అలా భ్రమించాడు రామారావు. తన కళ్ళని తనే నమ్మలేక పోయాడు. ఎట్టెదుట ఆ అమ్మాయి నిల్చుని ఉంది. 'రోజ్ ఈజ్ మై లైఫ్'అనుకున్నాడు రామారావు. విన్నటికంటే ఈరోజు ఈ అమ్మాయి చాలా అందంగా ఉంది' అనుకున్నాడు. ఆ అమ్మాయి ప్రక్కన రెండో అమ్మాయి లేదు కాబట్టి నాయిక కుండవలసిన లక్షణాలన్నీ ఆ అమ్మాయిలో గోచరించినయి రామారావుకు. 'నే నొక చిత్రకారుడనైతే బాగుండును. ఈ చిలుక, అయామ్ సారి, ఈ అలివేణి చిత్తరువును ఉన్నదున్నట్లు అభిలషించుకొని హృదయంలో దాచుకొందును; లేక నే నొక కవినైతే బాగుండు; ఈ వనిత అందంపై నాలుగు కందాలు రాసి, గానం చేసుకుందును' అనుకున్నాడు రామారావు.

ఒక పరాయి పురుషవ్యక్తి పట్టిగ్గా తనవేపు అదే పనిగా చూస్తున్నాడని గమనించిన ఆ అమ్మాయి సిగ్గుపడి, నొసలు చిట్లించి గాభరాగా తన పైటను సర్దుకుని వడివడిగా మరోవేపు వెళ్ళింది విసురుగా. ఆ విసురుకు ఆమె శిగలోని గులాబి నిలువలేక క్రిందపడింది.

రామారావుకు మెరపులా ఒక ఆలోచన తట్టింది. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని [illegible] కున్నాడు. జారిన గులాబిని తీసుకువెళ్ళి 'ఏమండి! మీ తలలోని గులాబి జారిపోయింది; ఇదిగో!'' అని ఆమె కిస్తే అసలే గులాబీలంటే ప్రాణసమమైన ఆ అమ్మాయి ఎంత ఆనందిస్తుంది ! అప్పుడా అమ్మాయి 'థాంక్స్' అనేసి, మీ పేరేమిటి ? ఉద్యోగం చేస్తున్నారా? అని ప్రశ్నిస్తే, తను జవాబు చెప్తే .... అలా అలా స్నేహలత చిగురిస్తే, ఆ స్నేహం ప్రేమగా మారితే కథల్లోలాగ !

ఇలా ఆలోచించుకున్న రామారావు రెండంగల్లో ఆ గులాబిపువ్వు పడిఉన్న చోటుకి వెళ్ళాడు. ఎవరైనా చూస్తున్నారేమోనని ఒక్కసారి చుట్టుప్రక్కల చూశాడు. ఎవ్వరూ చూడటంలేదు. ఎవరి కబుర్లలో వాళ్ళు లీనమైపోయి ఉన్నారు. కాని, ఆ అమ్మాయి మాత్రం ఇటువేపు చూస్తూనే ఉంది. రామారావుని చూసి చిరునవ్వు నవ్వినట్లయింది. రామారావు వంగి పూవుని అందుకోబోయాడు. కాని, విధి బలవత్తరమైంది. తా నొకటి తలచిన, దైవం మరొకటి (విరుద్ధంగా) తలచును (వగైరా) విసురుగా వీచిన గాలి కెరటానికి ఆ పూవు ఎగిరి ఫౌంటెన్‌లోని నీటిలో పడిపోయింది. రామారావు ప్రాణం ఉసూరుమంది. చేతికందిన బంగినపల్లి మామిడిపండు చిటారు కొమ్మకు ఎగసినట్లయింది. 'నే నిప్పుడు ఆమె వద్దకు ఏ ముఖం పెట్టుకుని వెళ్ళేది ? గులాబిని నీటిలో పడకుండా పట్టుకోలేని నా అసమర్థతను ఆమె క్షమిస్తుందా' అని వాపోయాడు. అందుకని ఇక ఆమెవేపు కూడ కన్నెత్తి చూడలేకపోయాడు.

కాని, మరో చక్కటి ఉపాయం తట్టింది రామారావుకి. పబ్లిక్ గార్డెన్‌లోనే రోజ్ గార్డెన్ ఉంది. అక్కడికి వెళ్ళి ఒక్క తాజా రోజ్‌ని కోసుకు వచ్చి, ఆమెకిస్తే ? 'వండ్రఫుల్' అనుకుని తన ఆలోచనకు, తన సమయస్ఫూర్తికి తనే 'ఒరే రామారావ్ ఏమి బుర్రరా నీది' అని అభినందించుకున్నాడు.

గులాబి తోటలో ఒక మేలి రకం గులాబిపువ్వును కోస్తున్న రామారావుకు 'ఏయ్' అనే కేక విన్పించింది. ఎవర్నో లెమ్మనుకుని నింపాదిగా పూవుని జేబులో వేసుకుని విజయగర్వంతో వెళ్ళబోతూ ఒకసారి వెనక్కు చూచిన రామారావు 400 వోల్టుల షాక్ తిన్నాడు. తోటమాలి తనవేపు పరుగెత్తుకు వస్తున్నాడు. అనవసరంగా అతనితో ఘర్షణ పడటం ఇష్టంలేని రామారావు పరుగు లంకించుకున్నాడు. రామారావు ముందు, తోటమాలి వెనుక పరుగు పందెం వేసుకుని పబ్లిక్ గార్డెన్‌కు లోపలి అంచునే ప్రదక్షిణం చేశారు. రామారావు గార్డెన్ వదిలి బయట కెళ్ళేవరకూ వెంట తరుముతూనే ఉన్నాడు తోటమాలి.

ఆ రాత్రి అతనికి నిద్ర—పట్టలేదు. కన్ను మూస్తే, పొడుగు జడమ్మాయి పొక్షాత్కరిస్తోంది. రోజ్ ఈజ్ మై లైఫ్, అని చెవులలో మార్మోగుతోంది ఓ స్వరం. 'ఎందువలన' అని ప్రశ్నించుకున్నాడు. 'అనుమానంలేదు; నే నా అమ్మాయిని ప్రేమిస్తున్నా' ననుకున్నాడు సమాధానంగా. 'కాని పేరు కూడా తెలీకుండా ప్రేమించటం ఎలా' అని ప్రశ్నించుకున్నాడు. వెంటనే ఇండియన్ లవ్‌కోడ్ ఫలానా సెక్షన్ ప్రకారం పేరు తెలియకపోయినా ప్రేమించవచ్చు తప్పులేదు అని సమాధాన పరుచు [illegible] ఆమె పేరు, అడ్రసు వగైరాలు సంపాదించాలి అని అనుకుని పడుకున్నాడు.

మర్నాడు మామూలుగా పబ్లిక్ గార్డెన్ వెళ్ళి మామూలుచోట కూర్చున్నాడు రామారావు. ఆ అమ్మాయి వచ్చింది. కాని, ఎక్కువసేపు ఉం[illegible]కుండానే వెళ్ళిపోయింది. రామారావు పిల్లి[illegible] (పిల్లి అనే మాట డేమేజింగ్‌గా ఉంటే, డిటెక్టి[illegible]లాగా) నడుస్తూ ఆమె ననుసరించాడు.

నడిచి నడిచి ఆ అమ్మాయి ఒక ఇంట్లో[illegible] వెళ్ళింది. ఆమె వెళ్ళిన యింటివేపు చూస్తూ నిల్చుండిపోయాడు రామారావు. 'ఎం. భూపతి[illegible]' అని ఆ యింటికి బోర్డు కట్టి ఉంది. మొద[illegible] ఆ బోర్డుని చూచి 'కుక్క ఉంది జాగ్రత్త' బోర్డేమో ననుకున్నాడు. కాని, దగ్గరకు వె[illegible] చూచి తనని తాను సరిదిద్దుకున్నాడు. ఈ పే[illegible] ఎక్కడో తగిలిందే అని ఆలోచించాడు మదు[illegible] వేలు పెట్టుకుని. అంతలోనే 'ఎక్కడో ఆఫీ[illegible] కరెస్పాండెన్సులో తగిలివుంటుంది. ఎన్ని పేర్లు తగలటంలేదు ? అసలే మాది పబ్లిక్‌తో సంబంధించిన ఆఫీసు' అనుకున్నాడు.

లోపల వరండాలో లైటు వేసిఉంది. ఎవరో కూర్చుని ఉన్నట్లున్నారు. కొంచెంసేపటికి 'పిలా' అనే పిలుపు వినిపించింది రామారావుకు. [illegible]ల్నుండి పొడుగు—జడమ్మాయి వరండాలో [illegible] ఆ వ్యక్తి కెదురుగా కుర్చీలో కూర్చుంది. అ[illegible]దర్థమైంది రామారావుకు ఆ అమ్మాయి పే[illegible] పిలా అని,ఆ వ్యక్తి పిలా—తండ్రి అయిఉంటాడ[illegible]

గేటువద్ద నిలబడి లోపలి వ్యవస్థల్ని, పరిసరా[illegible] గమనిస్తున్న రామారావుకు హఠాత్తుగా 'గే[illegible] చప్పుడు వినిపించి ఉలిక్కిపడ్డాడు. ఎవరో [illegible] నడి వయసు స్త్రీ బయటికి వచ్చి రామారావు[illegible] చూసి 'ఏయ్ ఎవరు నీవు' అని గద్దించి[illegible] రామారావు జవాబు చెప్పకుండానే ధైర్యంగా [illegible]బడి ఆ స్త్రీని పరీక్షగా చూశాడు. సందేహ[illegible] లేదు; ఈ ఇంటి పనిమనిషి అయిఉంటుం[illegible] ఈవిడ ద్వారానే మరికొంత ఇన్‌ఫర్మేషన్ లాగాల[illegible] నిశ్చయించుకున్నాడు.

'భూపతిగా రిల్లు యిదేనా ?' హుందాగా ప్రశ్నించాడు.

'ఊఁ' అంది పనిమనిషి.

"పిలా ఉందా ?"

"పిలా ? ఆఁ, పిలా ఉంది."

"ఈ ఇంట్లో ఇంకెవరెవ రున్నారు? [illegible] చేస్తుంటారు?" డిటెక్టివ్ పోజులో ప్రశ్నించా[illegible]

"ఆ సంగతులన్నీ నీ కెందుకు. అసలు నువె[illegible]వరు ?"

'ఛ. ఛ. ఏమిటీ అసభ్యపు ప్రవర్తన. ఈ [illegible] మనుష్యులకు మర్యాదంటూ తెలియదేమో. లేక[illegible] నన్ను పట్టుకుని—ఏదీ, ఈ యింటికి కాబో[illegible] అల్లుణ్ణి పట్టుకొని (అంటే చేత్తో పట్టుకో[illegible] కాదులెండి) ఏకవచన ప్రయోగం చేస్తుందా' [illegible] అనుకుని 'సర్లే కానీ, కాలం కలిసిరానప్పుడు ఎన్నె[illegible] పడాలి. రేపు పిలాతో నా మేరేజి అయింతర్వా[illegible] ఈ మనిషిని డిస్మిస్ ......

35-వ పేజీ చూడం[illegible]

గ్రహస్థితి

మేష వృషభాలలో సూర్యుడు, వృషభంలో బుధుడు కర్కాటకంలో అంగారక రాహువులు; మకరంలో శని కేతువులు; మీనములో గురువు; మీన మేషాలలో శుక్రుడు; వృశ్చిక ధనుర్మకర కుంభాలలో చంద్రుడు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మీ బాధ్యతలను మీరే నెరవేర్చుకొనగల స్థితిలో ఉంటారు. మిత్రుల సలహా మీకు బాగా లాభిస్తుంది. ఈ వారం మీరు నిర్వహించు కార్యకలాపాలలో దుబారా పెరుగుతుంది. ధైర్యము, ఉత్సాహము బాగుంటవి. తరచు అనారోగ్య సూచనలు కనుపిస్తూ ఉంటవి. మీ ప్రసంగాలలో తలవని తలంపుగా పొరపాట్లు దొర్లగల అవకాశా లున్నవి. అధికారులను కలుసుకోవటం, క్రొత్త వ్యాపారాలు ఆరంభించటం మొదలయిన ప్రయత్నాలు అనుకూలిస్తావి. స్థిరాస్తులమీద ధనం వినియోగించు సందర్భాలలో ముందు యోచన అవసరం. నిర్లక్ష్యంగా అప్పులు చేయుతగిన సమయం కాదు. 10, 11 తేదులలో మానసిక ఆందోళన, అనారోగ్యం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)


ఈ వారం మొత్తంమీద చాలా మంచి సమయం అని చెప్పవచ్చు. ఉద్యోగరీత్యా గౌరవం లభిస్తుంది. మొదట భారంగా తోచిన పనులు చాలా సులభంగా నెరవేరుతవి. ఎప్పటికప్పుడు ముందు ఖర్చు చేస్తూ, తరువాత ధనం సేకరించుకోవలసి ఉంటుంది. బంధుమిత్రులతో కలహ సూచనలు కనుపించి చల్లగా సమసిపోతవి. మీమీద ఉన్న బాధ్యతలను స్వయంగా చూచుకొనటానికి అవకాశం ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాలలో దుడుకుగా ప్రసంగించేవారితో వ్యవహరించవలసి వస్తుంది తగు జాగ్రత్తలో ఉండటం అవసరం. కుటుంబంలో ప్రశాంతంగా జరుగుతుంది. క్రొత్తవారిని నమ్మి ధనం గాని, ముఖ్యమైన రికార్డు గాని చేతికి ఈయవద్దు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

అప్పుడప్పుడు సందేహాలకు గురి అవుతూ ఉంటారు. ఈ సమయంలో పట్టుదలకన్నా కార్యం సాధించుకొనటం అవసరం. ప్రయాణ సూచన లున్నవి. మంచి మాటలతో మిమ్ములను మోసగించటానికి ప్రయత్నించేవారుంటారు ప్రస్తుతం ఖర్చులకు తగినంత ఆదాయం ఉండకపోవచ్చు. ఇతరుల కార్యభారం పెరుగుతుంది. వ్యవహారాలలో ప్రత్యక్షంగా అపకారం కలుగదు. కాని సుఖము, సంతృప్తి కనుపించవు. శుభ పుణ్యకార్య ప్రయత్నాలు చురుకుగా కలిసి రాగల అవకాశాలు తక్కువ. పైత్య, ఉష్ణ ప్రకోపాలవల్ల అనారోగ్యం చేస్తుంది. స్వల్ప విషయాలలో కూడా ఉద్రేకము, ఆదుర్దా కలుగుతుంటవి. 12, 13 తేదులలో సంతోష వార్తలు, ధనలాభం.



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

10-5-1963 శుక్రవారము మొదలు

16-5-1963 గురువారము వరకు

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

బాధలను స్వగతంలో ఇముడ్చుకొంటూ, పైకి గౌరవంగా కనుపించవలసిన సమయం. రావలసిన ధనం సమయంలో రాదు. వృత్తిలో శ్రమ పెరుగతుంది. కాని, అనుకున్నంత ఉపయోగం ఉండదు. సంఘంలో కీర్తి బాగుంటుంది. లోగడ మీరు చేసిన కార్యకలాపాలు క్రమక్రమముగా ఫలితానికి వస్తావి. వృత్తి వ్యాపారాలలో తగిన మనుష్యుల సలహా లభిస్తుంది. అగ్ని, యంత్రములు—వీటికి సంబంధించిన పనులలో చాలా జాగ్రత్తగా ఉండండి. స్వల్ప విషయాన్ని కూడా పెంచి, కలహాలకు దిగేవారు ఉంటారు. అధికారులవల్ల జరుగవలసిన పనులు సుముఖంగా కనుపించవు. ఈ సమయంలో ఏ వ్యవహారమైనా విసుగుచెందకుండా ప్రయత్నించవలసి ఉంటుంది.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం గ్రహస్థితి బాగున్నది. మీ వృత్తి ఉద్యోగాలలో గౌరవప్రదంగా ఉంటుంది. ఇంతకు ముందు ఏర్పడిన ఆర్థిక చిక్కులు క్రమంగా తీరిపోతవి. ఇతరుల పొరపాటను చూచీ చూడనట్లు మీ పనులను జరుపుకొన గలుగుతారు. కుటుంబలోనివారి ఆరోగ్యం బాగుండదు. ప్రసంగాలలో మిమ్ములను సందిగ్ధావస్థలో పెట్టేవా రుంటారు. స్వయంగా మీ శక్తిని వినియోగించి గౌరవంగా ముందుకు పోగలుగుతారు. కుటుంబంలో శుభ కార్యాలు కలసివస్తావి. తలవని తలంపుగా ధనం లభిస్తుంది. ముందు వివరాలు తెలుసుకొనకుండా స్నేహితులను నమ్మి శ్రమ, ధన—వ్యయం పైన వేసుకుంటారు.

—ఈ వారము ధరలు—

కందులు, పెసలు—వీటి ధర కొద్దిగా తగ్గుతుంది. రంగుల ధరలలో పెరుగుదల కనిపిస్తుంది. నూలు ధరలో మార్పు కనుపించదు ప్రత్తి ధరలో కొద్ది తేజీ వస్తుంది. నూవుల, నూవులనూనె ధరలలో మందీ వస్తుంది.

* * *

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

ఎంతో శ్రమపడితే గాని, ఒక పని పూర్తికాదు. మీ ప్రయత్నం వృథా కాదు. ముందు గౌరవించిన వారు శత్రువర్గంలో నిలుస్తారు. ముందు కొంత ఆలస్యం జరిగినా, ధన సహాయం లభిస్తుంది. దూరప్రయాణం చేయవలసివస్తుంది. ఒక విధంగా మనస్సుకు బాధ కలిగినా, మెల్లగా చిక్కులను తప్పించుకొన గలుగుతారు. దేహ బాధలు క్రమంగా తగ్గుతవి. మీ బుది—బలము, శ్రమ ఇతరుల నిమిత్తం వినియోగించ గలుగుతారు. వ్యాపార వ్యవహారాలలో పొరపాటు రాకుండా సమర్థించుకొంటారు. ఇంతకుముందు అప్పులందిన వారు మిమ్ములను నొప్పించటం జరుగుతుంది. ఏ విషయంలోను తొణకకుండా మీ బాధ్యతలను నెరవేర్చుకొనటం అవసరం.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ సమయంలో మీరు ఉత్సాహంగా మాట్లాడినా, ఇతరుల దృష్టిలో అర్థం వేరుగా ఉంటుంది. మీవలన కార్య సాధించుకుని విరోధమాటంగా మాట్లాడేవారుంటారు. మీ ఆరోగ్యం కూడా సరిగా ఉండదు. కుటుంబంలో తలపెట్టిన పనులు కొంతవరకు సాగుతవి. ఆదాయం బాగుంటుంది. కాని, ఖర్చులను భరించటం కష్టంగా తోస్తుంది. కోర్టు కచేరీలలో మానసికంగాను, శారీరకంగాను శ్రమ పెరుగుతుంది. మీ కార్యక్రమాలలో ప్రత్యక్షంగా అనుకూల దోరణి కనుపించదు. దైవికంగా, కలిగే మార్పుల మీ గౌరవాన్ని కాపాడుతవి. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. ఆస్తివృది ప్రయత్నాలు కలిసి వస్తావి. అధికారులవల్ల కావలసిన పనులు కఠినంగా తోస్తావి. 14, 15 లలో కష్టవార్తలు, అనారోగ్యం.

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం. అనూరాధ, జ్యేష్ఠ.)

ఏ పని చేసినా లాభకరంగా ఉంటుంది. సంఘంలో మీరు పదిమందికీ ఉపయోగించవలసిన సమయం. అయితే కొంతమంది మీమీద కినుక వహిస్తారు. గౌరవము, ఆదాయము—ఈ విషయాలలో లోపం ఉండదు. పైకి కారణం కనుపించని దేహబాధలు వస్తూ, పోతూ ఉంటవి. కుటుంబంలో అందరి దృష్టి ఒకే మార్గంలో ఉండటం వల్ల ఆరంభించిన పనులు త్వరగా తెముులుతవి. తలవని తలంపుగా ఖర్చులు పెరుగుతవి. ప్రతి చిన్న విషయంలోను ఇతరులమీద ఆధారపడటం తగ్గిపోతుంది. ఇతరుల మనస్సుకు బాధ కలుగకుండా మాట్లాడవలసిన సమయం. వృత్తి వ్యాపారాదులలో విశ్రాంతి అనేది ఉండదు. అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి. సాహసంతో ధనం వినియోగించవలసి ఉంటుంది.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

చిక్కులనుంచి బయట పడుతున్నామనే భావం తోస్తుంది. ఒకేసారి పట్టుపట్టకుండా అవకాశం దొరికినంతవరకు వినియోగించుకొన గలుగుతారు. సాధారణంగా వృత్తిలో పోటీ, చిక్కులూ తొలగిపోతవి. మీ ప్రయత్నాలకు ఇతరుల సహకారం లభిస్తుంది. ప్రయాణం చేయవలసివస్తుంది. వ్యాపారం మొదలయిన వాటిమీద పెట్టుబడులు మితిమీరకుండా చూచుకొనండి. మీ ఆరోగ్యం బాగుంటుంది. వారం రెండవ భాగంలో కష్టవార్తలు తెలుస్తవి. కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి. ఒకటి రెండు చిన్న పనలలో ఇతరులవల్ల మోసం జరుగుతుంది. క్రొత్త మనుష్యులతో స్నేహం ఏర్పడుతుంది. మొత్తంమీద ఈ వారంలో మీ పనులలో పెద్ద ఆడంబరం కనుపించకపోయినా లోపం లేకుండా నెరవేరుతవి. 10, 11 తేదీలలో ధనలాభం.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఈ వారంలో పనుల తీరు ఎక్కడి కక్కడ మీరు సరిపెట్టుకున్నట్లే ఉంటుంది. డబ్బు విషయంలో ధారాళంగా వినియోగించుకొనటానికి అవకాశం ఉండదు. వృత్తిలో తోటివారి సహాయం లభిస్తుంది. మీ ఆరోగ్యం గతవారంకన్నా మేలుగా ఉంటుంది. కార్యభారం తగ్గుతుంది. గౌరవం మాట ఎలా ఉన్నా, ఇతరుల తగాదాలలో తల దూర్చవలసిన అవసరం కలుగకుండా చూచుకొనండి. దూరమందున్న బంధుమిత్రులు మిమ్ములను గురించి అసూయగా మాటాడ తగిన సమయం. ధనాదాయం మామూలుగా ఉంటుంది. ఆహార విహారాలలో జాగ్రత్తగా ఉండండి. కుటుంబంలోనివారు పరిస్థితులను గ్రహించక పోవటంవల్ల అభిప్రాయ భేదాలు వస్తూ ఉంటవి.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీ కోరికలు సకాలంలో ఫలించగల సమయం. సమయానికి తగిన ఆలోచన వస్తుంది. మీరు ఎంత త్వరగా బయటపడదా మనుకున్నా, పనులు పెరుగుతూంటవి. మనస్సు ఒప్పుకొనకపోయిన సరంకొద్దీ సాహసం చేయవలసివస్తుంది. దైవానుగ్రహంవల్ల మీ ప్రక్కనే జయం తుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం కనుపించినా, క్రమక్రమంగా ఉపశమనం తుంది. వ్యవహార కార్యాలలో ముందు జ ప్రతి చిన్న విషయము జ్ఞాపక ముంచుకొ అవసరం ఎక్కువ అవుతుంది. ఎంత కా ఉన్నా, ఉత్సాహము, మనశ్శాంతి బాగుంట స్సులు కలసిపోగలవారి సహవాసం లభిస్తుం కార్యాలు సుఖంగా సాగుతవి. 15, 1 ఖర్చులు, సంచారం.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రే

పైకి హంగులు అన్నీ బాగానే ఉంట స్సులో మాత్రం అసంతృప్తి వెలరేగుతూ ఉం అధికారుల మాట, మంచితనము, తో గౌరవము బాంటువి. శారీరకంగా శ్రమ ఆర్థికంగా చెప్పుకోగిన ప్రయోజనం చదు. మీరు ఎదురుచూస్తున్న వార్తలు అవుతవి. ఒకానొక సమయంలో అవకాశం సాహసం చేయలేకపోతారు. వ్యవహార లలో విముక్తికి మార్గం కనుపిస్తుంది. బంలో సంతోషం, సుఖం లభిస్తవి. కుండా అనారోగ్య సూచనలు కనుపించి అవుతవి. ధనవ్యయం శక్తికి మించకుండా కొనండి. మంచి మాటలతో మీ మనస్సు గించి, సహాయం పొందటానికి చూచేవారు



దొంగ బంగారం వ్యాపారి

రోనాల్డ్ బ్రూకర్

5

పప్రాణం. కరాచీ కోర్టు బోనులో నుంచున్న నేను ఈ శిక్షనే ఎదురు చూస్తున్నాను. దొంగ బంగారం వ్యాపారం చేసేవాళ్ళందరినీ బెదిరించటానికి నన్నూ, నా తోడి బందీలను ఉరితీస్తారా ?

నేరస్థుడినేనని కోర్టువారు నిశ్చయించారు. శిక్ష ఇంకా విధించలేదు కాని భయంతో నా నోరు ఎండిపోయింది. పాకిస్తాన్ మిలిటరీ పరిపాలన క్రింద ఉంది. ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో చెప్పలేము ! కరాచీ జయిలులో గడిపిన ఏడువారాల లోనూ నా విధి ఎలా ఉంటుందో, అనే ధ్యాస తప్ప వేరే లేదు నాకు. ఉరికంబం నా కళ్ళకు కట్టినట్లయింది.

''ఈ కోర్టువారు విధించే శిక్ష—'' అనే మాటలు వింటున్న నేను బెదిరిపోయాను.

కాని కోర్టు అధికారి, (మిలిటరీకోర్టు కాబట్టి జడ్జిబదులు ఇతను), మాట్లాడటం ముగించేసరికి నా చెవులని నేనే నమ్మలేకపోయాను.

నాకు సుమారు 4000 రూ.లు జరిమానా వేశారు. అది కట్టకపోతే మరి మూడునెలలు కారాగృహంలో గడపాలి.

తక్కిన స్టువర్డులు అంత అదృష్టవంతులు కారు, పాపం.

ఒకడు ఏడు నెలలు జయిలులో గడపవలసి వచ్చింది. మిగతా ఇద్దరికీ చెరి అయిదు సంవత్సరాల శిక్షా విధించారు. వారు బంగారంతో పట్టుపడ్డారు!

జరిమానా చెల్లించటమా వద్దా ?

ఒక వారంక్రింద అయితే మాట్లాడకుండా 'ఫయిన్' కట్టేసేవాడిని. ఆ కరాచీ జెయిలు అంత భయంకరమయిన చోటు.

కాని అంతకి రెండురోజుల క్రితం నాకు ఒక చిన్న రహస్యం తెలిసింది — పాకిస్తాన్ కారాగారాలలో లంచగొండితనం ఎక్కువ.

ఒక కట్ట బీడీలకోసం పాకిస్తానీ వార్డర్లు పడని అవస్థ అంటూ ఉండదు.

అందుకనే, జరిమానా బదులు జయిలే మంచిదని తీర్మానించుకున్నాను.

బ్రిటన్‌లో నా స్నేహితులు కొందరు నా మీద జాలిపడ్డారు కాని వారి జాలి దండుగ చేసుకున్నారు.

నిర్బంధాలు కొన్ని ఉన్నాయన్నమాటే కాని లంచాల రహస్యం తెలిసినవారికి కరాచీ జయిలు ఒక రకమయిన క్లబ్‌గా మారిపోతుంది !

సాయంత్రం తలుపులు మూయ్యడం 'మర్చిపోయేవారు.' మేమందరం తక్కిన ఖయిదీలను చూడటానికి పోయేవారం.

వ్యాపారం జరిగేది. చీట్లపేక క్లబ్‌లు వెల్లివిరిసేవి. చివరికి గుర్రపు పందేలలో పాల్గొనే అవకాశాలు కూడా ఉండేవి.

అయితే, నా శిక్ష తీవ్రత జయిలు బయటికి వచ్చినప్పుడు కాని తెలియలేదు. నాగరిక ప్రపంచం దృష్టిలో నేనెంత హీనుడిని అయిపోయానో అప్పటికిగాని నేను గ్రహించలేకపోయాను.

విడుదల అవగానే ఒక బి. ఓ.ఎ. సి. అధికారి వచ్చి బ్రిటన్‌కి వెళ్ళే విమానంలో ఎక్కించాడు. అంతర్జాతీయ చట్టం ప్రకారం విమానం కంపెనీలకి ఈ బాధ్యత ఉంటుంది. అయితే ఆ ప్రయాణం ఎంత ఘోరమయినదో చెప్పలేను. అందరూ నన్నే అసహ్యించుకుంటున్నట్లనిపించింది.

నన్ను విమానం ఎక్కించిన అధికారి కళ్ళలో అవజ్ఞ.

విమానం ఉద్యోగుల ముభావం.

లండన్‌లో దిగగానే నాకు 'వీడ్కోలు' ఇచ్చిన అధికారుల అసహ్యం.

వారందరికీ నేను ద్రోహం చేశానని తెలుసుకున్నాను. ఇక మళ్లీ వారికి నా మీద సదభిప్రాయం కలుగదని గ్రహించాను.

హావున్‌స్లోలో చిన్నపిల్లవాడిగా ఉన్నప్పుడు మా ఇంటిమీదనుంచి ఎగిరి వెళ్ళే విమానాలలో ఉద్యోగం కోసం కలలు కనేవాడిని.

1953లో నా కలలు నిజమయ్యాయి. క్రమంగా చీఫ్ స్టువర్డ్‌ని అయ్యాను. ప్రపంచమంతా తిరిగాను.

ఇప్పుడో ? దురాశకి లోనయి అన్నీ పాడు చేసుకున్నాను.

నాలాగే 70 మంది బి. ఓ. ఎ. సి ఉద్యోగులు పట్టుబడ్డారు ఇండియా, పాకిస్తాన్‌లలో.

వారందరూ అంతర్జాతీయ దొంగబంగారం రవాణా ముఠా నాయకుల చేతులలో కీలుబొమ్మలు. ఈ ముఠావారు దేనికీ వెనుదియ్యరు; హ... అయినా సరే.

అయితే, దొంగబంగారం రవాణా ఆగిపోయిందనుకోకండి. బంగారం మీద మోజు తగ్గే వరకు తగ్గదు. ముఠానాయకులు జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు.

ఇటీవల కొంతకాలం క్రితంవరకూ హాంకాంగ్‌లో వాన్‌ఫెంగ్‌లూ అనే చైనీయుడు పె... మొత్తంమీద దొంగబంగారం రవాణా చేసేవాడు. నాకు తెలిసినంతవరకూ అతన్ని ఎవరూ చూడను కూడా లేదు. అతని పేరు మాత్రం అందరికీ తెలియును.


చివరికి పోలీసువారి బాధపడలేక బేయిరూట్ వలస వెళ్లి అక్కడ 'బాప్'కి భాగస్థుడయ్యాడు.


పోలీసువారికి 'బాప్'ని గురించి నాకు తెలిసిందంతా చెప్పాను. అది నా కనీస కర్తవ్యం.

కాని యింకొకటికూడా మిగిలిపోయింది.

బ్రిటిష్ విమానాలలో కాని, నావలలో పని చేసే ప్రతివ్యక్తికీ చెపుతున్నాను — 'బంగారం జోలికి పోకండి !

దొంగ బంగారం వ్యాపారం సరదాగానే ఉన్నట్లు ఉంటుంది కాని బంగారం జోలికి వెళ్లిన వారందరికీ నాశనం అవక తప్పదు.





తెరమీద తెరవెనుక

వీరాజీ

"సావిత్రి ఉంటే ఔచిత్యమెరిగిన నటన, సందర్భమెరిగి భావ ప్రకటనా ఆ చిత్రానికి ప్రత్యేకతలై ఉంటాయని చాలామంది నమ్ముతారు.

"అందమైన కళ్ళు విజయవంతమైన నటన" సావిత్రి సొంతం.



అదృష్టం కొక్కెలు కట్టుకుని అజ్ఞాతంగా ఎక్కడికో వెళ్ళి దాగా పథంమీద పడిలేచిన కథ కాదు 'సావిత్రి'ది. కష్టార్జితం; కృషి చేసి శ్రమపడి సాధించిన 'యశస్సు' ఆమె 'కెరీర్'! 'సంసారం' నాటి ఫెయిల్యూర్ ఒక పెద్ద "స్లిప్పింగ్ బ్లాక్" అయితే జీవితానంలోని 'సక్సెస్' ఒక గొప్ప మలుపు.

ఆమె ప్రతిభకు నూటికి పైగా ... చిత్రాలూ—అవి బాక్సాఫీసు దగ్గర సాధించిన విజయాలూ ఉన్నాయి. ఆ శత 'భక్త' చిత్రయాత్రలో ఆమె ప్రవేశం ఉన్న మూలగొన్నది. ... చిత్రాలూ అందుకున్నది. అదే సమయంలో జీవితం ఒక "విజయ యాత్ర"గా పేర్కొనగల కొన్ని సంఘటనలు వ్యక్తిగతంగానూ, సృష్టి కీర్తినీ కూడా పొందగలిగిన ఆమె సావిత్రి.


తెలుగూ - తమిళం

తమిళంలో కూడా తెలుగు కెరీర్‌కు సరిపోయే వంగావే లేదా యింకొంచెం ఘోరంగాను, ఎక్కువగాను ఆమె విజయ సోపానం అధిరోహించింది.

నూరు రోజుల బయస్కోపు పూలు ఇటు తెలుగులోను, అటు తమిళంలోనూ 'ఢంకా బజాయించినా' తీరుగా పోయినది — ఆ మాట ఓయాళ్ళో దాని ప్రకృతి ఎన్నో ఉన్నాయి. ఇల్లాంటి దినం. ఇల్లు కట్టుకున్నదామె.

31 వ పేజీ చూడండి

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



తెరమీద - తెరవెనుక

29 వ పేజీ నుంచి

తెనుగు వాళ్లు సావిత్రి అనీ, తమిళులు సావిత్రీగణేశన్ అని గొప్పగా చెప్పుకుంటూ రావటం. శ్రీమతి సావిత్రి గణేశన్ ప్రజల హృదయాల్లో సమర్థతకు 'నమ్మకాల తోరణాలు' కట్టుకుంది. నిజ జీవితంలో చిరంజీవి నెత్తుకుంది.

సినీ జీవితంలో విజయ—బావుటాలు నెగురవేసుకుంది.

తొలిపలుకులాంటి ఉపోద్ఘాతం

కథనూ, పాత్రనూ, తానై ఎన్నుకోగల ఆత్మవిశ్వాస మామెదికాదు. చిన్న [62'లో] ఆరు తెలుగు చిత్రాల్లో నటించిన దామె. అన్నీ నూర్రోజుల పండుగలు చేసుకున్నాయి. ఒకరకం పాత్రల కామె పేరు తిరుగులేనిది. అన్నిరకాల పాత్రలను వేసి పోషించగల సమర్థురాలామె.

శ్రీమతి సావిత్రి గణేశన్ నటనలో 'ఉభయ భాషా ప్రవీణ'—ఇంటా 'పొరుగింటా వ్యక్తిగానూ' నటిగానూ గెల్చి రాణించిన 'తార' ఆమె, సగర్వంగా ఉండగల సావిత్రి గురించి గర్వంగా ప్రేక్షకులు పేర్కొంటూనే ఉంటారు.

వేదామె, "కళ్లు చెదరిపోయే నాట్యాలు చేయదు." "చెవులు దిక్కరించే పాటలు పాడదు." (ఆ రెండూ ఆమెకి వచ్చును.) కాని ప్రేక్షకుల హృదయాల్లో ఆమె నాటి 'పార్వతి'గా, 'నేటి రాధ'గా నిలబడిపోయింది. ఈ రెండూ రెండు మణిపూసలైతే, తమిళ్ళో పాత్ర "పేరు" ముత్యాలపేరు ఆమెకు.

'గ్లామర్' యవ్వనంలోగే. దూరిపోతుల్యం 'సెక్స్' కూడా తప్పుల్యమే! కాని ప్రతిభ అందుకు వ్యక్తి చేసిన శ్రమా, పట్టుదలా, ఘనుద్ధతా దానికై వ్యక్తిచేసిన "తపస్సు" యివే, నిలిచేవి.

చిన్నటి ప్రయత్నాలూ, నేటి విజయాలూ — నేటికి 'హోమా'లు ఇదీ సావిత్రి. కథ ద్వారా ఈ కథ ఇంత హుందాగా ఉన్నది అంటే ఆమె 'అప్రోచ్' కూడా యింత గట్టిగా నమ్మకంగా ఉంటున్నదని అర్థం.

ఆమె నటన 'సానుభూతికి' నోచుకున్నది. 'మిస్సమ్మ'కు పాత్రమైనది. 'రక్తసంబంధం' 'గుండమ్మకథ' 'సిరిసంపదలు' 'ఆత్మబంధువు' 'ఆరాధన' 'మంచిమనసులు' ఇవి పోయినేనాటి ఆమె సినిమాలు.


ఉదాసీనంగా అనిపించే త్యాగమూర్తులు కొందరు—ప్రేమానురాగాలకు దూరమైన వ్యక్తులు కొందరు— ఆ రెండింటినీ సాధించుకున్న మంచి మనసుగల పాత్రలు కొన్ని—ఇలా బరువైన గంభీరమైన పాత్రలు పై ఆరు చిత్రాల్లోనూ ఆరు చిత్రాల్లో ఆమె కున్నాయి.

పాత్రలూ వాటి గురించీ

'రాధ' పాత్ర "స్నేహాని"కీ ఆకర్షణకీ మధ్య నలిగిపోయిన లేతహృదయం కథ

అన్నట్టు యీ పాత్రకు వున్నది స్నేహమే. అన్న స్నేహితునితో ఈ 'పాత్రకు' దొరికినది ఆకర్షణ. అవే దళిలోన ఆమెకు రంపపు కోతలై పరిణమించాయి. వీటికి ప్రేక్షకులకు కూడా ఈ అనుభూతి వచ్చేటంత నేరుగా 'సీరియస్'గా ఆమె ప్రాణం పోసింది — ఒక భాషలో మేటి శివాజీతోనూ, 'ఈమె' భాషలో మేటి ఎన్. టి. ఆర్. తోనూ ఆమె 'రాధ'కు గొప్ప ప్రాణం పోసింది.

'నమ్మిన బంటు' చిత్రం 'శాన్ సెబాస్టియన్'లో అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనకు వెళ్లింది. అందులో సావిత్రి 'కళ్లు' చాలా అందంగా ఉన్నాయని ప్రశంసించారని వెళ్లినవారూ, విన్నవారూ అన్నారు. ఆమె 'కళ్ల'ల్లో ప్రతిభ దాక్కోకుండా చిందులు తొక్కుతూ ఉంటుంది — ఆమె 'డైలాగుల' భావిత్వాన్ని— సందర్భాన్ని ఎరిగి చెప్పగలదు. అన్నింటికన్నా ముఖ్యం ఈ నటిలో గల ఆత్మవిశ్వాసం ఈమెను మేటి 'తార'గా ప్రకాశింపచేసింది. శ్రీమతి సావిత్రి గణేశన్ '50'లో సంసారంతో, పాతాళభైరవితో అగుపించింది. '52'లో పెళ్లిచేసి చూడులోను 'శాంతి'లోను నటించింది. '53'లో 'తార'గా ఐపోయి నిలిచి ప్రకాశించింది. ఆ తర్వాత పదేళ్లలోను మూరు సినిమాలు, రెండు భాషలు — ఒక "దక్షిణ" మనే 'దిక్కునూ' జయించింది. 10 సంవత్సరాలలో అరుదైన విజయం సాధించి



సెట్ లో కాదు. వాళ్లింటిముందు ఉద్యానవనముంది. అందులో పూలను మూర్కొనే పూబోణిగా సావిత్రి.



ఆమెకు పాట కూడా వచ్చును కాని సినిమాల్లో పాడలేదు.



అగ్రశ్రేణి తారలున్నవాళ్లలో నా మొదటిగా పిలిచి ప్రకటిస్తున్నాము.

తారసావిత్రి

బిజీ తార

ఒకసారి ఫోన్‌చేస్తే "బొంబాయి వెళ్లారండి" అన్నారు. మరోసారి ప్రయత్నంచేస్తే "హైదరాబాద్‌లో ఉన్నారండి" అని ఫోను—సరే! ఈ వ్యాసం అచ్చవుతున్నప్పుడు కూడా శ్రీమతి సావిత్రీ గణేశన్ ఢిల్లీలో ఉన్నది. ఆమె నటించిన "పరివర్తనలు" ఈ ఏడాది ప్రాంతీయ స్థాయి సర్టిఫికేటును పొందగల్గినది — ఈమెకు ఈవిధంగా బిజీగా ఉండటం—అందుకు ఫలితంగా ఏటా ఏటో అవార్డు (రాష్ట్రపతి యిచ్చిన సైతం, సన్మానం పొందటం అలవాటైపోయింది కూడా. శ్రీమతి సావిత్రీ గణేశన్ లాంటి ఒక ప్రఖ్యాత తార దైనందిన జీవితంలో రెండు రకాల 'బిజీ' గా ఉండటం సంభవిస్తుంది. ముఖ్యంగా 'ఇల్లాలు' గా ఒకవేపు, 'తెర తార' గా యింకోవేపు. రెండు బాధ్యతలను—తనకు నచ్చిన విధంగా ఒకటి, అందరు మెచ్చిన తీరుగా రెండోది—నిర్వహించగల శ్రీమతి సావిత్రి "బిజీ" గా ఉండటాన్ని మెచ్చుకోవల్సిందే! కోరవల్సింది కూడా. "బిజీ" గా ఉండటం ప్రతిభకు తగ్గ సన్మానాలు, సత్కారాలు అందుకుంటూ ఉండటం ఈ రెండూ కూడా శ్రీమతి సావిత్రీ గణేశన్ను అగ్రగామియైన తారగా తెలియజెప్పుతున్న నిజాలు.



"అనుకున్నవి అయినవి ఒక్కటైతే హాయి కదా" జీవితంలో.

రెండు 'భాష' లా 'వాడియున్న వాకిలి'

ఇవాళ శ్రీమతి సావిత్రి "టాలెంట్" (ప్రతిభ) రెండు భాషలా వాడి ఉన్న వాకిలాంటిది. ఈమె రెండు భాషల లోను మేటి తారయై రాణిస్తున్నది.

"దేవదాసు" చిత్రం తర్వాత ఏటా ఏదో చిత్రంలో ప్రేక్షకుల మన్నన, విమర్శకుల ప్రశంసలూ పొంది, అవార్డులూ పతకాలూ, పుచ్చుకుంటూనే ఉన్నది. ఒక్కోసారి, ఈమె ఒకటి కంటె ఎక్కువ చిత్రాలో అద్భుతంగా, హీరోయిన్‌గా నటించడం—తన 'చిత్రాలు' తనకే పోటీ పడటం కూడా కద్దు. అలాగే అవార్డులు కూడా పోటీపడి రావడం కద్దు.

శ్రీమతి సావిత్రీ గణేశన్ తెరమీద అగుపిస్తే చాలు; తమిళ ప్రేక్షకులకు ఆమె నటన అద్భుతంగా తోస్తుంది. తెలుగు ప్రేక్షకులకు తప్పులు చేసేలా ఎంచకుండా చూడా మని పిస్తుంది.

ప్రస్తుతం "సావిత్రి హిందీ సినిమాలో కూడా నటిస్తున్నది." అసలు "గంగా కి లహరేన్" అనే చిత్రంలో మీనాకుమారిని బుక్‌చేయాలనుకున్నారట కాని, ఆమె స్థానే శ్రీమతి సావిత్రి నటిస్తున్నది.

మిత్రులు చాలామంది శ్రీమతి సావిత్రిని "సుసాన్ హేవార్డ్ ఆఫ్ సౌత్" అని అనగా విన్నాను. ('సుసాన్ హేవార్డ్' "ఐ వాంట్ టు లివ్" లోను "టెంగిల్ ఫుట్" లోను నటించింది) శ్రీమతి సావిత్రిని ఉత్తరాదిన "మీనాకుమారి"తో పోల్చవచ్చును. ఈమెను బహుశా రూపురేఖా విలాసాలలోను గాని, లేదా గ్లామర్ విషయంలో గాని, పై అగ్రస్థాయి తారలు యిరువురితోను పోల్చి ఉండరు. ఈమె "నటన" దాని కాసే యిచ్చే "అప్పీల్"—వీటిని—వీటి వెనుక ఈమెలో గల "సిన్సియారిటీ" ని చూసి శ్రీమతి సావిత్రిని రెండు భాషలలోను సినిమాలు ప్రశంసలు వరించాయి. మూడో భాషలో అవకాశాలు కూడా ఆమె ప్రతిభ' కు గుర్తింపుగానే అవకాశాలు వస్తున్నాయి. నిజంగా సావిత్రిని మీనాకుమారితో పోల్చవచ్చును.

శ్రీమతి సావిత్రి 'బహుత్ దిన్ హుయే'లో అగుపించి చాలా రోజులైంది. కాని, యిప్పుడు మరి రెండు హిందీ సినిమాలు "ఘర్ బసాకే దేఖో"—"గంగా కే లహరేన్" లలో నటిస్తున్నది. ఇంకా "ఆఫర్"లు రాజభాషలో వస్తూనే ఉన్నాయి కూడా.

శత 'చిత్ర' యాత్ర

నూరు చిత్రాలు పూర్తిచేయడం సావిత్రికి చాలా కష్టమేం కాలేదు. రెండు భాషలూ రెండు గుర్రాలై ఆమె సినీ రథాన్ని శతచిత్ర యాత్రలో చకచకా మైలురాళ్లను దాటించేశాయి.

* * *

ఇవాళ శ్రీమతి సావిత్రికి చెప్పుకుని గర్వించే "గతం" ఉన్నది. బాల్యం నిరుపేదా "తీరని కోర్కె" అలసిపోయినట్లు అగుపించేటంత వర్తమానం, దివ్య "కెరీర్" ఉన్నాయి. ఆమెకు అనంతకాలంలోనే అగ్ర



తెరమీద సావిత్రి

స్థాయి తారగా దక్కని ఘనతను నిల్పుకోవల్సిన బాధ్యత ఉన్నది. అన్నిటికన్నా ముఖ్యంగా ఆమె "గృహిణి" (శ్రీవారి పేరు జెమినీ గణేశన్. ఈయన ప్రఖ్యాత తమిళ నటుడు. పాఠకులు బాగా ఎరుగుదు రనుకుంటాను. మురిపించే మువ్వలు, సిరఫోండ్య కట టోమ్మన్, "హిందీ మిస్సమ్మ" లలో చూసే ఉంటారు.

ఇల్లాలుగా సావిత్రి

ఈ ఇరువురి నోముల పంటగా పుట్టిన చిరంజీవి విజయ చాముండేశ్వరికి ఇప్పుడు ఐదోఏడు. శ్రీమతి సావిత్రికి ప్రఖ్యాతిగన్న తారగా తెరమీద, బాధ్యతగల "ఇల్లాలు" గా, "తల్లి" గా ఇంటిల్లోను తీరికలేనంత పనీ, పరిశ్రమా, ఉంటుంది.

నేను "పాపాయి ఎక్కడకువెళ్ళిందీ" అన్నాను—అన్ని హంగులతోను తీర్చి దిద్దిన ఇల్లు నలు దిక్కులు కలియచూస్తూ."

"స్కూలు కి వెళ్ళింది"—శ్రీమతి సావిత్రికి తమ చిరంజీవి అంటే ఎంతో ఆప్యాయతా, ప్రేమా ఉన్నట్టు వినిపించింది.

తీరిక సమయాల్లో ఏంచేస్తారూ అంటే "అదేలా ఉంటుంది" అన్నదామె నవ్వుతూ.

"తనకు సంరక్షణ చేయడం—తను 'ఆయా'పని చేయడం—ఇదే సరదాలు" అన్నది. ఈ 'తను' ఎవరో కాదు; తననోముల పంటయైన చిరంజీవి చాముండేశ్వరి పాపాయికి సంరక్షణ చేయడంలో లభ్యమయ్యే ఆనందం ఈ మాతృమూర్తికి మరో పనిలో లభ్యంకాదు. పాపాయి ఇంటిల్లో లేకుండా స్కూలుకి వెళితే, పొరపాటున అప్పుడు కూడా తీరిక చిక్కితే, ఆమె వీణ వాయించుకోడం, లేదా మ్యాగజీను చదవడం చేస్తుంది. కాని, సినిమాలు అస్సలు చూడనివ్వవు.

బరువు బాధ్యతలు గల గృహిణి

"ఇల్లు, ఇల్లాలు అన్నాక, ఎన్ని బాధ్యతలుంటాయో, అన్నీ శ్రీమతి సావిత్రికి ఉంటాయి. సినీతార కదా! అని ఆమెం మానేయవు. వాటిని కూడా ఆమె ఉపేక్ష చేయదు. ఆమెకు ఇల్లు చక్కదిద్దుకోడంలో కొన్ని నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. శ్రీమతి సావిత్రికి యువాళ తెలుగులోనూ, తమిళంలోనూ కూడా మంచి మార్కెట్ ఉన్నది. హిందీలో కూడా తారాలను

కుంటే వస్తుంది. ఆమెవల్ల వారికి కూడా భరోసా ఉంది. జీవితంలో సామాన్యాలం కాగ్గి నో ఈమెను ఆనందంగా రెక్కలు కట్టుకుని వచ్చి వరించాయి. "ఈ తైన సంసారం, అందమైన ఇల్లూ, అందరూ మెచ్చిన ఒరుద్దైన "కెరీర్"—అవీ ఉన్నాయి—"సాధించాను, ఇంకా సాధించగలను అనే ధైర్యోత్సాహాలున్నాయి."

కృషి - తపస్సా

అందుకని ఈమె పుట్టిన తెలుగు ఇంటికీ మెట్టిన తమిళ తెరకు ప్రఖ్యాతి తెచ్చిన ఘనతను కేవలం అదృష్టానికే ఎవ్వరూ అంటగట్టలేరు. ఇదంతా "అదృష్టం రెక్కలలో వాలిన బంగారు పిచ్చుకలేం గాదు."

దీని వెనుక ఆమె చేసిన నిరంతర కృషి, స్వయం ప్రతిభా ఉన్నాయి. సంగీత నాట్యాదులలోను, హావభావ ప్రకటనలలోను, పాత్రోచిత్యాన్ని గ్రహించి ప్రతిబింబింపచేయటంలోను ఆమె చేసిన 'సాధనా', 'తపస్సూ' ఉన్నాయి.

ప్రతిభ, గ్లామర్—అనే రెంటిలో రెండవదాని ఎక్కువ, అవి రెండూ చక్రాలు కాగా, 'ప్రాంరక్షం'లా రాణించిన నటి సావిత్రి.

ఇవాళ సావిత్రి గంభీరమైన, ఉదాసీనమైన పాత్రలలో త్యాగమే లక్ష్యంగా గల వేషాలలో రాణిస్తున్నందువల్ల నిర్మాతలూ, ప్రేక్షకులూ కూడా అవే మెచ్చుకుంటున్నారు. ఆమె కూడా పాత్ర స్వభావాన్ని దాని తత్వాన్ని, కథనూ ఎంచుకుని ఎరిగి మరీ నటించ పూనుకుంటున్నది. ఆమె 'సమర్థత' బుజువు అయింది — అవార్డులుగా, ప్రశంసలుగా "టాలెంట్" కాని.....

(మిగతా పైవారమే)



'ఆటలు ఆశయాలు నెరవేరే ఇంటిలో'—'తెరవెనుక' సావిత్రి

రోజ్ ఈజ్ మై లైఫ్

23-వ పేజీ తరువాయి

రామారావుకు మరో అయిడియా వచ్చింది. జేబులో నుండి రూపాయినోటు తీసి పనిమనిషి చేతిలో పెట్టా 'ఫర్వాలేదు చెప్పు' అన్నాడు ఆవిడ విజిటింగ్ కార్డు అనుకుందేమో, దాన్ని తీసుకుని గేటువేపు రెండడుగులు వేసి దీపపుకాంతిలో నోటును పరీక్షించి అది విజిటింగ్ కార్డు కాదని లంచం పెట్టాడని తెలుసుకుని 'ఊఁ హూఁ' అన్నట్టు చూచింది రామారావు వేపు. చూచి 'బాబుగారూ' అంటూ పిల్చింది వరండాలోని వ్యక్తిని ఉద్దేశించి. ఆ బాబుగారు వచ్చేలోగానే రామారావు, పరిస్థితి విషమించిందని గ్రహించి చిన్నతనంలో అంటే హైస్కూల్లో చదివే రోజుల్లో రన్నింగ్ రేసులో తనకున్న ప్రతిభను మరోసారి పరీక్షించుకుందామని కాళ్లు పరుగు తీశాడు.

ఇంటికి వెళ్లిన రామారావు పాత పత్రికలన్నీ ముందు వేసుకుని కూర్చున్నాడు. వాటిలో పడ్డ ప్రతి కథనూ అమూలాగ్రంగా చదివి వాటిలోని పరిస్థితుల్ని తన ప్రస్తుత పరిస్థితితో పోల్చుకుని చూశాడు. తనలాగా ప్రేమలో చిక్కుపడ్డ ఏ హీరో ఏ విధంగా ప్రవర్తించి సుఖాంతంలో ల్యాండయింది కూలంకషంగా పరిశీలించాడు. పరిశీలన ఫలితంగా ఒక పథకాన్ని ఏర్పరచుకున్నాడు. అది ఏమిటంటే—రేపుదయం తను ఆ భూపతి వద్దకు వెళ్లటం—సామాన్యంగా కథల్లో అలాంటి హీరో యిన్ల తండ్రులు చాల భీకరంగా, క్రూరంగా ఉంటారు. వరండాలో అల్సేషియన్ కుక్క ఒకటి ఉంటుంది. కుక్క అంటే తనకు భయం. కాని, నిన్న తను వెళ్లినప్పుడు ఆ యింటికి కుక్క ఉన్నది జాగ్రత్త అనే బోర్డు కట్టబడి ఉండ లేదు. కాబట్టి కుక్క ఉంటుందనే భయాన్ని రూలౌట్ చేసెయ్యాలి—అక్కడికి వెళ్లిన తర్వాత ఆ భూపతి గారితో మై డియర్ (ఫ్రెండు) ఫాదరిన్లా! నేను ఫలానా, నా తాహతు ఫలానా. ఈ ఫలానా సి ఫలానా నిలానికి తీ చేస్తున్నాడు, అంటే—మెుహబ్బత్ కర్తా హై. అందువల్ల పెండ్లో నెంకు మేరేజి చేసెయ్యండి' అంటాడు. ఆ మాటలకు ఆ భూపతి గారు అగ్గి రాముడవుతాడు. అది సహజమే. అంత మాత్రంచేత తను బెదరకూడదు. 'అంతిమ విజయం మందేలె'మ్మనుకుని ధైర్యంగా నిలబడి ఆయనకు నచ్చచెప్పి తన ప్రేమ ఎంత మహత్తైందో వివరించాలి ....

'ఒరే రామా! ఏమిట్రా ఆలోచిస్తున్నావ్' అన్నాడు రూంమేటుడు. 'నోర్మూసుకోరా! ప్రేమాయణంలో విదకల పేటలాగా ఏమిటి నువ్వు?' అని ఇక అక్కడ ఉంటే, వాడు 'ఏమిటా ప్రేమాయణం? ఏమా కథ' అని అడిగి వివరాలన్నీ చెప్పించాక ప్రాణం తీస్తాడని, భయపడి రెండో ఆట సినిమాకు వెళ్దామని బయటు—పడ్డాడు రామారావు.

ఆ మర్నాడు ప్రొద్దున తొమ్మిది గంటల సమయంలో ఆదివారపు డ్రెస్‌లో (టిప్‌టాప్‌గా) ఒక శాల్తీ భూపతిగారింటి గేటువద్ద తారట్లాడింది. వాతావరణం ప్రశాంతంగా ఉంది. అనుకూలంగానే ఉందిలే అనుకుని మెల్లిగా గేటు తీసుకుని వరండాలోకొచ్చాడు ఆ రామారావు అనబడు శాల్తీ.

వరండాలో నాలుగు కుర్చీలు, ఒక టీపాయ్ ఉన్నయ్. టీపాయ్‌మీద ఒకటి రెండు దినపత్రికలున్నాయ్. లోపల ఎక్కడో రేడియో సిలోన్ మ్రోగుతోంది. రామారావు అనుకున్నట్లుగా అక్కడ భూపతిగారు కూర్చొని లేరు. అలాంటప్పుడు ఎవర్ని పిలవాలో, ఏమని పిలవాలో అర్థంకాలేదతనికి. పొడిదగ్గు దగ్గాడు; విని ఎవరైనా బయటికి వస్తారేమోనని. కిటికీలో గుండా చూశాడు; ఎవరైనా కనిపిస్తారేమోనని. చివరకు మరలా గొంతు సవరించుకుని 'ఏమండీ' అని పిలువబోయాడు. ఇంతలో వెనుకనుండి ఒక చెయ్యి అతని భుజంమీద పడింది, 'ఎవరు నాయనా నీవు' అనే స్వరంతో.

రామారావు రెండంగుళాల పొడుగు తగ్గి ఐదారు కిలోల కంగారు తిని "నేను .... నేను" అన్నాడు తన భుజంమీద పడ్డ చేతి తాలూకు ఓనర్ను చూస్తూ. ఆ వ్యక్తి ఆరడుగుల ఎత్తు, అందులో సగం లావు ఉన్నాడు. బుర్రమీసాలు, పంచ, బనీను, నుదుట విభూతిరేఖలు—నిజం చెప్పాలంటే రామారావు భయపడ్డాడనే చెప్పాలి. అందుకు నిదర్శనం 'ఆంజనేయం, ప్రసన్నాంజనేయం' అని గొణిగాడు. చిన్నప్పుడు పీడకలలు వచ్చి కలవరపడి లేచినప్పుడు భయనివారణకుగాను ఆ మంత్రాన్ని వాళ్లమ్మ నేర్పింది.

"భూపతిగారు కావాలి" అన్నాడు రామారావు ధైర్యాన్ని కూడదీసుకుంటూ.

"నేనే భూపతిని. ఏం కావాలి? ఎవరు నీవు?" అన్నారు భూపతిగారు.

"నేను, రామారావును" అన్నాడు భయంగా.

"రామారావా? ఎక్కడో చూచినట్లు, విన్నట్లు కూడ జ్ఞాపకం" అంటూ, తల గీరుకున్నారు భూపతిగారు.

రామారావుకు ధైర్యం వచ్చింది. "అవ్వే! లేదండి; నాలాంటి వ్యక్తుల్ని మీరు చూచి ఉంటారు. నేనుకూడ మీ పేరు విని అలాగే అనుకున్నాను. రెండు నిన్న" అన్నాడు.

"నిన్న వచ్చావా?" అన్నారు భూపతిగారు. ఆయన డైరెక్టుగా ఏకవచన ప్రయోగం చేయటం రామారావుకి నచ్చలేదు. ఉక్రోషం వచ్చినాను చాల కసిగా మాట్లాడ్డాడా? అనుకున్నాడు. కాని, ఇది సమయంకాదు లెమ్మని తమాయించుకున్నాడు.

"నిన్న యిలా వెళ్తుంటే మీ నేమ్‌బోర్డు కన్పించిందిలెండి" అన్నాడు రామారావు అసలు విషయాన్ని కప్పిపుస్తూ.

"అలాగా! నీ పేరు రామారావు కదూ, చదువుతున్నావా?"

'ఛ. ఛ. నేనేం కుర్ర సన్యాసి ననుకున్నాడా, ఇంకా చదువుకుంటూ కూర్చోటానికి? పాత కేళ్లను మోసుకుంటూ ఉద్యోగం చేస్తున్నాను. ఎటొచ్చీ పెళ్లి కాలేదు ....' అని స్వగతం చెప్పుకొని "లేదండి; నేను ఉద్యోగం చేస్తున్నాను" అన్నాడు.

"ఎక్కడ?"

"—లో."

"అయితే ఎందు కొచ్చినట్లు? ఇన్సూరెన్సు చేయించవలెనా? ఏమిటయినా?"!

రోజ్ ఈజ్ మై లైఫ్

కాదన్నట్లు తల ఊపాడు రామారావు.

"మరెందుకు వచ్చావు ?" గద్దించి అడిగారు భూపతిగారు విసుగు పుట్టిందో ఏమో. రామారావు సందిగ్ధావస్థలో పడ్డాడు. 'తనిప్పుడు వచ్చిన కారణం చెప్పాలి. అది వింటే, ఈయన మీద పడ్తాడేమో; అసలే ఈయన మూడ్ సరిగా ఉన్నట్లు లేదు' అనుకున్నాడు రామారావు మౌనం భూపతిగారికి అనుమానాస్పదమైంది "మాట్లాడవేం" అని గద్దించారు

"నీలు .. మీ నీలా " అన్నాడు రామారావు నీరు—కారిపోతూ

"ఏం, నీలా ? ఏమిటి చెప్పు, భయమెందుకు ?" భయంకరంగానే అడిగారు భూపతిగారు

"మీ నీలా అంటే నాకు చాలా ఇష్టం మీ నీలాని నేను ఎంతో ప్రేమిస్తున్నాను. మీ నీలాని నాకిచ్చి. " నన్నచెప్పాడు రామారావు హైస్కూలు—స్టూడెంటు అయిపోయి భూపతి గారిలో ఎటువంటి రియాక్షన్సు వస్తాయోనని భయం కరంగా చూడటం మొదలెట్టాడు భూపతిగారి మొఖంలో మొదట ఆశ్చర్యం తొంగిచూసింది తర్వాత చాల తేలికగా "ఓ అదా . . మా నీలా నీ కెలా తెలుసు" అని 'నీలా' అంటూ పిల్చాడు.

రామారావు ఆశ్చర్యపోయాడు; భూపతిగారు ఇంత ఈజీగా అంగీకరించా రేమిటా అని ఇంతలో లోప ల్నుండి ఓ బొచ్చుకుక్క వరండాలో కొచ్చి క్రొత్త వ్యక్తి అయిన రామారావు కన్పడ్డంతో అతనిమీదికి దుమికింది 'అయ్య బాబోయ్' అంటూ రామారావు భూపతిగారి వెనకాలకు వెళ్ళి ప్రాణాల్ని అరచేతుల్లో పెట్టుకుని నిల్చున్నాడు భూపతిగారు కుక్కను చేత్తో దువ్వుతూ 'నీలా! ఈయన నీకోసం వచ్చాడమ్మా చూడు, వాళ్ళింటికి వెళ్తావా' అన్నాడు

రామారావుకు అయోమయంగా ఉంది కుక్కను పట్టుకుని నీలా అంటా డేమిటా అనుకున్నాడు 'కుక్క కాదండీ నా క్కావలసింది నీలా' అన్నాడు రామారావు

"ఏమిటయ్యా నీవనేది ? ఈ కుక్కపేరే నీలా "

రామారావుకు కళ్ళు తిరిగాయ్. ఇదేదో మిస్టరీలా ఉంది అనుకుని 'అది కాదండి భూపతిగారు ! నేను మీ అమ్మాయిని ' అంటూ, ఏదో చెప్ప బోయాడు

'వాట్ ? డామిట్! మా అమ్మాయిని నీలా అంటావా ? మా అమ్మాయిపేరు లీలావతి మేం లీలా అంటాం అయినా, మా అమ్మాయితో నీకేం పని' అని కేకలు వేయటం మొదలెట్టాడు "ప్రేమ." అని ఏదో చెప్పబోయాడు రామారావు కాళ్లను రన్నింగ్ పొజిషన్‌లో పెట్టి.

ఆ రెండక్షరాల మాటను విని, భూపతిగారు తన వొళ్లో ఉన్న కుక్కను వదిలేసి రామారావు మీదికి దూకాడు. కుక్క ఓటో ఇలాంటి ఆపద సంభవిస్తుందని ముందుగానే గ్రహించిన రామారావు ఎప్పుడో పరుగు లంకించుకున్నాడు అతని వెనకాల కుక్క మొరుగుడు, ఆడగొంతుక నవ్వు (కింకిరా రవము) అతనికి విన్పించలేదు

పరుగెత్తుతున్న రామారావు 'పథకం తలక్రిందు లైందేమిటి చెప్మా' అని కొశ్చన్‌మార్కు వేసు కున్నాడు. సమాధానంగా 'విన్న ఈ భూపతి 'నీలా' అని కుక్కను పిలవటం, అదే సమయానికి లీలా రావటం కాకతాళీయంగా జరిగిఉండవచ్చు. లేక లీలా తననే పిల్చాడేమోనని (నీలా, లీలా, ధ్వని పొరబాటు అని గ్రహించాలి) బయటికి వచ్చిందో ఏమైతేనేం బ్రతికి బయట పడ్డాను' అను కున్నాడు

ఆ తర్వాత రెండు రోజులు రామారావు ఆఫీసుకు శలవు పెట్టాడు ఆ సాయంత్రం అతని రూంమేటుడు వచ్చి 'ఒరే రామం! నీకోసం భూపతి గారట ఎవరో వచ్చార్రా ఆఫీసుకు ఎస్టాబ్లిష్‌మెంటు డిపార్టుమెంటులో నీ పర్మనెంటు అడ్రసు కూడ తీసుకువెళ్ళాడు' అని చెప్పాడు

'వచ్చార్రా భగవాన్' తల పట్టుకున్నాడు రామారావు

'నేను భగవాన్ను కాదు; దేవదాసు కాదు; నీ రూంమేటు వెంకటేశాన్నిరా' అన్నాడు సదరు వెంకటేశం, రామారావు ఏదైనా కలవరిస్తున్నాడో ఏమో ననుకుని

'ఈ భూపతిగారు తన పర్మనెంటు అడ్రసు

"ఛస్ఫ్రేం గొడ్డను" అన్నాడు సుబ్బరామయ్య కోపం వచ్చి.

"నీ మొహం!" అంటూ, తన కట్టుడు పళ్ళు తీసి దాచేసు కున్నాడు సుబ్రహ్మణ్యం.

అప్పాజీ (బెజవాడ)

తీసుకోటంలోని అంతర్యమేమిటి ? ఇంటిదగ్గర వాళ్లకు నే నిక్కడ అల్లరి చిల్లర పనులు చేస్తున్నానని, అమ్మాయిలను వేటాడుతున్నానని తెలియపరచి, తన స్వాతంత్ర్య జీవనానికి భంగం కలిగిద్దామనేగా ? అవును మరి; భంగం కదా ? ఎలా గంటారా, ఇలాంటి విషయాలు ఇంటిదగ్గర వాళ్లకు తెలిస్తే ఊరుకుంటారా ? పిల్లను కుదర్చటం, ముహూర్తం పెట్టించటం, ముళ్ళు వేయటానికి రమ్మనమని తనకు వర్తమానం పంపటం—అన్నీ పెలిగ్రాములమీద చేసేస్తారు అందులోనూ అమ్మ సంగతి సరేసరి మూడు సంవత్సరాలుగా ఒకటే పోరు; 'పెళ్లి చేసుకోరా నాయనా' అని పోనీ, నా శ్రేయస్సుకోసమే అన్నట్లు ఇంటిదగ్గరవాళ్లకు సలహా లిస్తున్న ఈ భూపతి గారు తన కుమార్తెనే నా కిచ్చి పెళ్లి చేయ కూడదూ ? అప్పుడు నేను బుద్ధిమంతుణ్ణి అయి పోయి, ఇలాంటి వ్యవహారాలు మానేస్తానుకదా' అనుకున్నాడు రామారావు ఆ ఆలోచన రాగానే తీయని అనుభూతు లేవిటో మనసులో మెదిలాయి అంతలోనే "స్వ నాకంత" అదృష్టమా అనుకున్నాడు

రామారావు భయపడ్డంత జరిగింది. మూడో నాటికి ఇంటినుండి టెలిగ్రాం వచ్చింది రామారావుకు; తల్లిగారు బయలుదేరి వస్తున్నట్లు రామారావు నిలువునా నీరు — కారిపోయాడు. అయినా తప్పదుగా. బండి వచ్చే టైముకు స్టేషనుకు బయలుదేరాడు.

నాంపల్లి స్టేషనులో అడుగు పెడుతున్న రామారావు విభ్రాంతుడైపోయాడు ఎదురుగా తన శత్రుద్వయమైన నీలా, భూపతి; తన కలలరాణి లీలా నిల్చుని ఉన్నారు రామారావును గుర్తుపట్టిన నీలా ఒక్కసారి 'భౌ' మని పరామర్శించి, తన యజమానివేపు చూసింది భూపతిగారు, రామారావువేపు చూచి తలఊచి లీలావేపు చూశారు. లీలా రామారావువేపు ప్రత్యక్షంగా చూడకుండానే చిరునవ్వు నవ్వింది

ఆ సమయంలో శత్రువుల్నిగాని ఇష్టుల్నిగాని పల్కరించాలో, కూడదో అర్థంకాలేదు రామారావుకు. ఏమైనా సరే, పల్కరించకూడదనే తీర్మానించుకున్నాడు. ప్లాట్‌ఫారం ఇటువేపు చివరగా భూపతిగారి బృందం, అటువేపు చివరగా రామారావు నిల్చుని ఉన్నారు వీరిరువురి మధ్య దూరాన్ని కొలుస్తూ ఫాస్ట్ ప్యాసింజరు వచ్చి ఆగింది ప్రతి పెట్టెనూ చూసుకుంటూ ముందుకు నడిచాడు రామారావు 'అమ్మ రాలేదేమిటి చెప్మా' అను కున్నాడు, ఆవిడ కన్పించకపోయేసరికి నిరుత్సాహంతో, ఆలోచనతో కాళ్ళీడ్చుకుంటూ ప్లాట్‌ఫారం టికెట్టును టికెట్‌కలెక్టరు చేతిలో పెట్టి బయటపడ్డ రామారావుకు కన్పడ్డ దృశ్యం కళ్లకు బైర్లు కమ్మేటట్లు చేసింది తన శత్రుబృందం అమ్మను కార్లో ఎక్కించుకుని వెళ్లిపోబోతున్నారు ఇక ఉపేక్ష చేస్తే లాభంలేదు; ఈ శత్రువుల వల నేల్చేసి మాతృమూర్తిని విడిపించుకోవాలనుకున్న రామారావు, వారెక్కే టాక్సీ వద్దకు వెళ్ళి 'ఆగండి' అని గర్జించాడు !

'ఒరేయ్ రాముడూ! వచ్చావుటా ఇంకా స్టేషనుకు రాలేదేమో అనుకున్నాను అన్నయ్యా! వీడే మా రాముడు' అన్నది భూపతిగారితో 'ఊఁ కార్లో ఎక్కు' అన్నాడు శత్రువు మామయ్య ఈ అర్థంకాని రిలేషన్ మిస్టరీని ఛేదించటానికి 'క్లూ' ఏమిటా అని ఆలోచిస్తున్న రామారావు కార్లో కూర్చొని ఆలోచించుదాం లెమ్మని కారు—డోరు లాగాడు

వెనుక సీట్లో కూర్చున్న అమ్మ, భూపతి, నీలా, లీలాలు ఏవేవో మాట్లాడుకుంటున్నారు వాటిని బట్టి రామారావుకు అర్థమైంది ఏమిటంటే, ఈ భూపతి తనకు వేలు విడిచిన మేనమామ అని, తన చిన్నతనంనుండీ ఈ రెండు కుటుంబాలకు రాకపోకలు లేకపోయాయని, ఆయన ఢిల్లీలో ఏదో పనిచేసి రిటైరయ్యారని, కొత్తగా హైద్రాబాదు వచ్చి సెటిల్ అయ్యారని

ఆరోజు సాయంకాలం టిఫిన్ తెచ్చి, రామారావు ముందుంచుతూ 'నీలా అంటే మీకు చాలా ఇష్టమా' అన్నది లీలా రామారావు కళ్లలోకి చూస్తూ ఒక క్షణం ఆలోచించిన రామారావు 'నీలా కంటే గులాబీలే నా కిష్టం రోజ్ ఇజ్ మై లైఫ్' అన్నాడు

లీలా చెంపలో రెండూ 'గులాబీలు పూచినయ్'

★

out of this powder box comes the softest look you've ever worn



the matte-mist finish of Max Factor face powder

SO FEATHER LIGHT YOU CAN HARDLY FEEL IT ... SO BEAUTIFULLY BLENDED IT NEVER CHANGES COLOR OR PATCHES .. THE MATTE-MIST FINISH OF MAX FACTOR FACE POWDER, PERFECTED TO ENHANCE TODAY'S SUBTLE, SOFT MATTE LOOK.

MAX FACTOR

SOLE SELLING AGENTS: T. T. KRISHNAMACHARI & CO. BOMBAY-CALCUTTA-DELHI-MADRAS

అని మందలించాడు ఫ్రెడరిక్. "ఇంకా చూడవలసిన పనులెన్నో ఉన్నాయ్ ... పోడోమీటర్ (Podo meter) బయటికి తియ్యండి..."

క్రిందకి దిగి భూమిమీద ఉత్తర దక్షిణ దిక్కులకు నేరుగా ఇరవయి అడుగుల పొడుగుగా ఒక నల్లని గీత గీశారు. గుమ్మటం నేలకి రెండడుగుల ఎత్తులో తేలేట్లు ఏర్పాట్లు చేసి, లాగేందుకు ఎలాస్టిక్ పట్టాలు రెండు తగిలించారు.

గంటసేపు దాన్ని లాక్కుంటూ వెళ్లారు. ఈ గంటలో వారు చాలా ప్రయాణ పడ్డారనే చెప్పాలి. తర్వాత మూడు గంటల విశ్రాంతి అవసరం అయింది. నేల కొంచెం మట్టంగానే ఉండి, తెడ్డు వెయ్యడంకన్నా ఈప్పుకుపోవడమే తేలికగా ఉన్నప్పటికీ బెలూన్ పెద్దదికాబట్టి వాయుపు రాపిడి శక్తివల్ల నిశ్చలంగా ఉన్న గాలిలో కూడా దానిని లాగటం కష్టంగానే ఉండేది.

మొదట ప్రయాణం సాఫీగానే సాగింది. మధ్యాహ్నానికి భూభాగం బాగా మారిపోయింది. గట్టిగా ఉండేనేల తేమగా, బంకగా అయిపోవడం ప్రారంభించింది. ఎత్తుపల్లాలు నయితం ఎక్కువ అవసాగాయి. ప్రయాణ వేగం తగ్గింది.

ఇలాగ రెండు రోజులు గడిచాయి.

నేల తేమ అధికమయిపోయి చివరికి ఊబిగా మారిపోతుందని పించింది.

వారి గమ్యస్థానం ఇంకా కొద్ది దూరంలోనే ఉన్నా ప్రయాణీకులు పగంరోజు విశ్రాంతి తీసుకొని ముందుకు సాగిపోవచ్చునని నిశ్చయించుకున్నారు. మారిస్ మాత్రం ఈ ఆలస్యానికి విసుక్కున్నాడు.

మరునటి దినం గమ్యస్థానం తప్పక చేరుకుంటామనే ధైర్యంతో

ధ్రువయాత్ర

21—పేజీ తరువాయి

ప్రయాణం ప్రారంభించారు. అయితే భూమి ఇరుసు సరిగ్గా ఏచోట ఉంటుందో నిర్ణయించటానికి ఒక మిట్టమధ్యాహ్నం ఒకచోట ఆగి అవసరమయిన పరిశోధనలు జరపాలనుకున్నారు.

11-40 అవుతున్నదనగా ఒకచోట ఆని యంత్రపరికరాలన్నీ సిద్ధంగా ఉంచారు. ఫ్రెడరిక్ తన పరిశోధనల ఫలితాలు వ్రాసునాడం మొదలు పెట్టాడు.

సరిగ్గా 12-00 గంటలయ్యే సరికి సెక్స్టెంట్ (Sxntant) ఉపయోగించి తాము 89 డిగ్రీల, 59 నిముషాల,

ఒక ప్రొడ్యూసర్‌గారికి ఒకరోజున మంచి 'అయిడియా' ఒకటి తట్టింది. వివరంగా తనకింద పని చేసే వారందరికీ విడమరచి చెప్పాడు ఒక్కడుతప్ప అందరూ చాలా బాగుందన్నారు ఒకతనుమాత్రం బెంకుతూనే, "అయ్యా! నాకు మట్టుకు నచ్చలే" దన్నాడు కొన్ని క్షణాలు నిశ్శబ్దం ఆ తర్వాత ప్రొడ్యూసర్ ఇలా అన్నాడు "అబ్బాయ్! ఒక చిన్న పని చేస్తావ్? ఇకమీద నాతో మాట్లాడేముందు నోరు మూసుకో!"

55 సెకెండ్లమీద ఉన్నారని తెలుసుకున్నాడు.

"ఒక సెకెండ్ అంటే భూగోళం మీద ఎంత పరిమాణంలో ఉంటుంది?" అని అడిగాడు మారిస్‌ని పాల్.

అతను చకచక లెక్కలు వేసుకుని, "ముప్పయిమీటర్ల ఎనభయి ఆరు సెంటిమీటర్లు" అని చెప్పాడు. "అంటే అయిదుసెకండ్లు నూట ఏభయినాలుగు మీటర్లమించి ఉండవు-చాలా చిన్నదూరం!"

"ఏదీ మన కేబుల్ (Cable) బయటకి తియ్యి ఫిలిప్పిన్! నూటఏభయినాలుగు మీటర్లని కొలిచి చూద్దాం!" అన్నాడు ఫాన్ ఎగ్ బర్గ్.

గుమ్మటం క్రింది పెట్టెలోనుంచి కేబుల్ బయటికితీసి కొలవటం ప్రారంభించారు.

త్వరలోనే పాల్ ఒక సంజ్ఞ చేసి ఫ్రెడరిక్‌ని ఆపాడు నేలమీద ఒకచోట మడమతో కొట్టి చూపుతూ;

"ఇదిగో ధ్రువం!" అన్నాడు.

"విజయం సాధించాం!" అని పిచ్చిగా అరిచాడుమారిస్ సంతోషం పట్టలేక. "ఇక్కడ మన పతాక ప్రతిష్ఠ చేద్దాం!"

ఫిలిప్పిన్‌తోబాటు అందరూ కలిసి తమ జాతీయగీతం పాడారు.

అది ఒక అతిముఖ్యమయిన దినం: 20 జూన్ 1875. ఆమ్‌స్టర్‌డామ్ (Amster dam)లో గడియారాలు 12-05 చూపిస్తున్నాయనగా హాలండ్ జండా ధ్రువంమీద ఎగిరింది.

ఉత్సాహం కొంచెం తగ్గిన తర్వాత విందు చేసుకోవాలని నిశ్చయించుకున్నారు. కావలసిన వస్తువులన్నీ బయటికి తీశారు. ఫిలిప్పిన్ తనకు జరిగిన 'పరాభవం' మర్చిపోయి ఎప్పటివలె సంతోషంగా ఉన్నాడేమో పని చురుకుగా సాగిపోయింది. చక్కటివిందు ఆరగించారు అందరూ.

మరునటి దినం ప్రయాణం తిరిగి కొనసాగించ వచ్చునని విశ్రాంతికి ఉపక్రమించాము.

జూలై 20 వ తేదీవరకూ విశేషం ఏదీ జరగనందువల్ల అంతదాకా ప్రయాణం వివరాలు అధికంగా ఇవ్వటంలేదు.

సూర్యుడు భూమధ్యరేఖకి మూడు డిగ్రీలుగా దిగిపోయాడు. ఇక నూటడెబ్బయి తొమ్మిది రోజుల దాకా పగలుగానే ఉంటుంది.

బయలుదేరే ముందు త్వర త్వరగా భోజనంముగించి తిరిగి సముద్రం తగలవచ్చునని ఊహించి, బెలూన్ క్రింది పెట్టెని 'తయారు,

ధ్రువ యాత్ర

చేశారు

అనుకున్నట్లు గానే మంచు గడ్డలు తేలుతున్న కడలి కనిపించింది.

ఆగస్టు 3 వ తేదీ పగలు పది గంటలకి మళ్లీ తెడ్లు వెయ్యటం ప్రారంభం అయింది మంచుగడ్డల మధ్యనుంచి చాకచక్యంగా కొంత దూరం వెళ్లారు కాని చివరకి ముందుకి పోవటానికి వీలులేనంత పెద్ద మంచుగడ్డల వరుస తటస్థించింది. ఇవి ఒకదానికి మరొకటి అంటుకు పోయినంత దగ్గరగా ఉన్నాయి.

ఆపూటకి అక్కడే ఆగిపోదామని నిశ్చయించుకున్నారు. సాయంకాలం అయిదు గంటలు అవుతున్నదనగా ఒక శుభ సూచకం ఎదురైంది. మంచు గడ్డలమీద మబ్బులు కనిపించాయి. మొదట, ఇవి మబ్బులేనా అని సందేహించారు ప్రయాణీకులు, కాని పరిశీలించి చూడగా నిజంగా మేఘాలేనని తెలిసింది ఆకాశంలో మబ్బుచూసి రెండు నెలలయింది, అప్పటికి! 15 డిగ్రీల ఎత్తులో ఉన్నాయి

ఫ్రెడరిక్ కి ఒక ఆలోచనవచ్చింది. "ఇలా కిందకూర్చుని గాలి వీస్తుందని ఎదురు చూడడంకన్నా బుద్ధి తక్కువ లేదు!" అన్నాడు "సుమారు అయిదు వేల మీటర్ల ఎత్తుకి లేచామంటే ఏమయినా జరుగుతుందేమో!"

"అవును! పైకి ఎగిరిపోదాం!" అని అరిచారు తక్కిన వారందరూ.

గుమ్మటంలో వాయువుని మార్చే యంత్ర సాధనం సహాయంతో 'హూయిటన్' (బెలూన్ పేరు) ఏడు నిముషాలలో కొటిమీదనించి పైకి లేవడం ప్రారంభించింది. (సశేషం)

చదవులు చదివించాలనుకున్నారు నాన్న. అయినా బావా, అక్కయ్యా కలిసి నచ్చచెప్పారు ఆయన కట్నం వద్దన్నారు నాన్న ఎంతో ఘనంగా చేశాడు పెళ్ళి .. పెళ్ళిల్లో ఒక.

"పనయిపోయిందమ్మా! వెళ్తా—" అంది పని మనిషి.

వర్తమానంలోకి, సీత జడ చివరికి వచ్చింది రాధమ్మ.

"అమ్మయ్య! అయింది బాబూ దీని జడ—" అని లేచింది రాధమ్మ. సీత అంతా వాళ్ళ నాన్నే! ఆయనకూ అంతే తల ఆడిస్తే చాలు, మొహమంతా జాత్తే, కళ్ళని కప్పేస్తుంది. చిన్నప్పుడు నాలు గయిదేళ్ళదాకా ఈయనకు జడవేసి కాటుకపెట్టి ముద్దుగులా అవి తొడిగేవారట అత్తయ్య ఎప్పుడయినా ఆ మాట తను చెబుతే— "ఊఁ, తొడి గారు, తొడిగారు, అప్పుడు గాజుల్ని తొడిగారూ, ఇప్పుడు నిన్ను తొడిగారూ—" అంటూ రాయన అమ్మయ్యో, ఆయనా! మొత్తగా వడ్డిస్తారు అయితేనేం పల్లెత్తుమాట మాత్రం అనరు

రాధమ్మ జడవేసుకుని, మొహం కడుక్కుని, చీర మార్చుకుంది

గడియారం అయిదున్నర కొట్టడమూ, మూర్తిగారు ఇంట్లోకి అడుగు పెట్టడమూ ఒక్కసారే జరిగాయి "నాన్నా, నాన్నా!" అంటూ సైకిలుకు అడ్డం పడ్డారు పిల్లలిద్దరూ.

"నన్నోసారి తిప్పవూ?" అని అడిగింది సీత

"నాన్నా! నేనోసారి తిరిగివస్తా, సైకిలివ్వు నాన్నా!" అన్నాడు దాని అన్నయ్య

ఈ కోలాహలమంతా విని బయటికి వచ్చింది రాధమ్మ "ఊరుకోండ్రా—" అంటూ, మూర్తి సైకిలుకు ఉన్న సంచి తీసుకుని లోపలికి నడిచింది

మూర్తి హాల్లోకి వచ్చి కూచోగానే కాఫీ కప్పుతో ప్రక్కన నిల్చుంది రాధమ్మ

"ఊఁ !!" అని కప్పందుకున్నాడు మూర్తి ఆయన కళ్ళల్లో ఆ తృప్తి అంతా తను కట్టుకున్న ఆకాశం—రంగు చీరకని ఆమెకు తెలుసు ఏమీ మాట్లాడలే దామె

"ఒరేయ్ మల్లీ!" అన్నాడు మూర్తి

వీధిలోంచి వచ్చాడు వాడు "మరయితే రిక్షా ఒక్కటి పిలవరా—" అని వాడితో అంటూ ఆమెవైపు చూశాడు మూర్తి 'చూశావా? రిక్షాకు ఈ కుర్రకుంక వెళ్తున్నాడు—' అనే భావం ఉంది ఆ చూపులో

"వాడికి రిక్షాలు బేరమాడ్డం వచ్చండీ"— అంది ఆవిడ

"రాకపోయినా, నువ్వు నేర్పుతున్నావా—"

"ఊఁ మరే?" అందామె కప్పుని లోపలికి తీసుకెడుతూ అసలు గొడవేమిటంటే—చిన్నచిన్న అవసరాలేమయినా వస్తే, ఆఫీసు—ప్యూన్ అంకయ్య వచ్చి, చేసి వెడుతుండే వాడు పనిచేస్తున్నప్పు డల్లా వాడికి కడుపునిండ భోజనంపెట్టి పంపేది రాధమ్మ ఎప్పుడయినా రిక్షాలు పిలుచుకు రావడం కూడా వాడి పనే

నాలుగుంరోజుల్ క్రింద వాడు చెల్లెలి పెళ్ళికని పదిరోజులు శెలవడిగితే మొదట ఆఫీసరు ఇవ్వ నన్నాడు తర్వాత, వారం రోజులుమాత్రం మంజూరు చేయించాడు మూర్తి— ఆ మాట చెబితే రాధమ్మ నొచ్చుకుంది—"అయ్యో పాపం! చెల్లెలి

రెండు చక్రాలు

19—వ పేజీ తరువాయి

పెళ్ళికదా, వెధవకు అడిగినంత శెలవూ ఇవ్వకూడదు టండీ మరి ఆ మూడురోజులు తగ్గించడ మేమిటో—" అని

దాని ఫలితమే, ఇవ్వాళ మల్లిగాడు రిక్షాకోసం వెళ్ళగా తనకో విసురు!

ఆమె వంటిల్లు తాళంపెట్టి వచ్చేసరికి మూర్తి తయారయ్యాడు "ఇంతకూ, ఏ సినిమాకో?" అన్నాడు

"మీ ఇష్టం—" అంది రాధమ్మ; విల్చుని ఉన్న సీతని దగ్గరకు లాక్కుంటూ

నవ్వాడు మూర్తి రాధమ్మ మనసుమీది అలనాడు పొగబండిలో 'సిగరెట్టాయన నవ్వే

మెరిసింది ఆమె పెదవులు వికసించగా— "ఏమిటో ఆ కల ?" అన్నాడు మూర్తి

"అబ్బే! ఏమీ లేదు కానీ, మనం 'జ్యోతి'కే వెడదామండీ—" అంది ఆమె

అక్కడికే వెళ్ళారు రిక్షామీద రాధమ్మకు తెలిసిన ఇంకో విషయం ఏమిటంటే, చాలా విషయాలలో ఆయన తన మాటే పాటిస్తారు కాని, తన చేత చెప్పించుకోకుండానే ఆ పని జరిగినట్లు చేయిస్తారు అందులో తనకెంత గర్వమనీ

ఆ మాట చెబితే, ఇందిర ముక్కుమీద వేలేసుకుంది అసలు ఇందిర ముక్కే అంత ! కేవలం వేలు వేసుకోడానికే నిర్మించబడ్డదా అన్నట్టు పీలంగా ఉంటుంది. ఇందిరంటే తనతో నాలుగేళ్ళు చదివిన పిల్ల ఇప్పుడది నాగపూరులో స్కూలు హెడ్—మిస్ట్రెసుట. పోయిన వేసంగి సెలవుల్లో ఇక్కడో వారం ఉండి వెళ్ళింది. ఆ వారంలోనూ తనమీద ఎంత సానుభూతి చూపించిందో— ! బానిసలనీ, స్వేచ్ఛనీ, సంకెళ్ళనీ— సేల్స్‌మన్‌లా ఏవి టేవిటో మాట్లాడింది తన్ను

ఈ జన్మలో ఏ మగవాడినీ వరించదలచుకోలేదుట. ఆ మాటే తర్వాత ఎప్పుడో ఆయనతో అంటే— "బహుశ ఆడదాన్నే వరిస్తుందేమో మీ ఫ్రెండు!" అన్నారు— పాపం ఇందిర ! పెళ్ళి చేసుకున్నందు వల్ల జీవితమంతా బురదయి పోతుందని దాని ఘట్టి నమ్మకం కాని, తనకు తెలుసు—ఆ వెన్నెల, తనకు తెలుసు— ఆ నీడలు అవన్నీ ఎవరికి మాత్రం ఎలా చెప్పగలదు ?

—సినిమా మొదలయింది

మూర్తి కవతల పిల్లలు కూర్చున్నారు విడుదలయి నెలరోజులు దాటిందేమో, ఆ సినిమాకంతగా జనం లేరు ఆమె కూచున్న సోఫామీద మూర్తి—చెయ్యి, ఎప్పుడో ఒక్కసారి అప్రయత్నంగా జారి భుజంమీద పడ్డది

ఆమె గుండె ఝల్లుమన్నది. వెంటనే సిగ్గుపడ్డ ది ఆమె

ఇద్దరి పిల్లల తల్లి తను—ఏమిటిది ! చీకటిలోనే ఆయనవైపు చూసింది మూర్తి దృష్టి తెరమీదే ఉంది అతని చేతి చుట్టులోనే ఆమె ఉంది — 'ఈ శ్రీరామరక్షని నా కెప్పుడూ ఉంచు భగవాన్' అనుకుంది రాధమ్మ

రాత్రి ఇంటికి వస్తుంటే చెప్పాడు మూర్తి— "ఆ గుమాస్తా ఉద్యోగం ఇంకో వారంలో ఎవరి కయినా ఇచ్చేయమన్నాడు ఆఫీసరు—"

"ఓహో—" అంది రాధమ్మ

"ఆ ఒక్క ఉద్యోగానికే మొత్తం పదహారు మంది ఉన్నారు మరి—" అన్నాడు మూర్తి వివరిస్తున్న ధోరణిలో

"మన రాజ్యలక్ష్మమ్మ మనవడు బియ్యే పాసయ్యాడండీ—భుజంగరావనీ—మొన్నోసారి మనింటికి వచ్చాడు కూడాను—"

మూర్తి ఏమీ మాట్లాడలేదు అంటే, తను చెబుతున్నది ఆయనకు అయిష్టం కాదన్నమాట "తల్లితండ్రీలేని కుర్రాడు కదా; వాడి కో నీడ దొరికితే, వాడినో ఇండివాడిని చేసి కన్ను మూయాలని ఆమె కాంక్ష—"

రిక్షా ఇంటిని సమీపిస్తుంది

"కాని, ఇలాటి విషయాల్లో మన ఇష్టాయిష్టాల ప్రమేయంలేదు రాధా ! ఆఫీసు సక్రమంగా నడవడానికి తెలివీ, నిజాయితీ ఉన్నవాళ్ళు కావాలి—" అన్నాడు మూర్తి

"నిజమే !" అంది రాధమ్మ ఇంకేమీ అనలేదు. అనవలసిన అవసరంలేదు

ఆమె ఎరుగును— ఇంకో పదిరోజుల తర్వాత చాల నెమ్మదిగా ఆయనే వచ్చి చెబుతారు "ఆ ప్రభాకరం ఏమో అనుకున్నాను ఘట్టివాడేస్మీ.. మా ఆఫీసరే మెచ్చుకున్నాడు రేపు రమ్మని ఆర్డరిచ్చాడు—" అని

ఇల్లు చేరేసరికి మల్లిగాడు నిద్రపోయాడు. సీత ఆరోసారిగా అడిగింది— "అమ్మా, మరే సినిమాలో వాళ్ళు అట్లా వానలో తడిశారే, వాళ్ళకి జబ్బుచెయ్యదూ ?—"

"చేస్తుందమ్మా— కాని, వాళ్ళని తడవద్దని చెప్పడానికు అమ్మ లేదుగా, అందుకని అట్లా తడుస్తారు" అంది రాధమ్మ, మల్లిని మంచంమీద పడుకోబెడుతూ,

కాళ్ళు కడుక్కుని భోజనానికి వచ్చాడు మూర్తి

"—అన్నట్టు, మొదటి తారీఖునుండి వాళ్ళిద్దరికీ ట్యూషన్లు ఏర్పాటు చేం స్తున్నా—" అన్నాడు

"వాళ్ళు చదివే క్లాసులకి మహ ట్యూషన్లెందుకండీ—"

"నువ్వు వీళ్ళకు పాఠాలు చెప్పి, బడికి తయారుచేసి, ఆఫీసు—వేళకు నాకు అందించి—" అంటూ చేతిచుక్కకోసం చేంబు జాపాడు మూర్తి.

"ఏమీ ఫరవాలేదులెండి ! రేపటినుండి ఇంకో పావుశేరు ఎక్కువ పాలు తీసుకుంటున్నా — పిల్లలతోబాటు మీరూ తాగండి—" అంది రాధమ్మ, సీతకు మజ్జిగ పోస్తూ

మూర్తి కళ్ళలోని మనసు ఆమెకంట పడలేదు

"మరి మల్లిగాడో—?" అన్నాడు మూర్తి

"ముందర మీరు కానివ్వండి. వాడిని నిద్ర లేపి అన్నం కలిపి పెడతా" అంది మల్లిగాడి అమ్మ

. ఆ రాత్రి

ఒకవేళప్పుడు ఉలిక్కిపడి లేచాడు మూర్తి

సన్నగా — రాజకీయాలలో నిజాయితీలా— వెలుగుతూంది దీపం. అవతల మంచంమీద పిల్లలిద్దరి ప్రక్కగా పడుకుని ఉంది రాధమ్మ

తెల్లటి చీరతో — మల్లె పూదండలా ఉంది అనుకున్నాడు మూర్తి

హాల్లోకి నడిచాడు . కిటికీలోంచి బయటికి చూశాడు ఆకాశంలోంచి ఎవరో వెండిని కరిగించి పిరబోస్తున్నారు మొరార్జీదేశాయి గుర్తుకొచ్చాడు మంచినీళ్ళు తాగుదామనుకున్నాడు మూర్తి

హాల్లో దీపం వెలిగింది

"నువ్వెందుకు లేచావిప్పుడూ?"

"పగలల్లా అక్కడ పనిచేసొచ్చి రాత్రిళ్ళు మేల్కొంటే ఒళ్ళేమయి పోవాలని—" అడక్కుండానే మంచినీళ్ళిచ్చింది రాధమ్మ నీళ్ళు తాగి, గదిలోకి నడిచాడు మూర్తి

ఆమె కూచుంది

"ఇందాక ఓ కలొచ్చింది రాధా . రెండు సింహాలు వచ్చాయి — ఎంత పెద్దవనుకున్నావు! వాటి ఎదుట నేను విల్లుని ఉన్నానన్నమాట చేతిలో కర్రకూడాలేదు హఠాత్తుగా ఒక్కసింహం నామీదికి ఉరికింది కెవ్వుమని ఉలిక్కిపడ్డాను—!" అన్నాడు మూర్తి

"సింహమంటే పార్వతిదేవి వాహనమండీ ! మంచిది మీ కల—" అంది రాధమ్మ—

"ఓహో!" అన్నాడు

ఇంకాస్సేపటికి నిద్రలోకి పొయ్యాడు మూర్తి

ఆమెకు తెలుసు— సింహంకాదు, ప్రళయమే వచ్చినా ఆయన భయపడరని

ఆమె తన చేతులార నిద్రపుచ్చితే ముచ్చటగా ఉంటుందని అతడికీ తెలుసు

వాళ్ళ ఇద్దరికీ తెలుసు ఆ సొంపు—

—ఆ ఊళ్ళోనే, ఇంకో ఇంట్లో — ఇందిరలాంటి మనిషి, పడకమీద ఇటు పొర్లి పడుకుంది. ★

[illegible]
[illegible]న్నాడు
"టేబుల్ టెన్నిస్ ఆడ్డానికి వెళ్లావా ?"
కృష్ణమూర్తి అడిగాడు
"లేదు"
"మరింకెక్కడికి వెళ్లావు ?"
"ఊరికే అలా షికారుకు వెళ్లాను"

తామరకొలను

13 వ పేజీ తరువాయి

కృష్ణమూర్తి ఆశ్చర్యపోయాడు రమేశ్ ఒక్క రోజు ఆట మాత్రం తప్పించుకునేవాడు కాదు పింగ్‌పాంగ్ నేర్చుకున్న కొత్తల్లో క్లాసులు కూడా ఎగ్గొట్టి ఆడేవాడ పింగ్‌పాంగ్ అంటే, నిద్ర [illegible] రమేశ్ ఆడటానికి వెళ్లలేదంటే!

తమ్ముడు ఓ సమస్యగా కనిపించాడు కృష్ణమూర్తికి

రమేశ్ ఫోటోవైపే చూస్తున్నాడు

"ఫోటో బాగా వచ్చింది కదూ? శాంతే లేచి వస్తున్నట్టుందేమో అనేలా ఉంది"

రమేశ్ మృదువుగా అన్నాడు "ఫోటో తీసెయ్, అన్నయ్యా!"

"ఏం, బాగా లేదా ?"

"ఎంత బావుంటే మాత్రం, ఫోటో తగిలించినంతమాత్రాన ఎదిన తిరిగి రాదుకదా తీసెయ్ అన్నయ్యా"

"ఫరవా లేదు; ఉండనివ్వరా"

"ఊహుఁ, నీకంతగా కావాలనుంటే, నీ గదిలో పెట్టుకో ఇక్కడ మాత్రం వద్దు"

కృష్ణమూర్తి ఆశ్చర్యంగా తమ్ముడివైపు చూశాడు

రమేశుడి మొహం గంభీరంగా ఉంది

వదినా, మరదుల మధ్యనున్న స్నేహ బాంధవ్యాల విషయం కృష్ణమూర్తికి తెలియనిది కాదు. అయితే ఈ విశ్వాసమంతా ఇంత తొందరగా మాసిపోయిందా ? చనిపోయినవాళ్లను మరచిపోవటం కన్నా, మంచి పని వేరొకటి లేదు కాని, ఇంత త్వరగా, అందులోనూ రమేశ్ శాంతను మరిచిపోయాడా ? ఆమె ఫోటోను చూడటం కూడా అతడికి అసహనీయమైపోయిందా ?

కృష్ణమూర్తి నెమ్మదిగా "ఇక్కడుంటే, నీకు కలిగే నష్టమేమిటి" అన్నాడు

రోజూ ఆ ఫోటోను చూస్తుంటాలి ఆ బాధ నేను భరించలే నన్నయ్యా ఆ ఫోటో అక్కడి నుండి తీసెయ్యి"

"అవునులే, శాంత బ్రతికున్నప్పుడు, నీకు కబుర్లకూ, పనిచేసి పెట్టటానికి కావలసివచ్చింది ఆమె చనిపోగానే ఆమె జ్ఞాపకార్థం ఏదీ వి[illegible]రాదంటున్నావు తన ఫోటో ఉంటే కూడా భరించలేవా? ఆమె బ్రతికినన్ని రోజులూ నువ్వు చూపిన స్నేహ విశ్వాసాలు కేవలం నటనే అన్నమాట!

కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉండగానే రమేశ్ గబగబా తన గదిలోకి వెళ్లిపోయాడు రమేశుడి ఈ ప్రవర్తన కృష్ణమూర్తికి అర్థం కాలేదు

కడుపుకు అన్నంలేనివాళ్ల కృశించిపోయినట్టు రమేశ్ రోజురోజుకూ చిక్కిపోతున్నాడు భోజన పానాదుల్లోను, ఆటపాటల్లోను మునుపటిలా ఆసక్తిలేదిపుడు ఇదివరకు ఒక్క నిముషం కూడా ఇంట్లో కాలు నిలిపేదికాదతనికి ఎప్పుడూ తిరగటమే ఎంతో ఉల్లాసంగా పక్షిలా విహరించే రమేశ్, రెక్కలు విరిగిన పక్షిలా అయిపోయాడు

భోజనం, టిఫిన్ తినేటపుడు కూడా ఆత్రుతే. తొందరగా తినేసి పరిగెత్తేవాడు. కాని ఎప్పుడూ తన దుస్తుల విషయంలో అశ్రద్ధ చేసేవాడు కాదు

క్రాపు దువ్వుకోడానికి అరగంట పట్టేదిక ఇమాటు, బూటు, టై కుదరటం పెద్ద సమస్య అతడికి ఎన్నోసార్లు ఆ సమస్యను శాంతే పరిష్కరించేది. దుస్తుల సమస్య తీరాక, వదిన—గదిలో ప్రవేశించి ఆమె వాడే పౌడరును శుభ్రంగా రాసుకునేవాడు. [illegible]

తామరకొలను

13-వ పేజీ తిరువాయి

చల్లమని వదిన—ముందు హాజరయ్యేవాడు.

"ఎలా ఉంది వదినా" అని అడిగేవాడు.

శాంత "బాగున్నావు" అని చెప్పేవరకూ వేధించేవా డామెని

"నా పౌడ రెండుకని ముట్టుకున్నావు" అని శాంత అడిగితే

"నా చేతికి అందేలా పెట్టటం మీదే తప్పు" అని అతి సహజంగా తప్పంతా వదిన మీదికే నెట్టేసి స్నేహితులను కలుసుకోవటానికి వెళ్లిపోయే వాడు

ఇప్పటి రమేశ్‌లో చలనమే లేదు రాతిలా బిడుద్దైపోయాడు ఇల్లు వదిలి కదలటమే లేదు ఎపుడైనా వెళ్లినా, స్నేహితుల కంట బడకుండా తప్పించుకుని వంటరిగా తిరుగుతూ ఉండిపోయి రాత్రి పది గంటలకు ఇల్లు చేరుకునేవాడు మొదటి మారు అలా చేసినపుడు ఇంట్లో అందరూ గాబరా పడ్డారు

సుశీలమ్మగారు కొడుకు ఏద్త్తైనా చెడు సావాసాల్లో పడ్డాడేమోనని అనుమానించారు

ఓరోజున రమేశ్ సాయంకాలం వాలుగ్గంటలకు ఇల్లు వదలినవాడు రాత్రి ఎనిమిదిన్నరయినా ఇంటికి రాలేదు వాడికోసం వచ్చిన స్నేహితులకు జవాబు చెప్పలేక విసుగు — పుట్టింది సుశీలమ్మగారికి

సుమారు ఎనిమిదిన్నర ప్రాంతాన కాంతరాజ్ స్నేహితుడిని వెతుక్కుంటూ వాలుగవమారు వచ్చాడు

"రమేశ్ ఇంకా రాలేదా ?"

"లేదు"

"ఎక్కడి కెళ్లాడో తెలుసా ?"

"తెలీదు"

"సరే, అయితే వా డొచ్చేదాకా కూర్చుంటాను" అంటూ లోపలికొచ్చి కూర్చున్నాడు

కాంతరాజ్ రమేశుడి ఆప్తమిత్రుడు రమేశుడికి అతని దగ్గర ఉన్నంత చనువూ, స్నేహమూ, ఆత్మీయతా మరింకెవరి దగ్గరా లేవు

చదువులో, ఆటపాటల్లో, సినిమా హాల్సులో ఎప్పుడూ ఇద్దరూ కలిసి మెలిసి తిరిగేవారు ఒకరి నొకరు విడిచిపెట్టి ఉండేవారు కాదు

కాంతరాజ్ కుర్చీమీద కూర్చుని అడిగాడు

"రమేశ్ ఎక్కడికెళ్లాడో మీతో చెప్పలేదా ?"

"ఊహుఁ మాతో అసలేమీ చెప్పనే చెప్పడు"

"నేను కొన్ని విషయాలు చెప్తాను మీరు గాబరాపడరాదు"

ఏమి అశుభవార్త వినాల్సివస్తుందేమో వని సుశీలమ్మగారి గుండె దడదడా కొట్టుకుంది

కాంతరాజ్ కాస్సేపు మాట్లాడకుండా మౌనంగా కూర్చున్నాడు ఉన్న విషయం చెపుదామా వద్దా అని ఆలోచిస్తున్నట్టుంది అతడి వైఖరి

సుశీలమ్మగారు మనసులోని ఆరాటాన్ని ఆపుకోలేక

"ఏం చెప్పాలనుకుంటున్నావో దాచకుండా చెప్పు బాబూ" అన్నారు

"రమేష్‌కు ఇప్పుడు దేనిలోనూ ఆసక్తి, ఉత్సాహమూ లేదు."

"దేనిలోనూ అంటే ?"

"చదువూ, ఆటపాటలూ .... జీవితంలోనే అతడికి మునుపటిలా ఆసక్తి లేదు ఇప్పుడు అసలు మాతో కలిసి తిరగటంలేదు ఏదో పరధ్యానంగా ఉంటాడు"

"అదేమో నిజమే మేమూ చూస్తూనే ఉన్నాం కాని, ఏం చెయ్యగలం ? శాంత పోయినప్పటినుండి ఆ బెంగతోనే చిక్కి సగమయిపోయాడు"

"అవును నాకూ అలాగే అనిపిస్తోంది ఏదో కొన్ని రోజులు అలా ఉంటాడు; సరిపోతుంది లెమ్మనుకున్నాను కాని, పరీక్షలు దగ్గరకొస్తున్నా గాని, వాడిలో చలనమే లేదు ఉదాసీనంగా ఉండిపోయాడు

"ఇలా అయితే వీడు నిజంగా పాసవుతాడా ? శాంత పోయిన దుఃఖం కడుపులో పెట్టుకుని తిరుగుతున్నాం మేమంతా ఇంత పట్టించుకుంటే, ఏం గతి నాయినా ?

"నేనూ అదే అడిగాను ఇలా చదివితే నువ్వు ఎలా పాసవుతావని. ప్యాసు కాకపోతే పోయింది, డాక్టర్నయి ఎవరిని ఉద్ధరించాలి గనుక. నాకు ప్యాసూ, ఫేలూ—రెండూ ఒకటే అనేశాడు. మా ప్రొఫెసర్ కూడా అడిగారు; ఏమి టిలా ఉన్నావని."

సుశీలమ్మగారి మొహంలో దుఃఖచ్ఛాయలు అలుముకుంటున్నాయి కాసేపు మెదలకుండా ఉండి

"మా దగ్గర అస్సలు నోరు విప్పడు రమేశ్ నువ్వతడి స్నేహితుడివి వాడి మనసులో ఏముందో కాస్త అడిగి తెలుసుకో బాబూ" అన్నారు విచారంగా

"నేనేమో అడుగుతాననుకోండి కాని ఇప్పుడతడు మునుపటిలా మనసు విప్పి మాట్లాడటం లేదు చాలా మారిపోయాడు రమేశ్"

"అది నిజమే క్రమంగా సరిపోతాడులే అనే ఆశతోనే, అనే నమ్మకంతోనే ఇలా ఉన్నాం"

కాంతరాజ్ లేచి నిల్చుని.

"నే నిక వస్తానండి నేను మీతో ఇలా మాట్లాడిన సంగతి అతడికి తెలియనివ్వకండి నేనూ సమయం చూసి కదిలిస్తాను" అన్నాడు

"అలాగే నాయినా; మీరే అతడిని మళ్లీ మనుష్యుల్లో పడేయాలి"

కాంతరాజ్ వెళ్లిపోయాక కూడా సుశీలమ్మగారు అలాగే కూర్చుండిపోయారు

ఇంటికి వచ్చిన కృష్ణమూర్తి చీకట్లో కూర్చున్న తల్లిని చూసి

"చీకట్లో కూర్చున్నా వేమిటమ్మా" అంటూ తనే లైటు వేశాడు

రమేశ్ ఇంటికి వచ్చేసరికి రాత్రి పది గంట అయింది అంతవరకూ కృష్ణమూర్తి, సుశీలమ్మగారూ, శేషగిరిరావుగార్లు అతడి గురించే మాట్లాడ కుంటున్నారు


సుశీలమ్మగారు రమేశ్ రాగానే

"కాళ్లు కడుక్కుని రా వడ్డిస్తున్నా" అన్నారు

"నా కాకలిగా లేదమ్మా"

"అలా అంటావేమిటి ? మధ్యాహ్నం టిఫిన్ కూడా తినలేదు కాస్త ఎంగిలిపడుదువుగాని రా" అని బలవంత పెట్టారు

వృధాగా వాదించడాని కిష్టంలేక వెళ్లి కంచం ముందు కూర్చున్నాడు రమేశ్ అన్నం తింటున్న కొడుకువైపు చూశారు సుశీలమ్మగారు.



ప్రతి చెంచా గ్రైమిక్స్‌లో
ఆరోగ్యవంతమైన వెలుగు
మధురమైన తృప్తి

GRYMIX

అందరు వివేకవంతులైన తల్లులవలె మీరు గ్రైమిక్స్‌యందు నమ్మిక ఉంచండి అది మీ పాపను ఆరోగ్యంగా మరియు ఆనందంగా ఉంచును

గ్రైమిక్స్ పొట్టనొప్పి, వాయువు, కడుపు బాధలను నిశ్చయంగా వెంటనే నివారించును

గ్రైమిక్స్ మనోహరమైన రుచిగలది పాపలందరికీ అది చక్కగా నచ్చుతుంది

గ్రైమిక్స్ పాపలకు పళ్ళువచ్చేటప్పుడు తల్లిపాలు మాన్పించేటప్పుడు వారిని సంతోషంగా వుంచును



మీ బిడ్డకు గ్రైమిక్స్ యివ్వండి - వాడు ఆరోగ్యవంతమైన బిడ్డగా పెరుగుటను చూడండి

బర్నాల్ మరియు ఫెనాక్స్ తయారుచేయు Boots బూట్స్ కంపెనీవారి శ్రేష్ఠమైన ఉత్పత్తి

— NATIONAL BG-13463 —

తామరకొలను

ఎలా ఉన్న కుర్రాడు ఎలా అయిపోయాడు!

అతడి క్రాపు ఎప్పుడూ చెరిగేది కాదే. ఇస్త్రీ చెయ్యని షర్టు, పైజామాలు వేసుకునేవాడా?

కొంటెతనం తొంగిచూసే కళ్లలో ఇప్పుడు గాంభీర్యం చోటు చేసుకుంది. నిండు బుగ్గలు లోతుకు పోయాయి.

చక్కగా ముస్తాబయి గాని, గుమ్మం దాటని కొడుకు చెదిరిన క్రాపు, మాసిన గుడ్డలతో ఊరంతా తిరిగి వచ్చాడు.

ఏదో చెబుదామని నోటిదాకా వచ్చిన మాటలను అతి కష్టంతో ఆపుకున్నారు సుశీలమ్మగారు.

కాంతరాజ్ స్నేహితుడి పరిస్థితికి కుమిలిపోతున్నాడు. కాని, రమేశ్ అతడితో మాట్లాడే అవకాశమే ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు.

ఒకరోజు రమేశ్ బయటికి వెళ్లటాన్ని గమనించి, అతడి వెనకే బయల్దేరాడు కాంతరాజ్.

"ఎక్కడికి వెడుతున్నావ్?"

"అలా తిరిగి వద్దామని".

"పద; నేనూ వస్తాను."

"నువ్వెందుకూ? టేబుల్ టెన్నిస్‌కు వెళ్లవా?'

"నువ్వు వస్తావా ఏం?"

"లేదు; నాకు ఆడాలనిలేదు; నువ్వు వెళ్ళేట్టయితే వెళ్ళు."

"నేనూ వెళ్ళనీరోజు. నీతోనే వస్తాను" అంటూ మొండికేశాడు కాంతరాజ్.

రమేశ్ ఇహ చేసేదేమీలేక అంగీకరించాడు.

ఇద్దరూ మౌనంగా చెరువువైపుకు నడిచారు. చెరువు ఒడ్డున ఉన్న లతా—కుంజపు నీడలో ఉన్న రాతి బెంచిమీద కూర్చున్నారిద్దరూ.

కాస్సేపు మౌనం రాజ్యం చేసింది.

ఆఖరికి కాంతరాజే మౌనాన్ని భగ్నంచేస్తూ:

"ఈ రోజు హాస్పిటల్‌కు రాలేదేం?" అని అడిగాడు.

"రావాలనిపించలా" పరధ్యానంగా బదులు చెప్పాడు రమేశ్.

"కులాసాగా ఉన్నావా?"

"నాకేం? రాయిలా ఉన్నాను."

కాంతరాజ్ ఓ నిముషం మాట్లాడలా. రమేశ్ చెరువులోని నీళ్ళవైపే చూస్తున్నాడు.

నీలాకాశంలో ఒకదాని నొకటి తరుముకుపోతున్న తెల్లని మబ్బులు, పొడుగ్గా ఎదిగిన సర్వీచెట్ల నీడలు చెరువునీటిలో ప్రతిఫలిస్తున్నాయి. తెల్లటి కొంగలు రెక్కల చప్పుడు చేసుకుంటూ పారిపోతున్నాయి. చల్లటి చిరుగాలికి లేచిన చిన్నచిన్న అలలచుట్టూ ప్రకృతికూడా స్తబ్దంగానే ఉండటం చూసి, మళ్ళీ లోపలకు వెళ్ళిపోతున్నాయి.

"రమేశ్!"

"ఏం?" గడుసుగా ధ్వనించింది రమేశుడి కంఠస్వరం.

"ఇలా అయిపోయావేం నువ్వు?"

"ఏమయ్యానేం?"

"నీకే తెలియాలి; మనుపటిలా లేవు మరి."

"నేను మామూలుగానే ఉన్నాను. నీ కళ్ళకే ఏమైనా జబ్బు వచ్చిందేమో."

"కాదు. నువ్వింత ఉదాసీనంగా ఏనాడూ ప్రవర్తించి ఎరుగవు."

"మనం ఆశా ఆకాంక్షలను పెంచుకోరాదు. అన్నిటికన్నా ముఖ్యమైంది, మమతను అసలే పెంచుకోరాదు రాజూ! నువ్వెవరితోనయినా కొంచెం స్నేహంగా ఉన్నావో, మళ్ళీ బాధ తప్పదన్నమాటే. వ్యామోహముంది చూశావు! దీనంతచెడ్డది మరొకటిలేదు. అందుకే నేనికమీదట ఎవరితోనూ స్నేహ, విశ్వాసాలను పెంచుకోరాదని నిశ్చయించుకున్నాను."

చివరి మాట పలికేటప్పుడు రమేశుడి గొంతు జీరబోయింది.

"చూడు రమేశ్! ఇలాంటి విరక్తి, వేదాంతం మనలాంటి వాళ్ళకు తగదు. నలుగుతో, మాటామంతీ అంటూ ఉన్నాక సహజంగానే వ్యామోహం కలుగుతుంది. ఇలాంటి బంధం మహామహులకే తప్పలేదు; మనకు సాధ్యమా?"

"ప్రస్తుతానికి సాధ్యమనే అనుకుంటున్నా మరి. జీవితాన్నుండి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను."

"అది పిరికిపంద లక్షణం."

"కావచ్చు. కాని, నేను మాత్రం ఈ రకమైన జీవితాన్నుండి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను."

రమేశుడి మాటలు విని, కాంతరాజ్ స్తబ్దుడయిపోయాడు. ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియక కాస్సేపు మెదలకుండా ఉండిపోయాడు.

"కాని, రమేశ్! నేనో మాట చెప్పనా? మనం ఇంకొకరికి ఉపకారం చెయ్యకపోయినా, బాధ మాత్రం పెట్టరాదు. ఆ విషయమైనా ఒప్పుకుంటావా?"

"ఒప్పుకుంటాను."

"ఇప్పుడు నీ పరిస్థితి చూసి మీ అమ్మ, నాన్న, అన్నయ్య ఎంత బాధపడుతున్నారో తెలుసా? వాళ్ళంతా నిన్ను ప్రేమిస్తున్నారన్న విషయం మరిచిపోకు. మీ అమ్మ నీమీద ఎన్ని ఆశలు పెట్టుకుందో తెలుసా?'

"తెలుసు."

"కాని, యిప్పుడు నువ్వు నీ కర్తవ్యాన్ని మరిచిపోయి ఈ జీవితాన్నుండి పారిపోవాలని చూస్తున్నావ్. ఇది తప్పుకాదూ? నీ లక్ష్యం ఏమిటి? ఈ మారు పరీక్ష పాసయి రోగాలతో బాధపడుతున్న వేలాది మందిని కాపాడాలనుకున్నావే! నువ్వు మా ముందు వర్ణించి చెప్పిన ఆ ఆదర్శ జీవితం ఎక్కడుంది రమేశ్?"

రమేశ్ ఉదాసీనంగా అన్నాడు:

"నేను డాక్టరయి మాత్రం చేసేది ఏమిటి లెద్దూ! ఒక్క రమేశ్ డాక్టరు కాకపోతేనేం?— ఈ రోజుల్లో డాక్టర్లకేంలోటు? ఎక్కడ చూసినా మెడికల్ కాలేజీలూ, లెక్కలేనంతమంది డాక్టర్లూనూ. నేనొక్కడిని డాక్టర్ కాలేకపోతే, ప్రపంచం మునిగిపోదు లేవోయ్."

"ఏం మాటలురా భాయి అవి! నీ నేర్పు, బుద్ధి అందరికీ ఉంటాయనుకున్నావా? నిన్ను మన ప్రొఫెసర్లు ఎంతగా మెచ్చుకునేవారో మరిచిపోయావా? ఈ వృత్తిలో నీ కెంత ఉజ్వల భవిష్యత్తు ఉందో నీకు తెలుసా? నువ్వు ఎంత మందిని కాపాడాలో ఎవరికి తెలుసు?"

రమేశ్ వ్యంగ్యంగా అన్నాడు:

"హుఁ నేనూ.... కాపాడటం! అదంతా వట్టి బూటకం కాంత్! మనం కేవలం మానవ మాత్రు

తామరకొలను

లం. బ్రహ్మ రాసిన దాన్ని తప్పించటానికి మన మెవర్ళం ? మనం విధి చేతిలోని కీలు బొమ్మలం మాత్రమే. వైద్యవృత్తి ఉంది చూశావు ? అది వట్టి నటన, దాన్నుండి ప్రజలకు ఏ మాత్రం ప్రయోజనంలేదు. ఎవరి కర్మ వాళ్ళు అనుభవిస్తారంతే."

రమేశుడి మాటలకు కాంతరాజ్ తెల్ల బోయాడు. కారణం: రమేశుడు దేవుడు, విధి, కర్మలాంటి మాటలను నమ్మేవాడుకాదు. ఇది కాంతరాజ్‌కు బాగా తెలుసు.

"అయితే ఈ మారు పాసవుతాననే నమ్మకం లేదా ?"

"నేను పరీక్షకు వెళ్ళనే వెళ్ళను; ఇహ దాన్ని గురించి బెంగేమీ లేదు."

కాంతరాజ్ ఈమారు నిజంగానే గాబరా పడ్డాడు. రమేశుడి చేతిని తనచేతుల్లోకి తీసుకుని:

'రమేశ్! నీ భవిష్యత్తు పాడు చేసుకోకు నా కోసం, నీ కోసం, మీ తల్లిదండ్రులకోసం కాస్త ఆలోచించు" అన్నాడు అతడి కంఠం రుద్ధమైంది కళ్ళు చెమ్మగిల్లాయి.

రమేశ్ జవాబు చెప్పలేదు. అతడి నిశ్చయానికి తిరుగులేదన్న సంగతి అతడి మొహమే చెప్తోంది అది కాంతరాజ్ గ్రహించాడు.

"తొందరపడకు రమే !"

"నన్నిక విసిగించి బాధపెట్టకురా బ్రదర్ నాకేమీ అక్కర్లేదీ ప్రపంచంలో, ఎక్కడికైనా పారిపోవాలనిపిస్తోంది. ఇహ ఈ విషయం ఇక్కడికి వదిలేయ్."

"నీకు నిజంగా ఎక్కడికైనా వెళ్ళాలనుందా?"

"అవును."

'పరీక్షలకు ఇంకో నెలరోజులు మాత్రమే ఉన్నాయ్"

అవును. నువ్వు పరీక్షలు బాగా రాయి."

"మరి నువ్వో ?"

"నాకా బెంగేంలేదు ఊరు వదలి ఎక్కడికైనా వెళ్ళిపోవాలని ఉంది."

కాంతరాజ్ ఇహ ఏమీ మాటాడలేకపోయాడు.

చీకటికాంత తన నాలుగు చెరగుల్లో లోకాన్ని మెల్లిమెల్లిగా కప్పుకుంటోంది. సర్వీ చెట్ల సందుల్లోనుండి సన్నగా ఈలలు వేస్తూ వస్తోంది గాలి లతా—కుంజం ప్రక్కనున దీపంనుండి కాంతి మందంగా ప్రసరిస్తోంది.

"ఇహ వెడదామా" అన్నాడు కాంతరాజ్.

"నువ్వు వెళు. నేనింకా కాస్సేపు ఉండివస్తాను."

"నివ్విక్కడినే వదిలి నేను వెళ్ళలేను నా మాట విని, నాతో వచ్చేయ్."

అతడి మాటల్లో ఉన్న ఆరాటాన్ని గమనించి రమేశ్ నవ్వాడు.

"నే నెప్పటికీ ఆత్మహత్య చేసుకోను. నేను పిరికివాడనని అన్నావు. ఆ మాట నిజమే— ఒప్పుకుంటున్నా" అంటూ, జేబులోనుండి సిగరెట్ తీసి వెలిగించాడు. కాంతరాజ్ విస్మయానికి అంతులేదు. అతడికి తెలిసినంతలో రమేశుడికి సిగరెట్ అలవాటు లేదు.

(సశేషం)



'పెంచిన ప్రేమ' లో భానుమతి.

సరాగమాల

11—వ పేజీ తరువాయి

సాయంత్రం 6 గంటలకు వారి జీవం ఏ గంధర్వ లోకాలకో తరలిపోయింది.

వారు రాణించ ప్రారంభించింది కన్నడ చిత్రసీమలో సంగీత దర్శకునిగా కైనా, ప్రవేశించింది నేపథ్య గాయకునిగా తెలుగు చిత్రసీమలోనే. "పక్కింటి అమ్మాయి" "ఆదర్శం" చిత్రాలలో అశ్వత్థామ ఆధ్వర్యాన పాటలు పాడారు. ఆ తరువాత కొన్ని రోజులు సహాయ సంగీత దర్శకునిగా పనిచేశారు. వారు స్వంతంగా సంగీత దర్శకత్వం వహించిన మొదటి చిత్రం "భక్త కనకదాస" కన్నడ చిత్రం. ఆతరువాత అచిరకాలంలోనే పదిహేను కన్నడ చిత్రాలకు సంగీత దర్శకత్వం నిర్వహించారు. ఇంత స్వల్పకాలంలో ఇంత ఖ్యాతి గడించిన మరొకరిగా లేరనే చెప్పవచ్చు. తెలుగుదేశం వారి మధుర సంగీతాన్ని "స్వర్ణగౌరి" లో విన్నది; పెథావన్నది ఒకటో రెండో పాటలు చేసిన కన్నడ చిత్రాలు సెట్సపై అయిదో ఆరో ఉంటాయి.

"స్వర్ణగౌరి" విడుదలైనప్పుడు వారిని కలుసుకున్నాను. మనిషి చూడటానికి సన్నంగా, బలహీనంగా ఉన్నా, కళ్ళు మాత్రం జ్యోతులలాగా వెలిగేవి. ఆ తరువాత ఎన్నోసార్లు కలుసుకున్నాను. కాస్త శాస్త్రీయ వాసన గల పాట రికార్డింగ్ జరుగుతుంటే "నీకు నచ్చే పాట" అని పనివేళ వారు ఫోన్ చేయించి పిలిపించేవారు. ఎప్పుడు కనపడినా, యేదో ఒక చలోక్తి విసిరి యితరులను నవ్వించి, తాము నవ్వేవారు. ప్రఖ్యాత పాటకులు శ్రీనివాస్, జానకిలతో ఎంత హాయిగా, హాస్యంగా మాట్లాడేవారో, కోరస్ పిల్లలతోను, వాద్యగాండ్రతోను అదేవిధంగా కలుపుగోలుతనం ప్రదర్శించేవారు.

వారికి హిందుస్థానీ సంగీతంలో ప్రావీణ్యత ఉండుటవలన వారి వరసలలో హిందుస్థానీ ఛమక్కులు మెరుస్తుండేవి. కొద్ది వాద్యాలతోనే ఎంతో విందైన శబ్దాన్ని వినిపింపజేయగల శక్తి వారి స్వంతం. వారితో మాట మంచితనమే కాక, వారి చేతలో కూడ మంచి పనితనం కనిపించేది. అటువంటి వెంకట్రావు ఇక మనకు లేరు. గంధర్వుల స్వంతమైనారు. ఇక కనపడగానే, "కూకో కూకో మ్మంటే కూకోవేం" అని యాసగా యెవర్ని పలకరిస్తారు? శాస్త్రీయ గీతం రాగానే, ఇది నీ పాట అని చెప్పి నాపై అభిమాన రాగం ఎవరు చిల్కరిస్తారు?

ఒక స్వరకర్త కన్నులు మూశాడు. ఒక దివ్య వీణ తంత్రులు తెగినవి. ఒక గంధర్వకోకిల మనకి కాకుండా ఎగిరిపోయింది.

వారి ఆత్మకు సరస్వతి శాంతి ప్రసాదించుగాక. వారి కుటుంబానికి సంగీతప్రియుల సానుభూతి, సరాగమాల ద్వారా అందజేస్తున్నాను. ★

అది - ఇది - అన్ని

కథానాయకుడి కథ


(కథానాయకుడి కథ: నాగేశ్వరరావు జీవిత చరిత్ర; వెల : 3 రూ.లు; ఎం. శేషాచలం కంపెనీ ప్రచురణ).

అసలక్కడ ప్రారంభం కాకపోయినా బెజవాడ ప్లాట్‌ఫారమ్‌మీద ప్రారంభించి, అక్కణ్ణించి ఫ్లాష్‌బాక్‌గా వెళ్ళి శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ కథనంగా శ్రీ అక్కినేని నాగేశ్వరరావు జీవితాన్ని రూపొందించి దానికే 'కథానాయకుడి కథ' అన్నారు. దానికిందనే 'జీవితచరిత్ర' అని అట్టమీదే పేర్కొన్నారు గనుక, యిది "కథకాదు వాస్తవికత" అని మనం పొరపాటుపడక్కర్లేదు.

ఇందులోని కథ నూరు చిత్రాలకు చెందినది— వాటిలోని బొమ్మలూ, బొమ్మలతోపాటు ఆ 'బొమ్మ'ల్లో నటించిన నటుని జీవితంలోని బొమ్మలూ— యింకా చిత్రాతి చిత్రాలూ— ఎత్తుపల్లాలు ఉన్నాయి. ఇవిగాక ఆ నటుని కష్టాల గట్టూ, అదృష్టాల మెట్లూ మధ్యమధ్య శ్రీ రమణ విట్లూ కూడా ఉన్నాయి. ముఖస్తుతితో ప్రారంభమై నటుడూ — వ్యక్తితో ఆగిన ఈ పుస్తకానికి అలంకరణ 'శ్రీ బాపు' — ఈ 'కథ'లో "నాగేశ్వరరావు"ను శ్రీ అక్కినేనిగా అనక హీరో నాగేశ్వరరావుగా చేసిన అనేకములుపులూ, మదుపులూ ఉన్నాయి. వెలుగులూ నీడలూ వున్నాయి వెలుగులూ జిలుగులూ పెట్టిన, ప్రసాదించిన, సంఘటనలూ, సందర్భాలూ, వ్యక్తులూ ఉన్నాయి,



ఈ బొమ్మలో అమ్మాయి పేరు ఎన్ బాండే. ఆమె వయస్సు 17 మాత్రమే!



అభినేత్రి జానకి (ఫొటో: రూప)

ఉన్నారు. అతని విజయాలూ "ఫెయిల్యూర్"లూ, వాటిని స్టెప్పింగ్ స్టోన్‌లుగా అతను వాడుకున్నతీరులూ ఉన్నాయి.

రెండువాక్యాలను రెండు పుటలనుంచి మచ్చుకి యిక్కడపేర్కొని ముచ్చటగా రూపొందిన ఈ పుస్తకంలోని తతిమ్మా విశేషాల్నీ, వివరాల్నీ దీనిని కొనుక్కునే పాఠకులకే వేరుగా వదిలేస్తాము. (142వ పుట) "నాగేశ్వరరావు ఒప్పుకున్నా, మానినా— ఖాను మతి అన్నట్టు— అతను అదృష్టవంతుడు"— అలాగే ముగింపుగా గాక ప్రారంభంగా ఒకటో ప్రకరణంగా ఈ పుస్తకాన్ని అచ్చువేసిన 164వ పుటలో "నేర్చినదికాదు.... నేర్చవలసినది చాలా ఉంది; చేసిందికాదు, చెయ్యవలసింది చాలాఉంది.."— వెల మూడు రూపాయలు సరసంగా లేకపోయినా కథానాయకుడి కథ సరసంగా రాసిన రమణ, దాన్ని చక్కగా అలంకరించిన బాపు, దాన్ని శ్రద్ధగా అచ్చువేసిన వారికీ ప్రశంస అందవల్సిందే.

అవీ - ఇవీ - అన్నీ

తిలక్ 'ఈడూజోడూ'

ఒక విప్లవాత్మకమైన కథతో రూపొందించిన చిత్రం అనుపమావారి ఈడూ జోడూ పూర్తయిందని, దాని దర్శక నిర్మాత శ్రీ తిలక్ చెప్పారు. ఈ చిత్రంలో గుమ్మడి ఒక విశిష్టమైన పాత్రను,— జగ్గయ్య, జమునలు ప్రణయ జంటగాను వేస్తున్నారు. ఈ చిత్రానికిగాను కొటక్‌డోర్‌తో ఐదారు రీళ్లు తీశారు. దీనికిగాను వీరు స్థానికంగా నుంగంబాకంలోని శ్రీ పి. హెచ్. సుబ్బారావనే ఇంజనీర్ గారి భవంతి వాడుకున్నారట. "గుమ్మడి" (ధరించే పాత్ర) ఇల్లుగా దీనిని వారు ఉపయోగించుకున్నారు. "సెట్ వేసుకోడంకన్నా, యిది కొంత వ్యయప్రయాసలకు సంబంధించినదే గాని, కొత్తదనం కోసం యిలా చేశామన్నారు శ్రీ తిలక్. ఈ చిత్రంలో వీరొక కొత్త నటిని 'మణిమాల' అనే అమ్మాయిని పరిచయం చేస్తున్నారు.

దీనికి సంగీతం పెండ్యాల. కథ, మాటలు పినిశెట్టి యివ్వగా, ఆరుద్ర పాటలు కూర్చారు. సెన్సార్ పూర్తి చేసుకుని ఈ నెలలోనే ఈ చిత్రం విడుదల కాగలదు. పి.

చిత్రాన్ని తెలుగులోనికి తర్జుమా చేయబోతున్నారు. ఈ చిత్రానికి మాటలు, పాటలు రాజశ్రీ; నిర్మాత, సంగీత దర్శకుడు—శ్రీరామ్.

సింహాచలక్షేత్ర మహిమ

కొ ట క్ డో ర్

శ్రీ సరస్వతీ మూవీస్, శ్రీ వెంకటేశ్వర ఫిలింస్ వారు సమర్పిస్తున్న పై చిత్రానికి బి. వి. ప్రసాద్ దర్శకుడు.

విశాఖపట్నానికి ఏడు మైళ్ళ దూరంలో వున్న సింహాచల క్షేత్రంలో జరిగిన చందనయాత్ర మహోత్సవాన్ని చిత్రీకరించడానికి ప్రొడక్షన్ యూనిట్ అంతా బయలుదేరి వెళ్లారు. విశాఖ నుండి సింహాచలక్షేత్రం వరకు పోయే సౌకర్యాలను, వసతుల్ని, ఆచారాల్ని, పర్వతంపైకి ఎక్కుతుండగా మధ్యలో ఉండే పిటి ధారలను, చరిత్రాత్మకమైన మరికొన్ని దృశ్యాలను, ఆ ప్రాంతపు వద్ద తరచు ఉండే "దాసుళ్ళ" అనే జానపద గీత బృందాన్ని, యితర వాయిద్య బృందాలను కూడా చిత్రీకరిస్తారట.

ఈ చిత్రంలో కాంతారావు, రేలంగి, రాజనాల, చలం, రాజబాబు, కృష్ణకుమారి, గిరిజ, శాంతి మొదలగువారు నటిస్తున్నారు.



"పరువు ప్రతిష్ఠ"లో గిరిజ, అంజలీదేవి.



నటి రాజేశ్వరి. [ఫొటో: ప్రభాకర్]

'లవకుశ'

లలితా శివజ్యోతివారి వెండితెర నవల మా కార్యాలయం చేరింది. సుమారు నూట నలభై పేజీలతో చిత్రంలోని చిత్రాలతో శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ కథనంతో ఈ పుస్తకం బాగుంది. ప్రతులకు అన్నపూర్ణా పబ్లిషర్స్, బెజవాడ.

ఢిల్లీలో తెలుగు

సర్టిఫికేటు చిత్రం కులగోత్రాలు చిత్రాన్ని ఢిల్లీలో ఫిల్మిక్స్‌వారు ఈ 'రోవ్'లో చూపించారు. ఈ చిత్రం ప్రేక్షకులను విరివిగా ఆకర్షించిందనీ, ముఖ్యంగా ఫొటోగ్రఫీ బాగా ఉందనుకున్నారని తెలుస్తోంది.

మూవీ గైడు

శ్రీ గోటేటి శ్రీరామారావు సంకలనం చేసిన సినీతారల చిరునామాల పుస్తకం మా కార్యాలయం చేరింది. దీని వెల 50 న. పైసలు. దీని ప్రచురణ శ్రీ తిరువేంకట ప్రచురణ, టి. నగర్, మద్రాస్ 17.

చందమామా ఫిలింస్

చందమామా ఫిలింస్‌వారు వారి తదుపరి చిత్రానికి త్వరలోనే షూటింగు ప్రారంభించ నున్నారు. స్క్రిప్టు వర్కు పూర్తయింది. కథ: కె. వి. ఆర్ ఆచార్య; మాటలు: ఆత్రేయ. చాలకాలం నుండి అంజలీ పిక్చర్సులో ఉన్న పి. సుబ్రహ్మణ్యం ఈ చిత్రానికి దర్శకత్వం చేయబోతున్నారు.

శ్రీ పద్మాలయ

శ్రీ పద్మాలయవారు త్వరలో "[illegible]" అనే పేరుతో "[illegible]" అనే తమిళ

అంజలీ పిక్చర్సు తెలుగుచిత్రం

అంజలీ పిక్చర్సువారు తెలుగు చిత్రానికి ఏప్రిల్ 20 వ తేదీ ఉదయం 5 గంటలకు వీనస్ స్టూడియోలో శాస్త్రయుక్తంగా పూజ జరిపారు.

ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, అంజలీ, రేలంగి, హరనాథ్, గిరిజ, పద్మనాభం, రాజబాబు మొదలగువారుంటారని తెలుస్తోంది.

ఈ చిత్రానికి కథ, మాటలు: డి. వి. నరస

రాజు; ఫొటోగ్రఫీ : కమల్ ఘోష్; కళ : కృష్ణారావు; కూర్పు : ప్రకాశ్; దర్శకుడు : వేదాంతం రాఘవయ్య; నిర్మాత— సంగీత దర్శకుడు : పి. ఆదినారాయణరావు.

పూజకు చిత్ర పరిశ్రమలోని ప్రముఖు లందరూ హాజరయ్యారు.

రేలంగి దత్తత స్వీకారం

ఏప్రిల్ 18 తేదీ సాయంత్రం 6 గంటలకు

అవీ ఇవీ అన్నీ

టి. నగర్ వాణీమహల్‌లో వి. వి. ఎల్. ప్రభాకర్ వ్రాసిన "రాక్షస వివాహం" నాటకాన్ని శాస్త్రయుక్తంగా రేలంగి వెంకట్రామయ్య దత్తత చేసుకున్నారు. ఈ సభకు పిఠాపురం యువరాజా అధ్యక్షత వహించారు. తమిళ దర్శకుడు కె. సుబ్రహ్మణ్యం (మదరాసు స్టేటు నాటక ఎకాడమీ ఉపాధ్యక్షులు) రచయిత గురించి, వారి కుటుంబంలో సాంప్రదాయంగా ఏదో ఒక కళను అనుసరించి ఉండటం, రచయిత తండ్రి శ్రీ పండావారి లక్ష్మీనరసింహారావుగారు కవిత్వంలోను, తండ్రి అడుగుజాడలను అనుసరించిన ఈ యువకవి ప్రభాకర్‌ను, తన సోదరీమణులు సీత, అనసూయలు సంగీతంలో—ఈ విధంగా ఏదో కళలో ఉండటం సంతోషమైన విషయమని అన్నారు. ప్రసిద్ధ సినీ నటుడు వి. నాగయ్యగారు మాట్లాడుతూ కళా పోషణ—అందుకు ఆదరణ గురించి

వివరిస్తూ, ఈనాటి సమావేశం ఎంతో ఆనంద దాయకమనీ, ఇటువంటివే కాక, ఇంకా ఎన్నో రచయితల, కళాకారుల మధ్య సౌహృద్యాన్ని పెంచే సభలు—సమావేశాలు జరగడం తన కోర్కెయని తెలియజేశారు.

ప్రభాకర్ శాస్త్రోయుక్తంగా తన "రాక్షస వివాహము" నాటకాన్ని రేలంగికి దత్తతగా యిచ్చారు. రేలంగి మాట్లాడుతూ తనకు కుమార్తెలు లేని లోటు తీరిందని, అనుంగు సోదరుడు ప్రభాకర్ ఆ లోటును ఈవిధంగా తీర్చినందుకు రేలంగి, ప్రభాకర్‌కు పట్టు వస్త్రాలు సమర్పించారు.

తర్వాత "రాక్షస వివాహం" నాటక ప్రదర్శన జరిగింది. ప్రదర్శనకు దర్శకత్వం వడ్లమాని విశ్వనాథం వహించారు. నిర్వాహణ బాధ్యత, రచయిత సోదరి సీత వహించింది. నేపథ్యగాయకులు: జయదేవ్, శ్రీమతి శేషకుమారి.

ప్రదర్శనానంతరము పాత్రధారులను, సాంకేతిక నిపుణులను వడ్లమాని విశ్వనాథం పరిచయం చేశారు.

ఆర్. ఆర్. పిక్చర్స్

ఆర్. ఆర్. పిక్చర్సువారి తాజా చిత్రం "మంచి చెడూ" త్వరలో పూర్తిచేసి విశాలాంధ్రంతటా విడుదల చేయటానికి విజయ డిస్ట్రిబ్యూటర్స్, నిర్మాతలు కృషి చేస్తున్నారు. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, రమణమూర్తి, టి. ఆర్. రాజకుమారి, నాగభూషణం, ఛాయాదేవి మొదలగువారు నటిస్తున్నారు. దర్శకుడు : రామన్న; సంగీతం : విశ్వనాథన్—రామమూర్తి.

అనుబంధాలు

వాసవివారి చిత్రం 'అనుబంధాలు' పూర్తి కావచ్చింది. త్వరలో శ్రీ ఫిలింస్‌వారు విడుదల చేయనున్నారు. దర్శకుడు : పి. రామకృష్ణ (భరణీ అధినేత). ఈ చిత్రంలో జగ్గయ్య, గుమ్మడి, రమణారెడ్డి, పద్మనాభం, చదలవాడ, అల్లు రామలింగయ్య, కృష్ణకుమారి, సూర్యకాంతం, స్వర్ణ, బేబి పద్మిని మొదలగువారు నటించారు. నిర్మాత : కె. వెంకటేశ్వరరావు.

శుభోదయా

శుభోదయావారి చిత్రం 'వారసత్వం' త్వరలో ఆంధ్రదేశమంతటా విడుదల కాబోతుంది. ఈ చిత్రంలో ఎన్. టి. రామారావు, రేలంగి, అంజలీదేవి, గిరిజ, హేమలత మొదలగువారు నటిస్తున్నారు. దర్శకుడు : చాణక్య; నిర్మాతలు : శాస్త్రి అండ్ రంగారావు.

శ్రీజగదాంబా ప్రొడక్షన్సు

పై ప్రొడక్షన్సువారు వేములవాడ భీమకవి అనే చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈమధ్య వారు తూర్పు గోదావరి జిల్లాలో ద్రాక్షారామ, కోటిపల్లి, వేములవాడ మొదలగు పుణ్యక్షేత్రాలను, భీమేశ్వర దేవాలయంలోని కొన్ని చరిత్రాత్మక ప్రదేశాలను కూడ షూట్ చేశారు. ఈ చిత్రంలో కాంతారావు, రాజనాల, రమణారెడ్డి, పేరుమాళ్ళు, ప్రభాకరరెడ్డి, రాజశ్రీ, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి మొదలగువారు నటిస్తున్న ఈ చిత్రం సగానికి పైగా అయింది. మాటలు : సముద్రాల (సీనియర్); ఫోటోగ్రఫీ : అన్నయ్య; సంగీతం : సుసర్ల దక్షిణామూర్తి; కళ : గొడగాంకర్; దర్శకత్వం : హున్సూర్ కృష్ణమూర్తి; నిర్మాత : ఎం. శంకర్. ఈ చిత్రాన్ని త్వరలో పూర్తిచేసి విశాలాంధ్రలో విడుదల చేయడానికి నిర్మాతలు కృషి చేస్తున్నారు.

త్యాగమూర్తులు

కె. వి. చెల్లప్పయ్యర్ నిర్మించిన "త్యాగమూర్తులు" డబ్బింగ్ చిత్రం పూర్తయింది. ఈ చిత్రంలో ఎం. జి. రామచంద్రన్, బి. సరోజాదేవి మొదలగువారు నటించారు. ఈ చిత్రాన్ని మే నెలలో ప్రభాత్ పిక్చర్స్‌వారు విడుదల చేస్తారు.

సి. డి. ఆర్.

నాట్యతార రాజసులోచన పెళ్లి

నాట్యతార రాజసులోచన (మంచి మనసుకు మంచి రోజులు తార) డైరెక్టర్ సి. ఎస్. రావుల (తెరమీద—తెరవెనుక 19—4—63) యిరువురు మే 6 వ తేదీన గురువాయూర్ (కేరళలో పద్మిని వివాహం చేసుకున్న దేవాలయం) లో వివాహం చేసుకుంటారు. వీరిద్దరూ అక్కడనుంచి, కేవలం నాలుగైదు రోజులు మాత్రం 'హనీమూన్' జరుపుకుందికి ఊటీ వెళ్తారు. 11 వ తేదీకల్లా తిరిగి వస్తామనీ, రాజసులోచన పుష్పాంజలి ట్రూపులో అనేకచోట్ల నాట్యప్రదర్శనలు ఇవ్వాల్సివుండడంవల్ల అనివార్యంగా 'హనీమూన్' ను కుదించుకోవల్సి వచ్చిందని కాబోయే దంపతులైన ఈ యిరువురు ఏప్రిల్ 29 వ తేదీన పత్రికలవారికి చెప్పారు.

రాజసులోచనకు భవిష్యత్తులో, ట్రూపుతో సహా జపాన్ యాత్ర చేయాలని ఉన్నది. సి. ఎస్. రావుకు మాత్రం మున్ముందు కూడా నటించాలని లేదని అది 'పక్కింటి అమ్మాయి' తోనే విరమించుకున్నానని చెప్పారు.

అన్నపూర్ణా అధినేత కుమారుని వివాహం

అన్నపూర్ణా పిక్చర్సు నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూధనరావుగారి కుమారుడు చి. సీతారామస్వామి ఎం. బి. బి. ఎస్. కు శ్రీ సుబ్బారావుగారి కుమార్తె చి. సౌ. విజయేంద్రను యిచ్చి మిర్తిపాడు గ్రామంలో మే 4 వ తేదీ రాత్రి వైభవంగా వివాహం జరిపించారు.

* * *

విజయవాడలో శ్రీ వాస్పన తన కుమార్తె పూర్ణ కుమారిని నెల్లూరు వాస్తవ్యులు బలరామయ్యగారి కుమారుడైన ప్రభాకరరావు కిచ్చి ఏప్రిల్ 27 న వివాహం జరిపించారు.

పి ★



'అనుబంధాలు'లో ఒక దృశ్యం

రాజధాని కబుర్లు

9 వ పేజీ నుంచి

దయ్యా యిక్కడికి....' అంటే వినడే.... నలుగురూ పోగయ్యారు. తలోకమాటాను. ఇద్దరు పోలీసులుకూడా హాజరయ్యారు. 'ఆ కారు' డ్రైవరు, మా రిక్షా డ్రైవరు, పోలీసుల వెంట నడిచారు, పోలీసు—వాన్ పవార్లు చేస్తోంది: దయచేసి, పేవ్‌మెంట్ల మీద నడవండి అంటూ హెచ్చరిక చేస్తూ. అయితే, అక్కడ స్థలమేదీ? అన్నీ పరిచేశారు అమ్మకాలకు వాటిని తప్పించుకుంటూ, అడుగు తీసి అడుగువెయ్యాలి. రోడ్డు మీద నడవటానికి అసలే వీలేదు. అందులో ట్రాఫిక్ యెక్కువ ఉన్న చోట్ల యిబ్బందులు. అవును; మనుష్యులు ఎక్కువవున్న చోట్ల, అమ్మకాలు సాగుతాయిగా మరి ! అసలు ఆ పోలీసులవాళ్ళం చూస్తుంటే, నన్నుకూడా స్టేషనుకు రమ్మంటాడేమో అనుకున్నా; అయితే ఆ గండం తప్పిపోయింది, దా, అని మెల్లిగా సాగుతుంటే, ఆ బొమ్మలవాడు కదలనీయలేదు. బొమ్మలు పడయినాయి, వాటి ఖరీదు కట్టమంటూ కూర్చున్నాడు. ఈ తగాదా పెద్దదయ్యేటట్టుంది. ఇక తప్పనిసరయి, ఆ రెండు బొమ్మలు, 'అరణాల' కొనేశాను ఏకంగాన్నూ. ఇక ముందుముందు సాధ్యమైనంతవరకు రిక్షా ప్రయాణం తగ్గించేసెయ్యాలని, నిశ్చయం చేసుకుని, అక్కడినుంచి సరాసరి నారాయణగూడా వచ్చే బస్సులేదు దా అని, కాస్త ఆలస్యం అయితే అయిందనుకుని, కాలికి బుద్ధి చెప్పా అసలు కారణం ఇదీ ఆలస్యంగా రావటానికి' అన్నాడు శ్రీనివాస్ మతిపోయినట్టయింది ఆయనతో మాటాడుదా మనుకున్న విషయానికి యిది అదను కాదని మెదలకుండా ఊరుకున్నా. ★

ఐ. సి. ఐ..................	7
సాహు జయిన్..........	7
శేషశాయి................	7
మార్టిన్‌బర్న్..........	5
డాల్మియా..............	5
చినాయ్...................	4
జార్టిన్ హెండర్సన్....	3
గోయెంకా...............	2
ఆండ్రూ యూల్......	2
బ్రాడీ వాడియా.........	2
కిల్లిక్......................	1
బి. ఐ. సి................	1
మెక్‌నీల్ బారీ...........	1
షివాలస్..................	1

ఈ లైసెన్సులు ప్రస్తుతపు అంతర్జాతీయ వ్యాపారమంత్రి అధ్యక్షాన ఇచ్చారు. అయితేనేమి, ఇదంతా సోషలిస్టు లక్ష్యాలు సాధించే విధానాలే అనుకోవాలి ఇవి ఈ మంత్రిగారికి చాలా ఇష్టం, ఎగుమతి హెచ్చించే పథకం పరిశీలించి చూసినా కొన్ని ఉపయోగకరమయిన విషయాలు తెలుస్తాయి.

మూడవ పంచవర్ష ప్రణాళికకోసం కేటాయించిన మొత్తం విదేశీ ద్రవ్య నిలవను ఈ మంత్రిగారు 18 నెలలలో ఖర్చు చేసి వేశారు; ఈయనే నేడు తన సహోద్యోయిపైన నేరాలు మోపుతున్నారు. లైసెన్సులు ఎంత అజాగ్రత్తతో ఇచ్చారంటే, 1962 లో మాత్రమే 407 లైసెన్సులు ఉపసంహరించవలసివచ్చింది. 1963 మొదటి మూడు నెలలలోనూ 88 లైసెన్సులు ఉపసంహరించారు. ఈ లైసెన్సుల ఉప[illegible]లో ఒక ప్రభుత్వ రంగం ప్రాజెక్టు మా[illegible]సి చ్చింది. ప్రయివేటు రంగంలో వారికి ఇచ్చిన లైసెన్సులవల్ల (థాలిక్ ఎన్‌హైడ్రయిడ్ ఉత్పత్తికి) ఇర్మన్ బామర్ కంపెనీవారు ప్రభుత్వ రంగం ప్రాజెక్టులో ఆసక్తి కోల్పోయారు.

* * *

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ గుల్జారి లాల్ నందాగారు దేశంలో వ్యవసాయాభివృద్ధి ఉండవలసినంతగా లేనందువల్ల విచారిస్తున్నారు. ప్లానులో అందరి అనుమతితోనూ నిర్ణయించిన లక్ష్యాలు సాధించటం లేదని ఆయన చింతించటంలో

న్యూఢిల్లీ లేఖ

7—వ పేజీ తరువాయి

ఆశ్చర్యంలేదు. అదీకాక, ఆయన పారిశ్రామిక, ఉద్యోగ శాఖలకు కూడా మంత్రి. నిరుద్యోగ సమస్య ఆయనకి ఆందోళన కలిగించిందంటే కూడా ఆశ్చర్యం లేదు.

వ్యవసాయశాఖమంత్రి చెప్పే దానిలో చాలా నిజం ఉంది. 1921 నుంచి ఈ విషయంమీద రాష్ట్రాల అధికారం ఎక్కువయింది. ఈ శాఖకి భూమిమీద కాని, నీటి పారుదలమీద కాని అధికారంలేదు రాష్ట్రాలలో సంపూర్ణం వ్యవసాయాభివృద్ధికి కావలసినవన్నీ—ఎరువులు, విత్తనాలు, వ్యవసాయదారులకి అప్పు సౌకర్యాలు—వ్యవసాయశాఖ చేతిలోనే ఉండనే ఉండవు. కో—ఆపరేటివ్ శాఖకీ, వ్యవసాయశాఖకీ కుదరదు. ఒకరికి తెలియకుండా మరొకరు పని చేస్తూ ఉంటారు. కో—ఆపరేటివ్ శాఖ వారు ఎరువులు, అప్పు, విత్తనాలు—వీటికి సంబంధించిన వ్యవహారాలు చూస్తూ ఉంటారు.

'కిసాన్'లు—అంటే కో—ఆపరేటివ్‌లలో 'సభ్యులు'లకు చెందినవారు—ఈ శాఖవారి వద్దనుంచి 8.75 శాతం చొప్పున అప్పు తీసుకొనవలసివస్తూ ఉంటుంది.

స్టేట్ కో—ఆపరేటివ్ బ్యాంకువారు రిజర్వు బ్యాంక్‌వద్దనుంచి 2 శాతం చొప్పున అప్పు తెచ్చుకుంటారు. అయితే ఈ ధనం జిల్లా కో—ఆపరేటివ్ బ్యాంకు మొదలయిన వాటి ద్వారా కర్షకులకు చేరేసరికి 8.75 శాతం వడ్డీ కావాలంటారు.

జమీందారీ పద్ధతి రద్దు అయినప్పటినుంచి కిసాన్‌లకు 6 శాతం చొప్పున అప్పు తీసుకునే హక్కు ఉందని గమనించాలి.

కాని, కో—ఆపరేటివ్‌లను ప్రోత్సహించటం ప్రభుత్వం విధానం కాబట్టి రైతులకి అందవలసిన ఈ 'తక్కువ' అప్పులు వీరికి దొరకకుండా ఉండే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ విషయం అందరికీ తెలుసు. కిసాన్‌లకు న్యాయం జరగడం లేదని అందరికీ తెలుసు. కాని, ప్రభుత్వం విధానం అలా ఉంది.

అంతేకాక ఈ అప్పులు వ్యవసాయానికి ఉపయోగిస్తున్నారో, వివాహాలవంటి శుభ కార్యాలకీ, కుటుంబంలోవారి అంత్యక్రియల ఖర్చులకీ వాడుకుంటున్నారో తెలుసుకుని, సరియైన కట్టుదిట్టాలు చేసే ఏర్పాట్లు లేవు.

వ్యవసాయానికి ఎరువులు అత్యవసరం. వీటిని కో—ఆపరేటివ్‌వారు సరఫరా చేస్తున్నారు.

ఇంకా "అద్భుతంగా" పని చేసే కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయత్‌రాజ్‌ల శాఖ ఉంది. వ్యవసాయాభివృద్ధికి తోడ్పడే బదులు ఈ శాఖవారు జాతీయ రక్షణ నిధి వసూళ్ళలో మునిగి ఉన్నారని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. గ్రామాలలో చైనా దురాక్రమణ ఎదిరించేందుకు దళాల నిర్మాణంలో నిమగ్నులయి ఉన్నారు వారు!

ఇదంతా ఇలా ఉండగా, దేశంలో అడవులు లేకుండా చేసేస్తున్నారు. ఇదే విధంగా మరొక పది సంవత్సరాలు జరిగిందంటే వర్షం తగ్గిపోయి ఎడారి ప్రదేశాలు ఏర్పడుతాయి. దండకారణ్య ప్రాజెక్టులో ఎంతో అడవిని కొట్టివేశారు. ఈ అడవులు కొట్టడంవల్ల వచ్చే ఆదాయం కొంత మద్యనిషేధం అమలు జరపటానికి ఉపయోగిస్తున్నారు కదా! ఒక వైపు వన సంపద ఉంచాలంటూ, మరొక వైపు అడిగిన వారందరికీ భూములు రాసి ఇచ్చేస్తున్నారు హిమాచలప్రదేశ్‌లో. వీరందరూ చెట్లు నరికి వేసేస్తారు.

1952 లో ప్రతిపాదించిన 'జాతీయ వన విధానం' తీర్మానం ప్రకారం దేశంలో 1/3 భాగం అడవులుగా ఉండాలని నిర్ణయించారు. అయితే, జాగ్రత్తగా ఉండటం మంచిదని హిమాలయాల వద్దా, పశ్చిమ, తూర్పు కనుమలవద్దా 60 శాతం, చదును ప్రదేశాలలో 20 శాతం ఉండటం మంచిదని నిశ్చయించుకున్నారు. ఈ తీర్మానం చేసినప్పుడే కొంత అడవి పైన చెప్పినదానికన్నా అధికంగా ఉన్నప్పటికీ, దానిని నాశనం చెయ్యరాదని అనుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలా 'వన విధానా'నికి వ్యతిరేకంగా ప్రవర్తించకుండా ఉండటానికి ప్రయత్నించాలని తీర్మానించారు.

కాని- అసలు జరిగిన దేమిటంటే, అస్సాం, మహారాష్ట్ర, కేరళ, మధ్యప్రదేశ్, ఒరిస్సా, అండమాన్, నికోబార్, హిమాచలప్రదేశ్, మణిపూర్, త్రిపురా, 'నీఫా', ప్రాంతాలలో తప్ప తక్కిన ప్రదేశాలలో అడవుల వైశాల్యం అనుకున్న పరిమితులకు తగ్గిపోయినదని తెలుస్తుంది. 1950—51లో ఉన్న 2,77,232 చ.మై. అడవి 1955-56 కి 2,71,634 చ. మై. కి తగ్గిపోయింది. (2 శాతం అన్నమాట)

నది—లోయల ప్రాజెక్టులవల్ల చాలా అడవి ప్రదేశాలు నీటికింద మునిగిపోతున్నాయి. ఇటువంటి అడవి ప్రదేశాల వైశాల్యానికి సమానమయిన ప్రదేశాలు కొత్త అడవులుగా అభివృద్ధి చెయ్యాలని నిశ్చయించినా, ప్రయత్నం ఎంతవరకూ కొనసాగిందో చెప్పలేము. సేద్యం, కాందిశీకుల నివాసస్థానం ఉండనే ఉన్నాయికదా! ★

ముఖచిత్రం
పోటీ
ఫలితం
24-5-63
సంచిక
చూడండి!

దేశ రక్షణకై ఆయుధాలు
ఎంత అవసరమో ఉత్పత్తి కూడా అంత అవసరమే!



Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.